Vol. I

No. 2

6th January, 1987.
(Tuesday)
16 Paush, 1908 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS



| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 21 |
| Announcement :<br>re : Panel of Chairmen. | .. 40 |
| Business of the House. | .. 40 |
| Matter Under Rule 304 :<br>re : Supply of water to Rabi Crop under K.C. Canal. | .. 42 |
| Calling Attention to Matters of Urgent Public Importance :<br>re : Lift Irrigation Scheme on Krishna River in Makthal Taluk. | .. 45 |
| Paper laid on the Table. | .. 47 |
| Paper placed on the Table. | . 47 |
| Announcement :<br>re : Receipt of amendments to the Motion of thanks to the address by the Governor. | .. 47 |
| Motion of thanks on Address by the Governor.<br>—(Discussion.) | .. 48 |



PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | .. Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. Sri A. V. Suryanarayana Raju. |
| Panel of Chairmen : | .. Sri M.V. Krishna Rao. |
| | .. Sri M. Rajaiah. |
| | .. Smt. Y. Sita Devi. |
| | .. Sri A. Dharma Rao. |
| | .. Sri Md. Rajabali. |
| | .. Sri A. Ramanarayana Reddy. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries : | .. 1. Sri A.V.G. Krishna Murthy. |
| | .. 2. Sri C. Venkatesan. |
| | .. 3. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries : | .. 1. Sri P. Satyanarayana Sastry. |
| | .. 2. Sri P.V.K.L.N.V. Raghavasarma. |
| | .. 3. Sri V.V. Subrahmanyam. |
| | .. 4. Sri K. R. Gopal. |
| | .. 5. Sri T. Muralidhara Rao. |
| | .. 6. Sri V. V. Bhaskara Rao. |
| | .. 7. Sri S. Suryanarayana Murthy. |
| | .. 8. Sri B. K. Rama Rao. |
| | .. 9. Smt. G. Sumitra Bai. |
| | .. 10. Sri A. Iswara Sastry. |
| Chief Reporter : | .. Smt. M. V. S. Jayalakshmi. |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Second Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 6th January, 1987.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS.

### Andhra Pradesh Public Service Commission Interviews at Zones

1—

*6284-Q.—Sarvasri S. Prabhakara Rao, T. Bhadraiah (Palakonda) and G. A. Suryanarayana (Srikakulam) :—Will the Chief Minister be pleased to state :

(a) whether there is any proposal to conduct interviews by the Andhra Pradesh Public Service Commission in the respective zones itself for the Zonal posts; and

(b) if so, the details thereof?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు):– (ఎ), (బి) పబ్లిక్ సర్వీసు కమీషను తాను నిర్ణయించే కేంద్రాలలో మౌఖిక పరీక్షలను జరిపేందుకు అవకాశం కలిగివుంది. ఇకముందు జరిపే నియమకాల విషయంలో సర్వీసు కమీషను ఈ సూచనను దృష్టిలో ఉంచుకొంటుంది.

శ్రీ ఎస్. ప్రభాకరరావు :—జోనల్ పోస్ట్సుకి పరీక్ష ఆయా ప్రాంతాలలో నిర్వహించే పద్ధతి కర్నాటకలోను, మద్రాసులోను, వుంది. ఆ పద్ధతిని ఇక్కడ కూడా అనుసరిస్తారా ?

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎన్.టి. రామారావు :—1987 లోనే జి.ఓ.జారీ చేయబడి వుంది. వారి సూచనను ఆలోచించడానికి అవకాశం వుంది. అయా పరిస్థితులను పరిశీలించ డానికి ఒక బృందాన్ని కేరళకు పంపడం జరిగింది. వారి నివేదిక రాగానే ఏ విధంగా అమలు చేయడానికి వీలున్నదీ పరిశీలించి నిర్ణయం చేయడం జరుగుతుంది.

శ్రీ టి. భద్రియ్య :— నిరుద్యోగ భృతి కల్పించలేకపోతున్నాం. సర్వీస్ కమీషన్ పరీక్షలకు ఫీజ్ వసూలు చేయకుండా, ఆర్.టి.సి. బస్ పాస్ సదుపాయం వంటివి కల్పించే విషయమాలోచిస్తారా ?

శ్రీ ఎన్.టి. రామారావు :— ఈ విషయమాలోచించతగ్గది. పోటీ పరీక్షలలో పాల్గొనే ఎస్.సి; ఎస్.టి. విద్యార్థులకు కన్సెషన్ యివ్వడం జరిగింది. వెనుకబడిన తరగతులవారి గురించి ఆలోచించడం జరుగుతోంది. కేరళకు పంపించిన బృందము నివేదిక వచ్చిన తరువాత నిర్ణయించడం జరుగుతుంది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— మండలాలలో రిక్రూట్మెంట్ జరిపే విషయం ఇకముందు ఆలోచిస్తామన్నారు. దానిని అస్యూరెన్స్ క్రింద తీసుకొనవచ్చునా ? ఆలోచిస్తామ టే వేగ్‌గా వుంటుంది. డెడ్ లైన్ లేకుండా పోతుంది. స్పెసిఫిక్‌గా ఒక డెడ్‌లైన్ పెట్టి అస్యూరెన్స్ యిస్తారా ?

శ్రీ ఎన్.టి. రామారావు :— గౌరవ సభ్యులకు తెలియని విషయంకాదు. ప్రతి రాష్ట్రానికి సర్వీస్ కమీషన్ వుండాలనేది రాజ్యాంగపరమైన నిర్ణయం. ఎక్కడ ఏ కేంద్రాలు ఏర్పాటు చేయాలి, ఏ విధంగా మెంబర్స్‌ని పంపించాలనేది సర్వీస్ కమీషన్‌వారి పరిధిలో ఉంటుంది. ప్రభుత్వం సూచనలను యివ్వవచ్చు. కేరళకు పంపించిన బృందము యొక్క నివేదిక రాగానే ఈ విషయమాలోచించడం జరుగుతుంది. ఇది అస్యూరెన్స్ కాదని సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి వెంకటపతి (సత్తెనపల్లి):—మండల పరిధిలో పరీక్షలు పెట్టుటవల్ల కాని, ఉద్యోగులను పంపిచుటవల్ల కాని ఎవరైనా ఉద్యోగులు ప్రొమోషన్స్ కోల్పోయే అవకాశముందా ?

శ్రీ ఎన్.టి. రామారావు :— ఎటువంటి హక్కులు కోల్పోయే అవకాశం లేదు. వారి హక్కులను పరిరక్షించడం జరుగుతుంది.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :—1984–85లో సర్వీస్ కమీషన్ నిర్వహించిన ప్రశ్న పత్రాలు ఔట్ అయిన కారణంగా పరీక్షను రద్దు చేశారు. పరీక్ష రుసుం రిటరన్ చేస్తామన్నారు కాని ఇంతవరకు చేయలేదు. జిల్లాలలో నిర్వహించిన పరీక్షల ఫలితాలు 4,5 నెలలైనా ఇంతవరకు కాండిడేట్స్ ఎంపిక చేయడం జరగలేదు. మండలాలలో పని చేసే అధికారులు చాలా తక్కువగా వున్నారు. కాబట్టి వెంటనే నియామకాలగురించి పరిశీలిస్తారా ?

(జవాబు లేదు)

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-1) :—గతములో గ్రూప్ 4 పరీక్షలు సర్వీస్ కమీషన్ పరిధినుంచి తీసివేసి జిల్లాస్థాయిలో పరీక్ష నిర్వహించడానికి అభ్యర్థులను పిలిచారు. పరీక్ష నిర్వహించారు. ఫలితాలు వెల్లడి చేయలేదు. మండల స్థాయిలో పరీక్షలు నిర్వహించేదానికి ఎలాంటి అధికారాలిస్తున్నారు ?

శ్రీ ఎన్.టి. రామారావు :—మండల స్థాయిలో పెట్టే విషయం ఏమీ లేదు. సర్వీస్ కమీషన్ గురించి చెప్పాను. రాష్ట్రానికి సంబంధించి ఒక్కటే ఉంటుంది. దాని విషయంలో నిర్ణయించవలసిన పద్ధతి వారిపైన వుంటుంది. ఏమైన వుంటే వారికి ప్రభుత్వం సూచన చేస్తుంది.

## Regulation of State Borrowings

2—

*5834-Q.—Sarvasri J. Venkaiah (Allur), P. Ramaiah (Nidumolu), N. Raghava Reddy (Nakkrekal) and P. Venkatapathi :—Will the Minister for Finance be pleased to state :

(a) whether there is any proposal to enact a law to regulate the State borrowings as laid down in Article 293 (1) of the Constitution of India; and

(b) if not, the reasons therefor ?

ఆర్థిక, ప్రణాళికశాఖమంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్):— (ఎ) లేదండీ.

(బి) అభివృద్ధిపథకాలకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం రుణాలను సేకరించడం అనేది నిరంతరం జరిగే ప్రక్రియ. కాబట్టి ప్రభుత్వం సేకరించే రుణాలమీద పరిమితి అంటూ నిర్ణయించడం రాష్ట్రప్రయోజనాల దృష్ట్యా వాంఛనీయంగాదని భావించడమయింది.

శ్రీ జక్కా వెంకయ్య :—ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వానికి పబ్లిక్ రుణం ఎంత వుంది ? దానిపైన సాలీనా చెల్లించే వడ్డీ ఎంత? ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌పైన వున్న ఋణమెంత ? దానిపైన సాలీనా చెల్లించే వడ్డీ ఎంత ? తీసుకొన్న ఋణాలు ఏ విధంగా పెట్టుబడి పెడుతున్నారు ? వాటిపైన ప్రభుత్వానికి వచ్చే ముదరా ఎంత ? దీనిని క్రమబద్ధం చేయాలనేది మా ప్రశ్న ముఖ్య ఉద్దేశ్యం. దీనిపైన మంత్రిగారు ఏమి చెబుతారు ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—వివరాలు కొద్ది సమయంలో చెప్పడం కష్టం. 31-8-86 వరకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన ఋణాల మొత్తం రూ. 8,273 కోట్ల 18 లక్షలు. 1986-87 సంవత్సరంలో చెల్లించవలసిన వడ్డీ రూ. 261 కోట్ల 85 లక్షలు. మిగతా వివరాలు కావాలంటే సభా వేదిక మీద ఉంచడం జరుగుతుంది.

శ్రీ జక్కా వెంకయ్య :—అభివృద్ధి కార్యక్రమాలపైన మనం పెట్టిన పెట్టుబడికి ముదరా ఎంత వస్తుంది ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఆయా సంవత్సరాలలో ప్రభుత్వ పరంగా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు అదనంగా నిధులు అవసరమైనప్పుడు నిధులను సేకరిస్తున్నాం. వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు, ఎలక్ట్రిసిటీ పథకాలకు, గృహ నిర్మాణ పథకాలకు, నివేశన స్థలాల సేకరణ కార్యక్రమాలకు వినియోగిస్తున్నాం.

శ్రీ జక్కా వెంకయ్య :—మనం పెట్టే పెట్టుబడికి ముఖరా అంటే ఫలితాలు రాకపోతే రాష్ట్రం దెబ్బతింటుంది. దీనినిబట్టి క్రమబద్ధం చేయడానికి ఏమైనా ఒక పద్ధతిని ఇన్‌వాల్వ్ చేయాలనేది మా ప్రశ్న ఉద్దేశ్యం.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఈ విషయంలో 1971 లోనే మన శాసన సభ ఒక నాన్ అఫీషియల్ రిజల్యూషన్‌ని ఆమోదించడం జరిగింది. ఆ తరువాత దీనిని చాలావరకు ప్రభుత్వపరంగా పరిశీలించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం వారితో సంప్రతించినపుడు రాష్ట్ర ప్రభుత్వం ఆయా పరిమితులలో చేయవచ్చునన్నారు. ప్లానింగ్ కమీషన్‌తో ఆయా సంవత్సరాల వార్షిక ప్రణాళిక వనరుల గూర్చి చర్చించినపుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించి రాష్ట్ర ప్రభుత్వాలు రుణ సేకరణ చేయడానికి వీలుంది.

-40 a. m. శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మనం తీసుకునే రుణాలకు పరిమితి వుందా ? పబ్లిక్ నుండి తీసుకున్న రుణాలు ఎంత ? విదేశాల నుండి గాని, ఇతరత్రా గాని తీసుకున్న రుణాలు ఎంత ? ఎంత పర్సెంటు వడ్డీ చెల్లిస్తున్నారు ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఆ వివరాలు సభావేదికపై పెడతాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :—రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పులు సక్రమంగా వాయిదాలలో చెల్లిస్తున్నదా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—చెల్లిస్తున్నది. అందులో యిబ్బంది ఏమీ లేదు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :—మొత్తం డిటైల్స్ టేబుల్ మీద పెడతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—పెడతాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—మొత్తం రుణాలు 3,200 కోట్ల వరకు వుందని మంత్రిగారు చెప్పారు. అది కాకుండా రిజర్వ్‌బ్యాంక్‌కు సంబంధించి ఓవర్‌డ్రాఫ్ట్ ఎంత వున్నదో చెప్పగలరా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ప్రశ్న రాజ్యాంగం 293 క్రింద పరిమితులు విధించేంతవరకే అడిగారు. ఈ ప్రశ్న అ పరిధిలోనికి రాదేమోననుకుంటున్నాను.

## Nyaya Panchayats

3—

*5681-Q.-Sri Ch. Jayaram Babu(Guntur-II) :—Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether there is any proposal to establish 'Nyaya Panchayats; and

(b) if so, their functions?

పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ కె. రామచంద్రరావు) :—

(ఎ) లేదండి

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సి. హెచ్. జయరాం బాబు:— ఇదివరలో పంచాయితి అధ్యక్షునికి జ్యుడిషియరి పవర్స్ వున్నాయి. వాటిని పునరుద్ధరిస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు:—గ్రామ పంచాయితి చట్టంలో న్యాయ పంచాయితి వుండడం జరిగింది. కాని రూల్స్ ఫ్రేమ్ చేయలేదు కనుక అది అమలులో పెట్టలేదు.

శ్రీ సి. హెచ్. జయరాం బాబు :—అమలు చేసే ఉద్దేశం వున్నదా ?

శ్రీ కె. రామచంద్ర రావు:—ప్రయత్నిస్తాము.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల):—ఇదివరలో క్రిమినల్ కేసులు పరిష్కరించటానికి బెంచి కోర్టు వుండేది. ఇప్పుడది పని చేయడం లేదు. గ్రామ పంచాయితి చట్టం ప్రకారం న్యాయ పంచాయితీలను అమలులో పెట్టలేదు, ఇకనైనా అమలు పరచి చిన్న చిన్న వ్యవహారాలు పరిష్కరించటానికి పూనుకుంటారా ?

శ్రీ కె. రామచంద్రరావు: —పరిశీలిస్తాము.

శ్రీ సి. నరిసిరెడ్డి (మక్తల్):— చట్టంలో అవకాశం వున్నప్పటికీ అమలు కాకపోవడానికి కారణం ఇందుకు న్యాయవాదుల నుండి ఏమైనా వత్తిడి వున్నదా ?

శ్రీ కె. రామచంద్రరావు:—ఎవరి వత్తిడీ లేదు. ఆర్థికపరమైన ఇబ్బందుల వల్ల తప్ప మరో కారణం లేదు.

శ్రీ పి. వెంకటపతి: —1953 లో నేను సర్‌పంచ్‌గా వున్నాను. మద్రాసు గ్రామ పంచాయితి యాక్టు ప్రకారం పంచయితీ కోర్టులు వున్నాయి. వాటిని ఇప్పుడు తిరిగి అప్పుడు ఎలా పని చేశాయో ఆ రిపోర్టు తెప్పించి దానిని గమనంలోకి తీసుకుంటారా ?

శ్రీ కె. రామచంద్రరావు:—సభ్యుల సూచన బాగానే వుంది. తప్పక గమనంలోకి తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— హైదరాబాదు పంచాయితి యాక్టులో న్యాయ పంచయితి భాగం వుంది. అది సిద్ధంగా వుంది. గ్రామాలలో చెట్లు

క్రిందనే పరిష్కారం చేసుకోవడం జరుగుతూనే వుంది. లోక్ అదాలత్ పెడుతున్నప్పుడు ఇప్పుడు న్యాయ పంచాయితీలు ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం ఎందుకు జంకుతున్నది ?

శ్రీ కె. రామచంద్రరావు:—ఆర్థికపరమైన ఇబ్బంది తప్ప వేరే ఉద్దేశ్యం లేదు. తప్పక పరిశీలిస్తాము.

శ్రీ సి. ఆనందరావు (కరీంనగర్):— ఇదివరలో న్యాయశాఖ మంత్రిగా వున్న రాజేశంగౌడ్‌గారు తిరిగి పరిశీలిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. పంచాయితిరాజ్ శాఖా మంత్రిగారు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దానిపై ఇంతవరకూ చర్యలు తీసుకోలేదు. ఇదివరలో మంత్రులు ఇచ్చిన హామీలు దృష్టిలో పెట్టుకుని అయినా నిర్ణయం తీసుకుంటారా ?

శ్రీ కె. రామచంద్రరావు:—అది దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—గతంలో మంత్రిగారు ఒక హామీ ఇచ్చినప్పుడు ఇప్పటివరకూ దానిపై చర్య తీసుకోలేదు. ఒక ఎస్యూరెన్స్‌పై మూడు నెలల్లో ఏదో ఒక యాక్షన్ తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:—ఎస్యూరెన్స్ కమిటి వుంది. అందులో రెయిజ్ చేయండి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—ఎస్యూరెన్స్ కమిటిలో చర్చించవచ్చు. కాని ఇక్కడ ఒక హామీ ఇచ్చినప్పుడు ఒక నిర్ణయం తీసుకోవాలి కదా. As Speaker, you have to safeguard the interests of the Members.

Mr. Speaker:—Yes. I am here to safeguard the interests of the Members. There is Assurance Committee which will look into this matter.

## Fishermen Co-operative Bank

4—

*5800-Q.-Sri T.S.L. Naikar (Sampera) :—Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state:

(a) whether there in any proposal to establish Fishermen Co-operative Bank to render help to Fishermen; and

(b) if so, the details thereof?

-50 a. m.

పశుసంవర్ధన శాఖ మంత్రి (శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి):—

(ఎ) అటువంటి ప్రతిపాదన ప్రభుత్వములో లేదు.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్ పేట్) :—అధ్యక్షా, బెస్తవారి గురించి సహకార బ్యాంకు ఓపెన్ చేయడానికి ప్రతిపాదన లేదన్నారు. వారికి కావలసిన వలల గురించి, బోట్సు గురించి వారికి సహకారం చేయడానికి ప్రభుత్వం వద్ద ఏ రకమైనటువంటి ప్రతిపాదనలు వున్నవి ? లక్ష మంది బెస్తవారు వారి సమస్యల గురించి పోయినసారి మెమొరాండం యివ్వడం జరిగింది. దాని మీద తీసుకున్న చర్య ఏమిటి ?

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :— గత సమావేశము సందర్భములో ఆ మెమొరాండం యివ్వడం జరిగింది. కోఆపరేటివ్ బ్యాంక్సువారు, మిగతా వారు వారికి యిచ్చే విధంగా యిస్తున్నారు. బి.సి. ఫైనాన్స్ కార్పొరేషను వారు కూడ మార్జిన్ మనీ యిస్తున్నారు. ఫిషరీస్ డెవలప్‌మెంటు కార్పొరేషను వుంది, వారు కూడ సహాయం చేస్తున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— మేము అడిగింది బ్యాంకు ఏర్పాటు గురించి. మార్జిన్ మనీ యిస్తున్నారన్నారు. బ్యాంకువారు డబ్బు యిస్తామంటేనే వారు మార్జిన్ మనీ యిస్తున్నారు. చాలా చోట్ల చెరువులు వున్న చోట వారికి యివ్వడానికి యిబ్బంది పెడుతున్నారు. డిపాజిట్లు కట్టుమంటున్నారు. వలల గురించి మిగతా వాటి గురించి అప్పుల విషయము నిన్న బ్యాంకులో అడిగితే ఆ రకమైనటువంటి యినస్ట్రక్షన్సు లేవు అన్నారు. ఏ బ్యాంకు యివ్వడం లేదు. కమర్షియల్ బ్యాంక్సు యివ్వడం లేదు. కోఆపరేటివ్ బ్యాంక్సు యివ్వడం లేదు. మంత్రిగారు యిస్తున్నారు అంటున్నారు. ప్రభుత్వం దీని మీద ఏ రకమైనటువంటి చర్య తీసుకుంటుంది ?

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :—ఫిషర్ మెన్‌కు కోఆపరేటివ్ బ్యాంకులు, డి. సి. సి. లు అప్పులు యిస్తున్నవి. ఏమీ యిబ్బందులు లేవు, కార్యక్రమం విజయవంతంగా జరుగుతున్నదని మాకు సమాచారం వుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—విజయవంతంగా చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ఎన్ని అప్పులు యిచ్చారు, గత సంవత్సరం ఎన్ని అప్పులు యిచ్చారు?

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :— వారు అడిగిన వివరాలు కావాలంటే టేబులు మీద పెడుతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—అధ్యక్షా, కావాలంటే ఏమిటి? టేబులు మీద పెట్టుమనండి.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :—మా ప్రాంతములో వారికి అప్పులు ఎక్కడ యివ్వడం లేదు. వారు యిస్తున్నారని చెప్పారు. వారికి ఆర్థిక సహాయం చేయడానికి ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :—కోఆపరేటివ్ వ్యవస్థలో యింకో కొత్త వ్యవస్థను ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్నది—సింగిల్ విండో సిస్టమ్‌ను—కావలసిన విధంగా దానిలో చేర్చవచ్చు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :—మార్జిన్ మనీ రిలీజు చేసినా బ్యాంకులు రుణాలు యివ్వని విషయము ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? తూర్పు గోదావరి జిల్లాలోని తాళ్ళరేవు, కాకినాడ పాంతాల కెస్త్ర యిబ్బందులు మీ దృష్టికి వచ్చాయా ? మార్జిన్ మనీ రిలీజ్ చేసినా అప్పులు యివ్వడం లేదు.

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :— అటువంటి విషయాలు నా దృష్టికి రాలేదు.

శ్రీ డి. శ్రీపాద రావు (మంథని) :—మా కరీంనగరం ప్రాంతములో మార్జిన్ మనీ ఇచ్చినప్పటికి బ్యాంకులు రుణాలను సాంక్షను చేయడం లేదు. ఏ బ్యాంకులు రుణాలు యిస్తున్నట్లు యిన్ఫర్మేషను వుంది మంత్రిగారి వద్ద, షెడ్యూలు బ్యాంకులా, కమర్షియల్ బ్యాంకులా ?

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :-మార్జిన్ మనీ యిచ్చినప్పుడు కమర్షియల్ బ్యాంకులే గాకుండా కో-ఆపరేటివ్ బ్యాంకులు కూడ యిస్తున్నవి.

మిస్టరు స్పీకరు :— మీరు ప్రశ్న చూడండి, మత్స్యకారుల సహకార బ్యాంకులు ఏర్పాటు చేసే ప్రతిపాదన వుందా అని అడిగారు.

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :— వారు అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను. వారు తెలియకుండా అడిగిన వాటి అన్నింటికి కూడ సమాధానం చెబుతున్నాను.

శ్రీ డి. శ్రీపాద రావు :—ఏ బ్యాంకులు యిస్తున్నవి ?

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :—నాకు తెలిసిన యిన్ఫర్మేషను ప్రకారం, అన్ని బ్యాంకులు యిస్తున్నవి మార్జిన్ మనీ యిచ్చిన తరువాత—కో-ఆపరేటివ్ బ్యాంకులే కాకుండా కమర్షియల్ బ్యాంకులు కూడ.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, ప్రశ్నోత్తరాల ప్రయోజనం పొందాలంటే— చాలా ఆలస్యంగా ప్రశ్న వచ్చినప్పటికి— సమగ్రంగా సమాధానం వస్తే వుపయోగం వుంటుంది. సహకార బ్యాంకు ఏర్పాటు చేస్తారా అనే విషయానికి ఏమీ సమాధానం లేదు. బ్యాంకులు వారికి రుణాలు యిస్తున్నవని మంత్రిగారు చెబుతున్నారు, బాధ్యత గల సభ్యులు సహకార బ్యాంకులు గాని షెడ్యూలు బ్యాంకులు గాని బెస్త వారికి రుణాలు యివ్వడం లేదని చెబుతున్నారు. వారి సమాధానం సత్యదూరంగా వుంది. వారికి వచ్చిన సమాచారాన్ని తెరిపై చేయించి తమరు నిర్ణయించిన తేదినాడు సమాధానం యిప్పించండి. మంత్రిగారు అస్తవ్యస్తమైనటువంటి సమాధానాలతో వస్తారు. విచారముగా వుంది, సింగిల్ విండో సిస్టమ్‌లో చేరుస్తామన్నారు. దానికి దీనికి సంబంధం లేదు. లార్జు స్కేల్ స్మాల్ స్కేల్ కో-ఆపరేటివ్స్‌కు వ్యవసాయానికి సంబంధించి సింగిల్ విండో సిస్టం వుంటుంది. ఇది సింగిల్ విండోకు సంబంధం లేదు, ఇలాంటి పరిస్థితులు రాకుండా స్కీమును సద్వినియోగం చేయడానికి చూడండి.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:— మంత్రిగారు ఏ వివరాలు లేకుండా వస్తున్నారనేదే గోల. ఇప్పుడున్న బ్యాంకుల ద్వారా అప్పులు రావడం లేదని జెస్తవారికి బ్యాంకును ఏర్పాటు చేస్తారా అనేది ప్రశ్న. దానివల్ల ఏర్పడిన ఉప ప్రశ్నలు. బ్యాంకులు యిస్తున్నవి అన్నారు. ఏ బ్యాంకులు ఎంత మందికి యిచ్చాయి, ఎంత మంది అప్లయి చేసారు, ఆ వివరాలు చెప్పాలంటే....

మిస్టరు స్పీకరు:— వివరాలు టేబులు మీద పెడుతామని చెప్పారు.

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి:— ప్రశ్నకు లేదు అని చెప్పాను. అస్పష్టం ఏముంది? స్పష్టంగానే చెప్పాను. మార్జిన్ మనీ యిచ్చినప్పుడు కో-ఆపరేటివ్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకులు, అప్పులు యిస్తున్నవి. డి.సి.సి. బ్యాంకులు వారికి అప్పులు యిస్తున్నవని సహకార మంత్రిగారు కూడ చెప్పారు. మొదట అన్నరు లేదు అని చెప్పాను. వారికి డబ్బు ఎట్లా వస్తున్నది, వారి నీడ్స్ ఏమిటి అనే దానికి వారు అడిగిన దానికి సమాధానం చెప్పాను. అస్తవ్యస్తంగా వుందంటే, అస్తవ్యస్తంగా ప్రశ్న వేసినప్పుడు అస్తవ్యస్తంగానే వుంటుంది.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):— కమర్షియల్ బ్యాంకులు, కో-ఆపరేటివ్ బ్యాంకులు వీరికి డబ్బు ఇస్తున్నాయా లేదా అని కాకుండా సంవత్సరానికి 30 కోట్ల రూపాయల విలువగల చేపలను ఎక్స్‌పోర్టు చేసే కొల్లేరు ప్రాంతానికి మంత్రిగారు ఒక్కసారి కూడా రాలేదు. అందుచేత మంత్రిగారు ఒకసారి మా కొల్లేరు ప్రాంతానికి వచ్చి నిజంగా అక్కడినుంచి చేపల ఎక్స్‌పోర్టు జరుగుతున్నదా లేదా, వారి కష్టసుఖాలు ఏమిటో తెలుసుకొనుటకు ప్రయత్నం చేస్తారా? 9-00 a. m.

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి:— సమయం చూసుకొని ఎవరు ఎక్కడికి రమ్మని చెప్పినా పోవడానికి సిద్ధంగా ఉన్నాను. కొల్లేరు ప్రాంతంలో ఇటువంటి సమస్య ఉందని ఎవరూ చెప్పలేదు. సమయం చూసుకొని అక్కడికి వెళ్లి విషయాలన్ని తెలుసుకుంటాను.

## Kidnapping and Sale of Girls

5—

* 6052-Q.-Sri B. Bal Reddy (Karvan) :—Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that teen aged girls are kidnapped from the State and sold at Delhi, Bombay, Bangalore and other places;

(b) whether it is also a fact that police have rescued recently Smt. Rasool Bi, a resident of Jaankaarapalli and R. Sujatha of Daamaalacheruvu of Chittoor district;

(c) the number of gangs engaged in such activities in the State and the number of them arrested so far and the action proposed to be taken to prevent the same?

హోం, శాసన నిర్మాణ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వర రావు) :—

(ఎ) విజయవాడ నుండి ఐదు మంది బాలికలను, గుంటూరునుండి ఒక బాలికను కడప జిల్లా ముదునూరు నుండి ఒక బాలికను అపహరించి, బొంబాయిలో అమ్మివేశారు. ఏడు మంది బాలికలను కాపాడడం జరిగింది.

(బి) లేదండి.

(సి) విజయవాడ వద్ద 12 మందిగల మూడు ముఠాలు దృష్టికి వచ్చాయి 10 మందిని అరెస్టు చేసారు. అపహరణ కేసులని రిపోర్టు అందగానే చట్టప్రకారం అవసరమైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :—నేను అడిగినటువంటి ప్రశ్న ఏమిటంటే—చిత్తూరు జిల్లా జంకారపల్లి నివాసియైన శ్రీమతి రసూల్ బీని, దామాల చెరువుకు చెందిన ఆర్. సుజాతను ఇటీవల పోలీసులు కాపాడిన విషయం వాస్తవమేనా, రాష్ట్రంలో ఎన్ని దుర్గంగులు ఇట్టి కార్యకలాపాల్లో నిమగ్నమైనవి, ఇంతవరకు ఎందరిని అరెస్టు చేసినారు, దానిని అరికట్టుటకు తీసుకోదలచిన చర్యయేమి అని అడగడం జరిగింది. కాని మంత్రిగారు విజయవాడలో, గుంటూరులో, కడపలో బాలికలను రక్షించామని జవాబు చెప్పారు. హోం మినిస్టరుగారు సభను తప్పుడు త్రోవను పట్టిస్తున్నారు. బాలికలకు ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసంచేసి వ్యభిచార గృహాలకు తీసుకొనివెళ్ళి అక్కడ వారిని అమ్మివేస్తున్న ముఠాలు మన రాష్ట్రంతో ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోనే కాకుండా మన రాష్ట్రంలో అనేక జిల్లాలనుంచి అమాయక బాలికలను ఈ విధంగా మోసగిస్తున్నారు. మంత్రిగారు విజయవాడ, గుంటూరు, కడప జిల్లాల గురించి చెబుతున్నారు కాని చిత్తూరు జిల్లా గురించి చెప్పడం లేదు. మంత్రిగారు చిత్తూరు జిల్లాకు ఎందుకు ఎగ్జంప్షను ఇస్తున్నారో అర్థం కావడం లేదు.

శ్రీ వసంత నాగేశ్వర రావు :—చిత్తూరు జిల్లా జంకారపల్లి నివాసి అయిన శ్రీమతి రసూల్ బీని, దామాల చెరువుకు చెందిన ఆర్. సుజాతను ఇటీవల పోలీసులు కాపాడిన విషయం వాస్తవమేనా అని అడిగారు. 19—2—86న శ్రీమతి రసూల్ బీ నాలుగు మాసాల పిల్లను తీసుకొని ఇల్లు వదలి వెళ్ళిపోయిందని చిత్తూరు పోలీసు స్టేషనులో కంప్లయింటు చేసారు. మేము ఆ కేసు దర్యాప్తు చేస్తే ఆచూకీ దొరకలేదు. అప్పుడు ఆ అమ్మాయి మాకు దొరకలేదని చెప్పాము. విజయవాడ వద్ద 12 మందిగల మూడు ముఠాలు దృష్టికి వచ్చాయి. 10 మందిని అరెస్టు చేయడం జరిగింది.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :—రాష్ట్రం నుండి యుక్త వయస్కులైన బాలికలను అపహరించి ఢిల్లీ, బొంబాయి, బెంగుళూరు తదితర ప్రాంతాలలో అమ్మివేస్తున్న మాట వాస్తవమేనా ?

శ్రీ వసంత నాగేశ్వర రావు :—బాలికలను అపహరించి ఢిల్లీ, బొంబాయి, బెంగుళూరు, తదితర ప్రాంతాలలో అమ్మివేసే విషయంలో చట్టప్రకారం అవసరమైన చర్య తీసుకొంటున్నాము. ఆయా ప్రాంతాలలో దాడులు జరిపి అక్కడున్నటువంటి 7, 8 మంది బాలికలను తీసుకొని రావడం జరిగింది. ఈ విషయంలో పోలీసులు జాగ్రత్తగా వాచ్ చేయాలని చెప్పడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) :—ఆడపడుచులకు అర్ధరాత్రి అయినా రక్షణ కల్పిస్తామని ఈ ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు ఏడుగురు బాలికలను అపహరించుకొని పోయినవారిని తీసుకొని రావడం జరిగిందని మంత్రి గారు చెబుతున్నారు. ఈ బాలికలను ఎక్కడనుంచి అపహరించారు? అపహరించిన వారిని ఎప్పుడు అరెస్టు చేసారు? రిపోర్టు ఇంకా ఎందుకు రాలేదు?

శ్రీ వసంత నాగేశ్వర రావు :—మాకు కంప్లయింటు రాగానే తగిన చర్యలు తీసుకొని వారి ఆచూకీ తెలుసుకొని ఆ అమ్మాయిలను తీసుకొని వచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఆ అమ్మాయిలను అమ్మినవారిని అరెస్టు చేయడం జరిగింది. కాని శ్రీమతి రసూల్ బీని డిటెక్టు చేయడం జరుగలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :—మీకు ఆ రిపోర్టు ఎందుకు అందలేదు?

శ్రీ వసంత నాగేశ్వర రావు :—మాకు రిపోర్టు అందింది. ఆ ఏడుగురు బాలికల సందర్భంలో కేసు పెట్టాము. 12 మందిపైన కేసు పెట్టడం జరిగింది, అరెస్టు చేయడం జరిగింది. వారిని జుడీషియల్ కస్టడీకి పంపించడం జరిగింది.

శ్రీ నాయిని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :—ఆ గ్యాంగుల వివరాలు ఏమైనా చెబుతారా?

శ్రీ వసంత నాగేశ్వర రావు :—దురదృష్టవశాత్తు గుంటూరులో ఒక పోలీసు కానిస్టేబులు ఈ పని చేయించాడు. విజయవాడలో 2 ముఠాలు ఉన్నాయి. కడపలో ముఠా ఉంది. వీరిని అరెస్టు చేయడం జరిగింది. విజయవాడలో మేము 10 మందిని అరెస్టు చేసాము. మువ్వ శ్రీలక్ష్మి అలియాస్ 9-10 a.m.
చిట్టెమ్మ, వెంకాయమ్మ, వెంకటేశ్వరరావు, జార్జి, సరోజిని—వీరరజని అరెస్టు చేశాము. నాగేశ్వరరావు, విజయవాడకు చెందిన అతను, మహాలక్ష్మి, సుబ్బలక్ష్మి, ప్రభ అనే ఆమె బొంబాయిలో ఉంటుంది, దుర్గాప్రసాదు అనే కానిస్టేబులు—వీరిని అరెస్టు చేయడం జరిగింది. మొత్తం అందర్నీ అరెస్టు చేయడం జరిగింది. కేసులు కోర్టులో పెండింగ్ లో ఉన్నాయి

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ (కాకినాడ) :—మంత్రి బొంబాయి, ఢిల్లీలలో వారు వ్యభిచారులుగా ఉంటే రక్షించాము అన్నారు. సంతోషం. బొంబాయి, ఢిల్లీ వెళ్లడానికి పోలీసు డిపార్టుమెంటు వారికి రోజుకు రూ. 35/- మాత్రం ఇస్తున్నందువల్ల వారు వెళ్లడానికి అక్కడి నేరస్తులను పట్టుకోడానికి అంతగా ప్రయత్నించడం లేదని తెలుస్తున్నది. అందువల్ల వారికి ఎక్కువ డబ్బు కేటాయించి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం జరిపిస్తారా?

శ్రీ వసంత నాగేశ్వర రావు :—వారి వేతనాలకు అనుగుణంగా ఇస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పినట్లు చాలకపోతే తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :—తీగ లాగితే డొంక అంతా కదిలినట్లుగా ఉంది. పోలీసు కానిస్టేబులే ఇలా దిగజారిపోయాడు. బి హెచ్ ఇ యల్ రామచంద్రాపురంలో 1825 నెంబరు గల కానిస్టేబులు ఒక అమ్మాయిని తీసుకుపోయాడు. ఇంతవరకు హోమ్ మంత్రి, ఎస్.పి. దృష్టికి తీసుకు రాలేదు. సుజాత అనే అమ్మాయిని తీసుకుపోతే రసూల్ అనే కానిస్టేబులు రక్షించడం జరిగింది. పోలీసు వారే ఇలా చేస్తుంటే ఇంక ప్రజలకు రక్షణ ఎట్లా ఉంటుంది? దొరికితే దొంగలు లేకపోతే లేదా? పోలీసులే ఇలా దిగజారిపోతే ఎలా?

శ్రీ సి హెచ్. విద్యాసాగర్ రావు (మెట్‌పల్లి) :—ఇందులో పోలీసులు కూడా ఇన్‌వాల్వ్ అయి ఉండడం దురదృష్టకరం, దానిని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :—అది ఈ ప్రశ్నకు సంబంధం లేదు, వేరే ప్రశ్న వేయండి.

## East Coast Salt Factory

6—

*5990-Q.—Smt. Varada Saroja (Tekkali), Sarvasi Ch. Vidyasagar Rao, A. Narendra, B. Bal Reddy and N. Indrasena Reddy :—Will the Minister for Small Scale Industries, Marketing and Commerce be pleased to state:

(a) whether it is a fact that East Coast Salt Factory at Naupada has been closed; and

(b) if so, the steps taken to reopen the same?

చిన్నతరహా పరిశ్రమల శాఖా మంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి) :—

(ఎ) అవునండి. ప్రస్తుత ప్రమోటర్లు ప్రాజెక్టును కొనసాగించటానికి అనాశక్తత చూపించటం వలన 1984, సెప్టెంబరులో మెస్సర్సు ఈస్టు కోస్టు సాల్టు అండ్ కెమికల్సు లిమిటెడును మూసివేయటం జరిగింది.

(బి) దీనిని ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థతో సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ యూనిటును అసిస్టెంటు కాటగిరిగా మార్పు వేసి విశాఖ పట్టణంకు చెందిన శ్రీ సి. వెంకటరావుకు మేనేజిమెంటు బాధ్యత అప్పగించే విషయం తుది దశలో వున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ తెలియచేసింది.

శ్రీమతి వి. సరోజ :— ఈ సంస్థ మూసివేసి మూడు సంవత్సరాలు అయింది. వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇది మూత పడిన తరువాత ఎట్టి

చర్యలు తీసుకోలేదు. తగిన లోన్సు ఇవ్వడం గానీ లేదా ఈ పరిశ్రమను ఎవరికైనా ఇవ్వడం గానీ చేయదలచుకున్నారా? వర్కర్సుకు పని కల్పించే ఆలోచన ఉందా?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— నూట ముఫయి తొమ్మిది మంది పర్మినెంట్ వర్కర్సు, అరవై మంది సూపర్‌వైజర్స్ ఉన్నారు. వారి విషయం లేబర్ డిపార్టుమెంటు పరిశీలిస్తున్నది. ఈ యూనిట్ విషయంలో ఒరిస్సా, గుజరాతు ఐ.డి.సి.లను సంప్రదించడం జరుగుతున్నది. సాధ్యమైనంత త్వరలో ఈ పరిశ్రమ తెరవడానికి, కొత్త మేనేజిమెంటుకు ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:— ఈ పరిశ్రమ నడపడంలో అనాశక్తత చూపించారు అని చెప్పారు. దీని విషయంలో ఏ.పి.ఐ.డి.సి. తీసుకుంటున్న చర్య ఏమిటి?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— 1980 లోను 1981-82 లోను భారీ వర్షాలు రావడంవల్లను, ఆర్థిక ఇబ్బందులవల్లను, ఏ.పి. ఐ.డి.సి.ని సంప్రదించక పోవడంవల్లను ఈ పరిశ్రమ మూతపడింది. ఈ పరిస్థితులలో మరొక ప్రత్యామ్నాయ కార్యక్రమం తీసుకునేందుకు ఒరిస్సా, మహారాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించడం జరుగుతున్నది. ఈ పరిశ్రమను రివైవ్ చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ ఎ. నరేంద్ర :— నిన్న గవర్నర ప్రసంగంలో ఇండస్ట్రియల్ రిలేషన్‌షిప్ బాగుందని చెప్పారు. 1984 సెప్టెంబర్‌లో మూతపడింది ఇది. రెండు సంవత్సరాలు అయిపోయింది. రెండు సంవత్సరాలు అయిపోతే ఆ వర్కర్సు విషయం ఏమి ఆలోచించారు? వారికి ఏమి ఇచ్చారు? దాని విషయం లేబర్ డిపార్టుమెంటు ఇంతవరకు ఏమీ మాట్లాడలేదు.

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— ఆ పరిశ్రమ వారు అనాశక్తత ప్రదర్శించడంవల్ల మరొకరు తీసుకునే విషయం పరిశీలించడం జరుగుతున్నది. వర్కర్స్ విషయం లేబర్ డిపార్టుమెంటుతో నరేంద్రగారు సంప్రదించడం బాగుంటుంది.

శ్రీ ఎ. నరేంద్ర :— దీనిని 1984 సెప్టెంబరు నుంచి తెరవడానికి ప్రయత్నం చేస్తున్నాము అన్నారు. 1984 సెప్టెంబరు నుంచి తెరవడానికి యింత కాలం యెందుకు పట్టింది? ఐ.డి.సి. షేర్స్ యెన్ని ఉన్నాయి? ఇందులో ప్రభుత్వం డబ్బు కూడా ఉంది. ఆ డబ్బు వృధా కాకుండా ఉండాలి. దీనిని తొందరగా యెందుకు తీసుకోలేదు? 9-20 a.m.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— 1981-82లో వచ్చిన భారీ వర్షాల వల్ల ఉప్పు మడులు దెబ్బతిని రూ. 50 లక్షలు నష్టం జరిగింది. ఇందులో ఐ. డి. సి. షేర్స్ కూడా ఉన్నాయి. 4.30 లక్షలు, కో ప్రమోటర్‌గా 18.4 లక్షలు,

టెంపరరీగా రూ. 33 లక్షలు రకరకాల ఆర్థిక సహాయం చేసినా అది లాభసాటి సంస్థ కాదని ఒరిజినల్ ప్రమోటర్ సర్వారాయుడుగారు దీనిని రివైవ్ చేయడానికి యే రకమైన ఆశక్తి చూపడం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— మన ప్రమేయం ఉన్న ప్రయివేటు ఇండస్ట్రీలు లాభసాటిగా నడుస్తున్నాయి. అటువంటప్పుడు యీ ఒక ఇండస్ట్రీకి నష్టం రావడానికి కారణం యేమిటి? ఇది యెందుకు మూతపడింది? దీనికి కారకులు యెవరు?

(జవాబు లేదు)

మిస్టర్ స్పీకర్ :— దీనికి సమగ్ర సమాధానం తెప్పిస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— ఇప్పుడు యీ ఫ్యాక్టరీ యాజమాన్యం అనాశక్తి చూపడం వల్ల వేరే వారిని ఆలోచిస్తున్నామని మంత్రిగారు చెప్పినారు. వారి పేరు కూడా చెప్పినారు; సర్వారాయుడు చౌదరి అని. ఇది రివైవ్ చేయకుండా క్రొత్త లైసెన్స్ యివ్వకుండా ఉండడానికి యే చర్య తీసుకుంటున్నారు? అక్కడ పని చేస్తున్న కార్మికులు 500 మంది ఉన్నారు. వారిలో కొంతమంది పర్మనెంటు వారు ఉన్నారని అన్నారు. వారికి యే విధంగా సహాయం చేస్తారు? టెంపరరీ సేలరీ యేమైనా యిస్తున్నారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— నేను చెప్పిన లేబరు విషయంలో 40 మంది సూపరవైజర్స్, 139 మంది పర్మెనెంటు సిబ్బంది ఉన్న మాట వాస్తవం. వారు చెప్పినట్లు 500 మంది కాదు. అక్కడ డెయిలీవేజెస్ మీద 1500 మంది పని చేస్తున్నప్పుడు ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పినట్లు యీ పరిశ్రమ రివైవ్ చేయకుండా మరో పరిశ్రమ స్థాపించడానికి అటువంటి వారికి ప్రభుత్వం అనుమతి కాని రాయితీలు కాని యివ్వదు.

మిస్టర్ స్పీకర్ :— మినిస్టరుగారూ, నష్టాలకు కారణాలు యేమిటో చెప్పండి.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— 1981–82లో భారీ వర్షాల ప్రభావం వల్ల 1982 లో సంభవించిన వరదలవల్ల ఉప్పు మడులు దెబ్బతిన్నాయి. దీనికి కావలసిన ఆర్థిక సహాయం కూడా అందలేదు. దీనికి రీఫైనాన్స్ కూడా చేయ లేదు. ఈ కారణాల వల్ల యిది కుంటుపడింది.

శ్రీ టి. సీతారాం :— ఈ యీస్ట్ కోస్ట్ సాల్ట్ ఫ్యాక్టరీ క్లోజ్ కావడం వల్ల యీనాడు అక్కడ పని చేస్తున్న కార్మికులకు పూటకు తిండి లేని పరిస్థితిలో ఉన్నారు. వారికి తాత్కాలికంగా కొంత కాలం జీతాలు యిచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— కార్మికులు శ్రేయస్సు దెబ్బతినకుండా కార్మిక శాఖతో చర్చించి దీని పరిష్కారానికి ప్రయత్నం చేస్తాము.

(యింటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— దీనికి ఇంకొక ప్రశ్న వేసి వివరంగా లేబరు డిపార్టుమెంటుతో చర్చించి అడగండి.

శ్రీ ఎ. నరేంద్ర :— మంత్రిగారి సమాధానం తమకు తృప్తిగా ఉన్నదా? ఆ ఫ్యాక్టరీ దెబ్బతినడం వల్ల అక్కడ పని చేస్తున్న కార్మికుల విషయంలో ఆదుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో చెప్పకుండా మంత్రిగారు దాటవేస్తే యెట్లా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— నరేంద్రగారికి తెలుసు. పరిశ్రమల శాఖకు సంబంధించి ఐ. డి. సి. వారు వీటిని రివైవ్ చేయడానికి పొరుగు రాష్ట్రాలను కన్వెన్స్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. వర్కర్స్ విషయం అది కార్మిక శాఖకు సంబంధించింది. కనుక వేరే ప్రశ్న అడగండి.

(యింటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— వేరే ప్రశ్న అడగండి.

## Alcohol Distilleries in Co-operative Sugar Factories

7—

*4928–Q.–Sri A. Dharma Rao :— Will the Minister for Sugar & Wakfs be pleased to state :

(a) whether there is any proposal to establish Alcohol Distilleries by Co-operative Sugar Factories; and

(b) if not, will the Government consider the same?

చక్కెర, వక్ఫు శాఖల మంత్రి (శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్) :—

(ఎ) లేదండీ.

(బి) డిస్టిల్లరీలు లేని సహకార చక్కెర ఫ్యాక్టరీలలో వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇపుడున్న డిస్టిలరీల అవసరాలను తీర్చడానికి అవసరమైనంత మొలాసిసు ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదు. అయితే, అవసరం వచ్చినపుడు వాటిని ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు :—డిస్టిలరీస్ లేని చక్కెర ఫాక్టరీలకు డిస్టిల్లరీస్ యివ్వాలి, అనేది గత ప్రభుత్వం కూడా ఆలోచించింది. దీనిని ఆలోచనలో ఉంచుకుని యీ డిస్టిలరీలను యేర్పాటు చేయడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడానికి ఉపయోగ పడుతుంది. మహారాష్ట్రలో యే విధంగా ఆల్కహాల్ డిస్టిలరీస్ యేర్పాటు చేయబడినాయో ఆ పద్ధతి ప్రకారం మన రాష్ట్రంలో కూడా యేర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్:— మన రాష్ట్రంలో కూడా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాదాపు 5 ప్రయివేటు కోఆపరేటివ్ ఫ్యాక్టరీస్‌లో యీ డిస్టిలరీ ఫ్యాక్టరీస్ పెట్టాలని, ధర్మారావుగారు జంపనలో కావాలని ఒక లెటరు వ్రాసినారు, అది కూడా పరిశీలనలో ఉంది. ఏటుకొప్పాక, కడప, హనుమాన్ జంక్షన్ నిజాం సుగర్ కోఅపరేటివ్ ఫ్యాక్టరీల పరిస్థితి మెరుగుపరచడానికి, అక్కడ యీ డిస్టిలరీ ఫ్యాక్టరీలను పెట్టాలనేది ప్రభుత్వ నిర్ణయం. బాగారెడ్డిగారు చెప్పినట్లు యీ మొత్తం యీ కోఆపరేటివ్ ఫ్యాక్టరీస్ విషయంలో ముఖ్యమంత్రిగారి ఆదేశం ప్రకారం మహారాష్ట్రకే వెళ్లడం జరిగింది. అనుబంధ పరిశ్రమలు వచ్చిన తర్వాత యీ డిస్టిలరీస్‌ను అప్పగించి ఆ పరిశ్రమలను అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్):— మంత్రి గారు చెప్పింది బాగానే ఉంది. యీ సుగర్ ఇండస్ట్రీస్ విషయం ధర్మారావుగారు చెప్పినట్లు, యీ బై ప్రాడక్ట్స్ యేవైతే ఉన్నాయో యీ కోఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీస్ కాని, యీ డిస్టిలరీస్ కాని పేపర్ ఫ్యాక్టరీస్ కాని యివి వేస్టు కాకుండా, ఎక్కడయితే క్రషింగ్ ఉందో అక్కడ మొలాసిస్ ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చులు తగ్గించడానికి అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం యెక్కడెక్కడ పెడతారు? మంత్రిగారు సెలవిస్తారా?

శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్:— ఈ సంవత్సరం లేదు. ప్రస్తుతానికి అటువంటిది యేమీ లేదు. జూన్‌లో ఎలక్షన్స్ జరిగిన తర్వాత రైతులకు అప్పగించాలని రిజల్యూషన్ పాస్ చేయడం జరిగింది.

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఇప్పుడు రైతులకు యిచ్చేందుకు ఎలక్షన్స్ పెట్టి వారికి అప్పగించేందుకు నిర్ణయం తీసుకోవడం బాగానే ఉంది. దానికి దీనికి సంబంధం లేదు.

మిస్టర్ స్పీకర్:— వారు ఒక పాలసీ తీసుకున్నారు, కదా.

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఈ సంవత్సరం ఆలోచన మాత్రమే ఉంది. కాని పెట్టాలనే నిర్ణయం మాత్రం తీసుకోలేదు. వాటిని యెప్పుడు పెడతారు? ఈ సంవత్సరం పెడతారా? ఆ విషయం చెప్పండి.

శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్:— ఈ సంవత్సరం జూన్‌లో ఎలక్షన్స్ పెట్టాలని అనుకున్నాము. ఎలక్షన్స్ అయిన తర్వాత ప్రభుత్వ అధీనంలో ఉన్నటువంటి వాటికి కాని నిజాం సుగర్ ఫ్యాక్టరీస్‌కు అక్కడ రైతులు అనుబంధ పరిశ్రమలు పెట్టుకొని అక్కడ యే ఫ్యాక్టరీలకు డిస్టిలరీ ఫ్యాక్టరీ కావాలని అక్కడ బోర్డులో రిజల్యూషన్ పాస్ చేసి పంపితే అక్కడ యీ డిస్టిలరీ ఫ్యాక్టరీలు పెట్టడానికి ప్రభుత్వం పరిశీలిస్తుంది.

-30 a. m. శ్రీ ఆర్. శ్రీనివాస్ రెడ్డి (రామాయంపేట్):— మంత్రి గారు చెబుతూ సహకార చక్కెర ఫ్యాక్టరీలు తీసుకోవడం జరుగుతుందని చెబుతున్నారు. యన్. యస్. యఫ్ ఫ్యాక్టరీ పని చేస్తున్నది, దానిని తీసుకోవడం సమంజసముగదా, ఎందుకు ప్రభుత్వం ఆలోచించదూ?

శ్రీ ఎస్. మహ్మద్ ఫరూక్ :—యస్. యస్. యఫ్. ఎప్పుడో చేయడం జరిగింది.

గౌరవ సభ్యుడు :—ఇప్పటికే మా దగ్గరున్న ఫ్యాక్టరీ నష్టాలతో నడుస్తున్నది. అందు గురించి డిస్టలరీస్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని మంత్రిగారు సమాధానం చెబుతారా ?

శ్రీ యస్. మహ్మద్ ఫరూక్ :—హనుమాన్ జంక్షన్ చక్కెర ఫ్యాక్టరి, నిజామాబాద్ చక్కెర ఫ్యాక్టరీ గురించి మరి కొన్ని ఫ్యాక్టరీలు గురించి యింతాకనే చెప్పడం జరిగింది.

శ్రీ ఎ. ధర్మారావు :—మొలాసిస్ ప్రభుత్వము తీసుకోవడం వలన లాభసాటిగా వుంటుంది అనే కారణముతో డిస్టలరీస్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము ముందుకు రావడము లేదని తీసుకోవడానికి పూనుకోవడం లేదనే మాట నిజమేనా ?

శ్రీ ఎస్. మహ్మద్ ఫరూక్ :—ఇంతాక చెప్పాను కదా.

## Fencing Around the Forests

*4857-Q.-Sri Basheeruddin Babu Khan (Bodan):- Will the Minister for Forests be pleased to state:

(a) whether there is any proposal to erect barbed wire fencing on the stone monoleths around the forests in Andhra Pradesh; and if so, the amount spent on this scheme so far; and

(b) if not, whether the Government would take immediate steps to erect fencing atleast now to protect forests?

అటవీశాఖామాత్యులు (శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి) :— (ఎ), (బి) లేవండి.

Sri Basheeruddin Babu Khan :—Some of the valuable forest is being illegally cut and utilised without restriction. Meterial required for fencing is freely available. This can be utilised and forest area well protected. Will the Hon'ble Minister take action to erect fencing atleast now?

శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి :—ఎక్కడైతే రాళ్ళు పాతి వైర్ ఏర్పాటు చేసిన ప్రాంతాలు డిగ్రేడ్ ఫారెస్ట్స్ కావు. గ్రేజింగు కోసం పెట్టడం జరిగింది. అది లాభసాటిగా లేదని 78-79 సంవత్సరముతో స్కీము చేసి తరువాత ఆపి వేయడం జరిగింది.

## Soviet Help for Bauxite Mines

9—

* 4665-Q.—Sarvasri U. Ramachandra Raju (Vijayawada-West), V. Narayana Rao (sirpur), Ch. Ramachandra Rao (T a l l a r e v u) and M. Gopala Krishna :—Will the Minister for Law and Mines be pleased to state:

(a) whether Soviet Union has agreed to help for the excavation of Bauxite Mines in the State; and

(b) whether the ore is useful for export purpose?

గనులు న్యాయశాఖ మంత్రి (శ్రీ హెచ్. బి. నర్సేగౌడు) :— (ఎ) అవునండి, ఆంధ్రప్రదేశ్‌లో బాక్సైట్ గని/ అల్యూమినియం కాంప్లెక్స్‌ని నెలకొల్పే విషయంలో సోవియట్ యూనియన్, భారతదేశాల మధ్య ఇటీవలే ఒక సమిత సమావేశం జరిగింది. ఇనుము కాక ఇతర లోహాలకు సంబంధించిన లోహ విజ్ఞాన రంగంలో 1986-90 కి సంబంధించి సహకార కార్యక్రమంపై రెండు వర్గాల మధ్య సంతకాలు జరిగాయి.

బాక్సైట్ గని విషయంలో సాధ్యసాధ్యనివేదికను తయారుచేయడానికి గాను ఒక ఒప్పందంపై భారతజాతీయ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ కి సోవియట్ కి చెందిన మెస్సర్స్ స్వెట్ మెటిప్రోమెక్స్‌పోర్ట్ కు మధ్య సంతకాలు కూడా జరిగాయని కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది.

ఈ నివేదిక 1986 అంతానికి అందగలదు. దీనిని కేంద్రప్రభుత్వం పరిశీలించి, పెట్టుబడి విషయంలో తగు నిర్ణయాలను తీసుకుంటుంది.

(బి) సమాచారం లభ్యంగా లేదండి.

శ్రీ యం. గోపాలకృష్ణ :—రష్యను సహకారంతో వైజాగు పోర్టు నుంచి ఎక్స్‌పోర్టు చేయాలని ఆలోచన చేస్తున్నారు. అట్లాగు కాకుండా కొద్ది పాటి పెట్టుబడితో అక్కడ నుంచి ఎగుమతి చేసే అవకాశం ఉంది. దాని గురించి ఆలోచన ప్రభుత్వం ఎందుకు చేయకూడదు?

శ్రీ హెచ్. బి. నర్సేగౌడు :— సర్వే జరుగుతున్నది.

శ్రీ యు. రామచంద్రరాజు :—అక్కడ ఉత్పత్తి జరుగుతూందా? ఎగుమతి జరుగుతూ ఉంటే ఎగుమతి అయ్యే పరిమాణమెంత?

శ్రీ హెచ్. బి. నర్సేగౌడు :—సర్వే ప్రకారం 700 మిలియన్ టన్నుల నుంచి 800 మిలియన్ టన్నుల వరకు ఉంది. భారత దేశములో లభ్యమయ్యే దాంట్లో 80 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంది; అని సర్వేలో తేలింది. ఎగుమతి గురించి సమాచారం లభ్యంగా లేదు.

## SILK REELING UNITS

10—

*5103 Q–Sarvasri Ch. Ramachandra Rao, G. Nagireddy (Dharmavaram) M. Gopalakrishna, V. Veerbhadra Rao (Kadiam), K. Veeraiah (Vemuru), C. Ramachandraih (Cuddapah), and N. Rangaswamy Naidu (Kuppam) :— Will the Miniter for Textiles be pleased to state :

(a) whether it is a fact that there are no sufficient number of Silk reeling units (Sericulture units) in the State ; and

(b) if so, the steps taken to establish them ?

చేనేత, జౌళి, పట్టు పరిశ్రమల శాఖామాత్యులు (శ్రీ ఎం. కాశీరెడ్డి) :—

(ఎ) అవునండి.

(బి) కాటేజీ, మినిఫిలేచర్ యూనిట్లపై కండెల సంఖ్య ఆధారంగా, చర్కా ఖరీదుపై సబ్సిడీలు ఇవ్వజూపడం ద్వారా పట్టు పరిశ్రమ శాఖ ప్రైవేటు వ్యాపారస్థులను సిల్కు రీలింగ్ యూనిట్లు స్థాపించడానికి ప్రోత్సహిస్తున్నది.

ఆంధ్ర ప్రదేశ్ సిల్కు ఫెడరేషన్ ఒక పథకం అమలు పరుస్తున్నది. దీని మూలంగా సిల్కు రీలర్లు ఉత్పత్తి చేసిన ముడి సిల్కుకు గిట్టుబాటు ధరను సిల్కు రీలర్లకు చెల్లించడానికి శ్రద్ధ వహించడమవుతుంది.

శ్రీ సి.హెచ్. రామచంద్రారావు :— మన ప్రక్క రాష్ట్రమైన కర్నాటక రాష్ట్రములో పట్టు పరిశ్రమ చాలా లాభసాటిగా నడుస్తున్నది. కర్నాటక రాష్ట్రములో కకూన్స్ 75, 80 రూపాయల వరకు వస్తూ ఉంటే మన రాష్ట్రములో 40, 50 రూపాయలవరకే వస్తున్నది. రాయలసీమలో ఎక్కువగా ఆదాయం వచ్చే ఈ పట్టు పరిశ్రమ పట్ల ప్రభుత్వము ఎందుకు నెగ్లెక్ట్ చేస్తున్నదో మంత్రిగారు శెలవిస్తారా ?

శ్రీ ఎం. కాశీరెడ్డి :— గౌరవ సభ్యులు చెప్పినదాంట్లో వాస్తవం లేదు సెరికల్చరు గురించి ఈ ప్రభుత్వము ఎంతో ప్రోత్సాహము యిస్తున్నది. మన దగ్గర కెపాసిటీ లేదు. ప్రక్క రాష్ట్రమైన కర్నాటకలో ఈ పరిశ్రమ 200 సంవత్సరముల నుంచి నడుస్తున్నది. అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చరు బాగా ఉంది రాయలసీమలో చాలా తక్కువగా ఉన్న విషయం గౌరవసభ్యులకు తెలుసు. గవర్నమెంటు కూడా రాయలసీమలో ఈ పరిశ్రమ పట్ల ఎక్కువ శ్రద్ధ చూపించి ఎక్కువ సహాయం చేస్తోన్నది. ప్రయివేటు ఇండస్ట్రీ కూడా ఎంకరేజ్ చేస్తే బాగుంటుంది. 12,000 కకూన్ ఉత్పత్తి ఉంది. 20 పర్సంటు మాత్రమే రీలింగు ఉంది. 1985–86 సంవత్సరమునకు గాను 5,84,000 చర్కాలు, 750 కాటేజీ, మినీఫిలేచర్ యూనిట్లు ఎస్టాబ్లిష్ చేయాలనుకుంటే 1985–86 సంవత్సరములో నాలుగు లక్షలు చర్కాలు ఏర్పాటు చేయడం జరిగింది. 9-40 a.
8 లక్షల చిల్లర రూపాయలను ఈ పరిశ్రమ ఏర్పాటుకు కేటాయించడం జరిగింది. ప్రొడక్షన్ మీద సబ్సిడీ కే. జి. కి రు. 10 లు ప్రయివేటు డీలర్సుకు యివ్వడానికి

ప్రభుత్వము అవకాశం కల్పించింది. అన్ని విధాల ఈ పరిశ్రమకు ప్రభుత్వము చేయూత కల్పిస్తున్నది. ఏడవ పంచవర్ష ప్రణాళికలో మొత్తం 30 లక్షల రూపాయలు ఈ యొక్క సెంటర్ ప్రెస్యూర్ రీలర్స్‌కు ప్రొడక్షన్ మీద సబ్సిడీ యివ్వడానికి ప్రభుత్వము ప్రోత్సహిస్తున్నది.

## ANNOUNCEMENT

re : Panel of Chairmen.

Mr. Speaker:—I am to announce to the House that I have nominated the following Members to the Panel of Chairmen for the VI th Session.

1. Dr. M. V. Krishna Rao.
2. Sri M. Rajayya.
3. Smt. Y. Sita Devi.
4. Sri A. Dharma Rao.
5. Sri Md. Rajjab Ali.
6. A. Ramanarayana Reddy.

## BUSINESS OF THE HOUSE

శ్రీ వి. రామభూపాల్ చౌదరి (కర్నూలు) :—అధ్యక్షా, ఈ ప్రభుత్వము శాసన సభ్యులను సెక్రెటేరియట్‌లోకి ప్రవేశించడానికి సాయంత్రము 3 గంటల తరువాతనేనని ఆదేశాలివ్వడం శాసన సభ్యులను కించపరచే విధంగా వుంది. ఈ సందర్భంగా నేను ఒక నోటీసు కూడా యిచ్చాను. ఈ చర్యవల్ల, ఈ ప్రభుత్వము ప్రజాస్వామ్య పద్ధతిలో......

Mr. Speaker :—It is under my consideration. I will take necessary action,

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :—సభ్యులకు ఫలానా కాలములో వెళ్ళకూడదు. ఫలానా కాలములోనే వెళ్లాలి అనే నిబంధనను పెట్టడం మంచిగా లేదు.

మిస్టర్ స్పీకర్ :—నాకు ఇపుడే తెలిసింది. నేను ఆలోచన చేయాలి కదా?...

శ్రీ ఎన్. నరసింహా రెడ్డి :—క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొన్నారు కూడా. తెలియక పోవడం ఏమిటి ? పత్రికలలో కూడా వచ్చింది....

శ్రీ సి. నర్సి రెడ్డి :—అధ్యక్షా, మన అసెంబ్లీలో ఒక బుల్లెటిన్ ఇస్యూ చేశారు. అందులో ప్రస్తుత సెషన్‌లో ముఖ్యమంత్రిగారికి సంబంధించిన బిజినెస్ ఈ క్రింది విధంగా

1. Sri N. Srinivasul Reddy, Minister for Revenue. .. Urban Ceilings.
2. Sri Vasantha Nageswara Rao, Minister for Home and L.A. .. Information & Public Relations, Cinematographic Act, Film Development Corporation.
3. Sri S. Ramachandra Reddy, Minister for Small Scale Industries. .. Large and Medium Industries, Energy ,Environment, Science And Technology.
4. Sri P. Mahendranath .. Planning including Bureau of Economics and Statistics.

అని అన్నారు. ఒక మంత్రికి బదులు వేరే మంత్రి గారు సమాధానము చెప్పవచ్చునన్న విషయంపై మన రూల్సులో ఎక్కడా కూడా లేదు. అది కాంగ్రెసు వారు అనుసరించిన ఒక చెడ్డ సాంప్రదాయము, దాన్ని మీరు అధికారములోకి వచ్చిన తరువాత, రూపుమాపుటకు బదులుగా ఆ చెడ్డ సాంప్రదాయాన్ని అవలంబిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఇప్పుడయినా ఆలోచించి వారికి సంబంధించిన బిజినెస్‌పై వారే స్వయంగా సమాధానము చెప్పాలి. వారే హౌస్‌లో వుండి సంతృప్తికరంగా సమాధానము చెప్పే బాధ్యత వారిపై వుంది, దీన్ని తప్పించుకునే పద్ధతి న్యాయం కాదు. అది రూల్సుకు వ్యతిరేకమవుతుంది. అధ్యక్షా, తమరు దీన్ని అంగీకరించకూడదని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఆ పద్ధతి 35 సంవత్సరాల నుండి వస్తున్నది.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అది మంచి సాంప్రదాయం కాదు. దుస్సాంప్రదాయాన్ని కొనసాగించడం మంచిది కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మహబూబ్‌నగర్ జిల్లాలో కరువు పరిస్థితి తీవ్రంగా వుంది. 304 ఎ క్రింద నోటీసు ఇచ్చాను. అడ్మిట్ చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :—ఎస్. ఎన్. క్యు. క్రింద అడ్మిట్ అయింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నా 304 నోటీసు అడ్మిట్ చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :—ఎస్. ఎన్. క్యు. క్రింద కావాలంటే అర్ధ గంట డిస్కస్ చేయండి. 304 క్రింద ఎప్పుడు అడ్మిట్ చేయాలో రూల్సులో వుంది, దాని ప్రకారమే చేస్తున్నాము.

శ్రీ ఎ. నరేంద్ర :— 304 క్రింద ప్రడక్ట్ మీద నేను కూడా నోటీసు యిచ్చాను. అది రాలేదు.

మిస్టర్ స్పీకర్ :— కాలింగ్ అటెన్షన్‌లో మాట్లాడండి. రిప్లయి ఇచ్చిన తరువాత. బి.ఎ.సి.లో మనమందరం తీర్మానించుకున్నదే ఇప్పుడు అమలుచేస్తున్నాము. మార్పు కావాలంటే బి. ఎ. సి. లో డిస్కస్ చేయాలి. కాలింగ్ అటెన్షన్‌లో ఐదు పేర్లకన్నా ఎక్కువ చేర్చడానికి వీలు లేదు. కాలింగ్ అటెన్షన్ వచ్చినప్పుడు ఇంకా కావాలంటే అర్ధ గంట డిస్కషన్ చేయండి. మీరు ఎట్లా రూల్సు చేస్తూ వుంటే ఆ విధంగానే అమలు చేస్తున్నాము. 11 గంటలకు అందరి లీడర్సును పిలుస్తాము. రేపు 20 నిముషాలు కావాలంటే మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :— సంజీవరెడ్డి నగర్ పోలీసు

9-50 a. m. స్టేషన్‌లో లాకప్ డెత్సును గురించి జుడిషియల్ ఎంక్వయిరీ కమిటీ రిపోర్టు కూడా వచ్చింది. ప్రభుత్వం దాని మీద ఏమీ చర్యలు తీసుకోలేదు. నేను 304 ఇచ్చినాను. అది ఏమయిందో తెలియదు. 10 లాకప్ డెత్స్ జరిగినాయి. దానికి సమాధానం చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :— ప్రతి దానికి ఇట్లా అడిగితే కాదు. మీరు నోటీసు ఇచ్చి ఉంటే చాంబరుకి వచ్చి అడగండి.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, రాఘవరెడ్డిగారు అన్నట్లు మేము కూడా ఎన్నో క్వశ్చన్స్, నోటీసులు ఇస్తున్నాము. కాని మా పేర్లు కూడ రావడం లేదు. మీరు దీని మీద 2 గంటల చర్చ ఇస్తామంటున్నారు. కాల్ అటెన్షన్ మీద. అంతవరకు ఈ సబ్జెక్టును తీసుకోకుండా ఉంటే మంచిది.

మిస్టర్ స్పీకర్ :— దీనిని రేపటికి వాయిదా వేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ఈ రోజు ఈ కాల్ ఎటెన్షన్ తీసుకోండి. ఈ వేళ ఎజెండాలో వచ్చిన కాల్ అటెన్షన్‌ను మార్చకండి. వాయిదా వేయకండి. వాయిదా వేయమని సోదర సభ్యులు కోరడం కూడా నాకు అంత సంతోషకరంగా లేదు.

## MATTERS UNDER RULE 304

re : Supply of water to Rabi Crop under K. C. Canal.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, కర్నూలు కడప కెనాల్ 130 సంవత్సరాల చరిత్ర కలిగిన కెనాల్. గత సంవత్సరం. ఈ సంవత్సరం ఈ కెనాల్ ద్వారా రెండవ పంటకు నీరు ఇవ్వలేదు. మొత్తం 50 వేల ఎకరాలలో కొన్ని లక్షల రైతు కుటుంబాలు దీనివల్ల ఇబ్బందుల పాలవుతున్నారు అనేది ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అయినా ఎందుకు నీరు ఇవ్వలేకపోతున్నది?

వర్షాభావం వల్లనే నీరు ఇవ్వలేకపోతున్నారా? వర్షాభావం వల్లనే అయినట్లయితే ఇదివరకు కూడా ఈ 130 సంవత్సరాలలో ఎన్నో వర్షాభావం ఉన్న సంవత్సరాలు ఉన్నాయి. మరి అప్పుడు కూడా ఆ ప్రభుత్వాలు నీరు ఇవ్వగలిగాయి? ఆ ప్రభుత్వాలు ఎట్లా నీరు ఇవ్వగలిగాయి? ఇప్పుడు ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేక పోతున్నది? ఒక వేళ దాని క్రింద మనకు కేటాయింపబడినటువంటి నీరు తరిగిపోవడం లేదా? లేక తుంగభద్ర డాము క్రింద అక్కడ వాళ్ళు మైనర్ ఇరిగేషన్ ఎక్కువ చేపట్టి మనకు రావలసిన వాటా నీరు మనకు రావడం లేదా? లేకపోతే ఈ కాలువ ఏమైనా లోపభూయిష్టముగా ఉన్నదా? ఆ కెనాలుని ఏమైనా స్ట్రెయిన్ దెన్ చేయాలా? లేకపోతే ఆనాడు ఇంజనీర్సు తప్పుడు అంచనాలతో కేటాయింపులు చేయడం వల్ల ఇలా జరుగుతున్నదా? మరి ఈ రోజు క్షామ ప్రాంతం అయిన రాయలసీమ ప్రాంతం రైతాంగానికి వర ప్రసాద మైనటువంటి కె. సి. కెనాల్ ద్వారా నీరు రావడంలేదు. నంద్యాల కోపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ కూడా ఆ ప్రాంతంలోనే ఉండి షుగర్ ఫ్యాక్టరీ కొరకు చెరుకు పంటను వేసిన రైతులుకూడా నష్టపోవడం జరుగుతూ ఫ్యాక్టరీ మూతపడే దశకు వచ్చింది అనేది కూడా ప్రభుత్వం గుర్తించాలి. ఈ కెనాల్ లోని నీరు రెండవ పంటకు ఇవ్వాలి అంటే సుంకేసుల దగ్గర ఒక బారేజి నిర్మాణం చేయాలని ఎక్స్పర్ట్సు కమిటీ నిర్ణయం చేసిన మాట నిజమేనా? అది ప్రభుత్వము ఎప్పుడు చేస్తుంది? ఈ కెనాల్ ని స్ట్రెయిన్ దెన్ చేయుడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? ఇది కూడా 130 సంవత్సరాల చరిత్రగలిగి గోదావరి బ్యారేజి వలనే ఉన్నది. గోదావరి బ్యారేజి పనులు యుద్ధ ప్రాతిపదికపైన ప్రారంభించారు. అట్లాగే దీనిని కూడా యుద్ధప్రాతిపదిక పైన చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇది వేలాది రైతు కుటుంబాలకు సంబంధించిన విషయం. ఈ రైతులను ఆదుకోడానికి మన ముఖ్యమంత్రిగారు కర్నాటక ముఖ్యమంత్రిగారితో చర్చలు జరిపి కనీసం ఈ సంవత్సరం రెండవ పంటకు నీరు ఇచ్చేట్లుగా కర్నాటకు ముఖ్యమంత్రిగారిని ఒప్పించాలని రైతు అన్నలకు సహాయపడాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, కె. సి. కెనాలు క్రింద ఒక లక్ష 20 వేల ఎకరాలకు నీరు వస్తున్నది. ఒక 90 వేల ఎకరాలకు నీరు తక్కువగా సాగు అవుతున్నది. గత మూడు సంవత్సరాలనుంచి వర్షాభావం వల్ల మనకు లభించినటువంటి నీరు సక్రమంగా లేకపోవడంవల్ల ఈ అసాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి. కె. సి. కెనాలుకు 39.7 టి.ఎం.సి ఇంకో పది టి.ఎం.సి.లు కలిపి తుంగభద్రడామ్‌తో కలిపి ఉన్నది. కాని గత సంవత్సరం ఈ సంవత్సరం రెండవ పంటకు దాదాపు 90 వేల ఎకరాలకు నీరు ఇవ్వలేక పోతున్నాము. ఎందుకంటే నార్మల్ రెయిన్ ఫాల్ 600 మిల్లి మీటర్లు కాగా ఇప్పటివరకు 330 మిల్లి మీటర్లు మాత్రమే రెయిన్ ఫాల్ ఉన్నది. ఇంతకు ముందు ప్రభుత్వాలు నీరు ఇచ్చాయని గౌరవ సభ్యులు చెప్పారు. గతములో మనకు లేకపోయినా కర్నాటక రాష్ట్రము లో రెయిన్ ఫాల్ సరిగా ఉండడంవల్లనే ఇవ్వగలిగాము. ఇప్పుడు గత

మూడు సంవత్సరాల నుండి కర్నాటకలో కూడా రెయిన్‌ఫాల్ సరిగా లేక పోవడంవల్లనే తక్కువ నీరు డ్రా చేసుకోవలసిన అవశ్యకత ఏర్పడినందువల్లనే 10.60 టి.ఎం.సి. నీరుని ఇప్పటివరకు వాడుకున్నాము. అందుకోసమే రబీ
.00 a.m. సీజన్‌లో కె.సి. కెనాల్ క్రింద 8 టి.ఎం.సి. నీరు పంటలకొరకు యివ్వవలసిందిగా రైతులు కోరగా దానిమీద ఇరిగేషన్ ఎడ్వయిజరీ బోర్డు మీటింగులో దీనిమీద ఒక నిర్ణయం తీసుకొని రైతులకు నీరు రబీ పంటకు యివ్వలేమని 25-11-1986వ తేదీన ఒక ప్రకటన చేయడం కూడా జరిగింది. ఈ ప్రాంతాలను సెంట్రల్ వాటర్ కమిషన్ టీము వారు కూడా విజిట్ చేసి ఆ ప్రాంతాలను పరిశీలించి వెళ్ళినారు. కర్నూలు జిల్లాలో తూరిచర్ల వద్ద నీరు సప్లయిచేయడానికి ఒక చానల్ ఏర్పాటు చేయాలని రికమెండు చేయడం జరిగింది. దానిమీద దాదాపు 10 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలనే ఉద్దేశ్యంతో ప్రపోజల్సు సెంట్రల్ గవర్నమెంటుకు పంపడం జరిగింది. కాబట్టి 100 సంవత్సరాల చరిత్రగల యీ కె.సి. కెనాల్ క్రింద భూములకు నీరు సరఫరా కోసము 1986 ఆగస్టులోనే ఒక నిపుణుల కమిటీని వేయడం జరిగింది. ఆ ఎక్స్‌పర్ట్ కమిటీ కమిషనర్ ప్రాజెక్టులు శ్రీ రాజారావుగారు శ్రీ పి.టి. మల్లారెడ్డి మొదలైన వారితో 4 గురు ఇంజనీర్లతో కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. సుంకేశ్వర వద్ద గల అనకట్ట క్రింద ఒక రిజర్వాయర్‌ను నిర్మిస్తే అత్యవసర పరిస్థితులలో 8 టి. ఎం. సి.ల నీరు వాడుకో వచ్చునే ప్రతిపాదన చేయడం జరిగింది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇక కె.సి. కెనాల్‌ను బాగుచేయుడానికి గాను గత సంవత్సరం ఒక కోటి రూపాయలు వినియోగించడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :— అధ్యక్షా, నేను అడిగేది ఏమిటంటే కె. సి. కెనాల్ క్రింద రబీ పంటకు నీరు అందివ్వడం విషయంలో మన ముఖ్యమంత్రిగారు కర్నాటక ముఖ్యమంత్రిగారితో ఒక సమావేశము ఏర్పాటు చేసుకొని ఒక ఆలోచన చేస్తారా? హాస్పేట్ ప్రాంతంలో వర్షాభావం వల్ల కాలువలలో నీరు లేనపుడు యీ కె.సి. కెనాల్ క్రింద మన ప్రాంతంలో రబీ పంటకు నీరు యిచ్చేది లేదని మంత్రిగారు అంటున్నారు. అంతేకాకుండా సుంకేశ్వర్ వద్ద రిజర్వాయరును ఏర్పాటు చేయడానికి ఎక్స్‌పర్ట్ కమిటీ రికమెండు చేసిందన్నారు. కాబట్టి ఆ రిజర్వాయరును వెంటనే ప్రభుత్వం నిర్మాణం చేసి రెండవ పంటకు నీరు అందిస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఇపుడు కర్నాటక ప్రాంతంలో కూడా అనావృష్టి పరిస్థితులు ఏర్పడి అక్కడ తుంగభద్ర డామ్ క్రింద ప్రవహించవలసిన నీరు లేక కేవలం 63 టి. ఎం. సి. నీరు మాత్రమే ఉంది. కాబట్టి ఆ రాష్ట్రం నుంచి మన రాష్ట్రమునకు రబీ పంటకు నీరు వస్తుందనే ఆశ మనకు లేదు. అసలు యీ కె.సి. కెనాల్ సిస్టమ్‌ను బాగు చేయడానికి చర్యలు తీసుకోవడమే కాకుండా అంగనూరు వద్ద బారేజ్ కన్‌స్ట్రక్షన్‌కు ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :— కృష్ణానది నీరును కె. సి. కెనాల్‌కు డైవర్ట్ చేయడం విషయంలో ఏమి చర్య తీసుకుంటున్నారు ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—ఆ విషయం ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :—కర్నాటక ప్రాంతంలో లిఫ్టు ఇరిగేషన్ క్రింద వాటర్‌ను ఉపయోగించడానిని అరికట్టడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేయడానికి చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—ఈ విషయంలో ఇంతకుముందే కర్నాటక ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. కర్నాటక రాష్ట్రంలో అన్ -ఆథరైజ్డుగా లిఫ్టు ఇరిగేషన్ ద్వారా నీరు తీసుకుంటున్నారనే దాని మీద సెంట్రల్ గవర్నమెంటు వారికి రిపోర్టు పంపించాము. అక్కడ 2 హెచ్. పి. నుంచి 7 హెచ్. పి. వరకూ మోటర్‌ను ఉపయోగించి స్కీములు అన్ ఆథరైజ్డుగా అమలు జరుగుతున్నాయి. కాని కర్నాటక ప్రభుత్వం వారు వారికి యిచ్చిన నీరును మాత్రమే వాడుకుంటున్నామని అంటున్నారు. ఈ విషయంలో కర్నాటక ప్రభుత్వం వారికి కూడా ఒక రిపోర్టు తయారు చేసి అందజేస్తామని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—మొదటి కాల్ ఎటెంషన్‌ను తీసుకుంటున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి :—ఈ కాల్ ఎటెంషన్ నాకు రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి ట్రాన్స్‌ఫర్ అయి నిన్న రాత్రి 11 గంటలకు వచ్చింది. దీని విషయంలో ఇంకా కొంత సమాచారం రావలసి ఉంది కాబట్టి దీనిని 7-1-1987వ తేదీకి పోస్టుపోను చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఈ కాల్ ఎటెంషన్‌ను రేపు తీసుకుందాము.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : Lift Irrigation scheme on Krishna River in Makthal Taluk.

చిన్నతరహా నీటిపారుదలశాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):— అధ్యక్షా, మహబూబునగరు జిల్లాలోని నాలుగు ఎత్తిపోతల పథకాలకు అనావృష్టి పీడిత ప్రాంతాల కార్యక్రమం క్రింద మహబూబునగరు జిల్లాలో ఉపయోగించటానికి రూ. 101.409 లక్షల మొత్తాన్ని సమకూర్చటం జరిగింది. మూడు ఎత్తిపోతల పథకాలకు రూ. 126. 87 లక్షలు ఖర్చు అయింది. (i) ఈ పథకాలు కూడబెల్లూరు ఎత్తిపోతల పథకం, (ii) మొరారిదొడ్డి ఎత్తిపోతల పథకం, (iii) వస్పుపుల్ ఎత్తిపోతల పథకం, ఇతర ఎత్తిపోతల పథకాల పని చాలావరకు పూర్తయింది.

1985-86 ఎస్.ఎస్.ఆర్.ఎస్. ప్రకారం ముద్దుమల్ ఎత్తిపోతల పథకానికి అంచనా వ్యయం రూ. 192 లక్షలు. దీనికిగల ఆయకట్టు 4,950 ఎకరాలు. అయితే మొదట అంచనా వేసిన ఆయకట్టు 5,800 ఎకరాలు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ 5,000 ఎకరాలకుమించి పనిని చేపట్టటానికి వీలులేదు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియచేయటం జరిగింది. ఆయకట్టును 4,950 ఎకరాలకు తగ్గించటానికి 10-3-1985 తేదీ నీటిపారుదల శాఖ ఎం. ఎస్. నెం. 76 జి. ఓ. లో ప్రభుత్వం ఆమోదించింది. సవరించిన ఆయకట్టు ప్రకారం సవరించిన అంచనాలు పూర్తి అయ్యాయి. దీనిని 1987-88 కార్యాచరణ ప్రణాళికలో చేర్చటం జరిగింది.

ఆయకట్టును 4,950 ఎకరాలకు తగ్గిస్తూ అంచనాలను సవరించటం జరుగుతున్నందు మూలంగా ఈ సంవత్సరం యీ పని చేపట్టడం సాధ్యపడలేదు.

శ్రీ పి. నర్సిరెడ్డి:— మహబూబ్‌నగర్ జిల్లాలో ముద్దుమల్ లిఫ్టు ఇరిగేషన్ స్కీము కృష్ణానది మీద తీసుకొని 10 సంవత్సరాలు అయింది. మహబూబ్‌నగర్ జిల్లాలో యీ విధంగా పనులు ఆగిపోవడం వల్ల మొత్తం జిల్లాలో హార్డు కోర్ ఏరియాస్‌గా సెంట్రల్ గవర్నమెంటువారు ప్రకటించిన స్కీములు ఉన్నప్పటికీ అక్కడ పనులు ఏమీ జరగడంలేదు. ఈ స్కీము 10 సంవత్సరాల క్రిందట మొదలు పెట్టినా అందులో కొన్ని మాత్రమే పూర్తిఅయినాయి. కాని ముదుమాల ఎత్తిపోతల పథకం పెద్ద స్కీముగా రూపొందించబడింది. అది

10-10 a.m. గత పది సంవత్సరాల నుంచి అట్లాగే వుండిపోయింది. దానికిగాను దాదాపు ఒక కోటి ఏడు లక్షల రూపాయలు డి పి.ఏ.పి. ఫండ్స్ నుంచి గ్రాంట్‌గా ఇవ్వడం జరిగింది వర్షాభావంవున్నప్రాంతానికిసహాయము చేయాలనేఉద్దేశముతో ఈస్కీము చేపట్టబడింది. డబ్బు ఇచ్చినా కూడా ముదుమాల స్కీము చేపట్టకుండా పోస్టు పోన్ చేయడం జరుగుతుందేగాని ఖచ్చితంగా ఫలానా తారీఖుకు పూర్తి చేస్తామని ఈరోజు వరకూ చెప్పడం లేదు, డి.పి.ఏ.పి. వారి డబ్బు మీ దగ్గర వుంది. ఆ డబ్బును వినియోగించకుండా ఉండడమంటే ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం కాదా ? ఆ స్కీమును ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పండి. ఇకపోతే కృష్ణామీద ఎత్తిపోతల పథకాన్ని ఈ మధ్యన ప్రతిపాదించడం జరిగింది. దాని క్రింద దాదాపు 600 ఎకరాల సాగుకు అవకాశము ఉంది. దానిని కూడా చేపట్టి వర్షాభావంవల్ల బాధపడుతున్న ప్రాంతాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతయినా ఉంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— డి.పి.ఏ.పి. ఫండ్స్ నుంచి ఒక కోటి ఏడు లక్షల రూపాయలకు బదులు ఒక కోటీ ఇరవై ఆరు లక్షల రూపాయలు మూడు పథకాలకు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం 4 స్కీమ్సు చేసుకోవలసి ఉంది. కాని ఆయకట్టుప్రాంతం 5 వేల ఎకరాలకు మించి ఉండడంవల్ల దానిని కుదించడానికి ఈ సంవత్సరం సెకండ్ సర్వే జరిపి 4,950 ఎకరాలకు కుదించడం జరిగింది. రాబోయే సంవత్సరంలో ఈ స్కీములు కూడా తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— కరువు కాటకాలతో బాధపడుతున్న ప్రాంతం అది. అందువల్ల ఆ ప్రాంతానికి ప్రాధాన్యత ఇచ్చి ఈ స్కీమును పూర్తి చేయవలసిన అవసరం ఉంది. ఈ పనులు ఫలానా గడువులోగా పూర్తిచేస్తామని ఇప్పటికయినా హామీ ఇస్తారా ?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— ఈ ఫండ్స్ క్రింద తీసుకొన్న మొదటి మూడు పథకాలు జూన్ 1987 కల్లా పూర్తి చేయగలుగుతాము. రాబోయే సంవత్సరం కల్లా ముడుమాల స్కీమును కూడా పూర్తి చేస్తాము. కృష్ణాస్కీమును గురించి కూడా పరిశీలన చేస్తాము.

## PAPER LAID ON THE TABLE

## ANDHRA PRADESH LAND GRABBING (PROHIBITION) (AMENDMENT) ORDINANCE, 1986

## (A. P. ORDINANCE 4 OF 1986)

Minister for Revenue (Sri Nallapareddi Srinivasul Reddy):—Sir, I beg to lay on the Table :

"A copy of the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Ordinance, 1986 (Andhra Pradesh Ordinance No. 4 of 1986) as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India"

Mr. Speaker:—Paper laid.

## PAPER PLACED ON THE TABLE

## DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE MEETING HELD ON 5-1-1987

Sri Nallapareddy Srinivasul Reddy :—Sir, on behalf of the Chief Minister, I beg to place on the Table :

"A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 5th January, 1987." (see Appendix-I).

Mr. Speaker:—Paper placed on the Table.

## Announcement

re : Receipt of amendments to the Motion of thanks to the address by the Governor.

మిస్టర్ స్పీకర్ :—1987 జనవరి 5వ తేదీన గవర్నరుగారు ఈ సభా సభ్యులను ఉద్దేశించి చేసిన ప్రసంగపు ప్రతిని సభా సమక్షంలో ఉంచడం జరిగింది. గవర్నరుగారి ప్రసంగంపై కృతజ్ఞతా ప్రతిపాదనపై సవరణలు ఈ రోజు సాయంకాలం 5 గంటల వరకు శాసన సభా కార్యదర్శి స్వీకరిస్తారని తెలియజేయడం జరుగుతోంది.

(See Appendix-II)

Motion of thanks on Address by the Governor

శ్రీ డి వీరభద్రరావు (అనకాపల్లి):—అధ్యక్షా, "5-1-1987వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో గవర్నరుగారు దయతో చేసిన ప్రసంగమునకు, ఈ సమావేశమందు సమావేశమైన ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యులు ఆమెకు ఎంతో కృతజ్ఞులై యున్నారు." అనే తీర్మానాన్ని గౌరవ సభ్యుల ఆమోదానికై ప్రతిపాదిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—తీర్మానం ప్రతిపాదించబడింది.

శ్రీ డి. వీరభద్రరావు :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యొక్క అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు కూడా వివరించబడ్డాయి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువ ప్రధాన్యత ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలకు తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నదనే వదంతి ఉంది. కాని తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిం దనడంలో ఏ విధమైన సందేహం లేదు. అందుకు ఉదాహరణగా కొన్ని అంకెలు తమ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. ఏడవ ప్రణాళికాలో 1985-86 ప్లాన్ బొట్ లేను దృష్టిలో పెట్టుకొన్నట యితే అంతకు ముందు క్రింది నుంచి ప్రథమ స్థానంలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పైనుంచి ఆరవ స్థానం వరకు ఎదగడానికి దోహదం చేసింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం 5,200 కోట్ల రూపాయల ప్లాన్ బొట్ లేతో దేశంలో ఆరవ ర్యాంక్‌కు రావడం జరిగింది. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక. బీహారులాంటి పెద్ద రాష్ట్రం కూడా ఏడవ స్థానంలో ఉందన్న విషయం గమనించవలసిన అవసరం ఉంది. ఇక 1985-86వ సంవత్సరపు బొట్ లే తీసుకొన్నట్లయితే 810 కోట్ల రూపాయలకు ఆమోదించబడింది. ఆ విధంగా కూడా దేశంలోనే ఆరవ స్థానాన్ని పొందగలి గింది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం. అయితే 1986-87వ సంవత్సరానికిగాను 1218 కోట్ల రూపాయల ప్లాన్‌తో ప్లానింగ్ కమిషన్‌కు ప్రతిపాదిస్తే దానిని కుదించి కేవలం వెయ్యి కోట్ల రూపాయలకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరిగింది. 1218 కోట్ల రూపాయలకు అమోదించి వున్నట యితే మనం ర్యాంకింగ్‌లో ఐదవ స్థానం పొందడానికి అవకాశం ఉండేది. కాని వెయ్యి కోట్ల రూపాయలకే ఆమోదించడంవల్ల మళ్లీ ఆరవ స్థానంలోనే వుండిపోవడం జరిగింది. అయితే 1985-86నుంచి 1986-87 నాటికి వచ్చేసరికి పర్సెంటేజ్‌లో పెరుగుదలను చూసి నట్లయితే 23.5 పర్సెంట్ పెరుగుదల ఉంది. దానిప్రకారం చూసినట్లయితే పర్సెం టేజ్ ఇంక్రీజ్‌లో ఆంధ్ర ప్రదేశ్ నాలుగవ ర్యాంకును ఆక్రమించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లుగా ప్లాన్ బొట్ లేను 1218 కోట్ల రూపా యలకు అమోదించి వుండినట్లయితే పర్సెంటేజ్ కూడా 23.5 నుంచి 28 పర్సెం టుకు పెరిగివుండేది. దానివల్ల పర్సెంటేజ్ ఇంక్రీజ్ దేశంలో ఆంధ్రప్రదేశ్ మూడవ ర్యాంకును సంపాదించగలిగివుండేది. కాని ప్లానింగ్ కమీషన్ అలాంటి అవకాశం లేకుండాచేసింది. అన్ని రాష్ట్రాల విషయంలో ఇలాగే జరిగివుంటే మన

విషయంలో కూడా ఇలా జరగడం న్యాయంగా ఉందేమో అని అనుకోవచ్చు. కాని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినట్లయితే మనకు అన్యాయం జరిగిందేమో నన్న భావన కలుగుతుంది. ఉదాహరణకు గుజరాత్ రాష్ట్రం ప్లాన్ ఔట్‌లేను 950 కోట్ల రూపాయలకు ప్రతిపాదిస్తే 950 కోట్ల రూపాయలకు ఆమోదించడం జరిగింది. కర్ణాటక రాష్ట్రం 700 కోట్ల రూపాయలకు ప్రతిపాదిస్తే అంతకంటే ఎక్కువకే అంటే 751 కోట్ల రూపాయలకు ఆమోదించడం జరిగింది. మధ్య ప్రదేశ్ 1240 కోట్ల రూపాయలకు ప్రతిపాదిస్తే అంతకంటే ఇంకా ఎక్కువకు అంటే 1381 కోట్ల రూపాయలకు ఆమోదించడం జరిగింది. మహారాష్ట్ర విషయం తీసుకొంటే 2175 కోట్ల రూపాయలకు ప్రతిపాదించడం, 2100 కోట్ల రూపాయలకు ఆమోదించడం జరిగింది. అట్లాగే తమిళనాడును దృష్టిలో పెట్టుకొన్నట్లయితే 1190 కోట్ల రూపాయలకు ప్రతిపాదిస్తే కేవలం కొద్దిగా మాత్రం తగ్గించి 1153 కోట్ల రూపాయలకు ఆమోదించడం జరిగింది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని చూచినట్లయితే మనకు అన్యాయం జరిగిందనే భావన కలగడంలో సందేహం లేదని నేను భావిస్తున్నాను. ఇన్ని అన్యాయాలు జరిగినా కూడా 1985–86, 1986–87వ సంవత్సరపు ప్లాన్ ఔట్‌లేను దృష్టిలో పెట్టుకొన్నట్లయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అన్యువల్ గ్రాస్ ఔట్‌లేలో ఆరవ ర్యాంకులోనూ, పర్సెంటేజ్ పెరుగుదలలో మూడవ స్థానంలోకి రావడం జరిగింది.

(Mr. Deputy Speaker in the Chair)

స్టేట్ యాన్యువల్ ప్లాను దృష్టిలో పెట్టుకుంటే, 1980–81లో ఎప్రూవ్డ్ ఔట్‌లే రు. 467 కోట్లు అయితే, ఎక్చువల్ ఎక్స్‌పెండిచర్ రు. 461 అయింది. 1982–83 లో రు. 631 కోట్లు ఎప్రూవ్డు ఔట్‌లే అయితే, రు. 664 ఎక్చువల్ ఎక్స్‌పెండిచర్ అయింది. 1983–84లో రు. 820 కోట్లు ఎప్రూవ్డు అయితే రు. 767 కోట్లు ఏక్చువల్ ఎక్సపెండిచర్ జరిగింది. అంటే, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్చువల్ ఎక్స్‌పెండిచర్, ఎప్రూవ్డు ఔట్‌లేలో కూడా 80 శాతం పెరగడం జరిగింది. 1985–86లో రు. 942 కోట్లు ఏక్చువల్ ఎక్స్‌పెండిచర్ జరిగింది. రు. 810 కోట్లు ఎప్రూవ్డు ఔట్‌లే అయినప్పటికి కూడా మనకు 1980–81లో రు. 465 కోట్లు, 1985–86లో 940 కోట్లు అయింది. వీటన్నిటిని దృష్టిలో తీసుకుంటే, ఈ ఇంక్రీజ్ 98.56 శాతం పెరిగింది. అంటే సెంట్ పర్సెంట్ పెరగడం జరిగింది. అంటే, రాష్ట్రాభివృద్ధి చెందుతుందా? లేక తిరోగమనం చెందుతుందా అన్నది కేంద్రం ప్రచురించిన అంకెలు స్పష్టంగా తెలియపరుస్తున్నాయి. 1980–81 లో ఆంధ్రప్రదేశ్ లో రు. 115 ఉన్నట్లయితే, స్టేట్స్ అవరేజ్ 134 కోట్లు ఉన్నది. స్టేట్స్ అవరేజ్‌కి రు. 19 డిఫరెన్సు ఉండడం జరిగింది. తరువాత గ్రాడ్యుయల్‌గా 1981–82లో ఆ డిఫరెన్సు 30 రూపాయలకు అంటే రు. 152 స్టేట్ ఏవరేజ్ అయితే 122 కోట్లు పెరిగింది. ఆంధ్రప్రదేశ్ పర్ క్యాపిటా 1982–83లో రు. 139 అయింది. 1983–84లో రు. 190 పెరిగింది. 1985–86లో 211 రూపాయలకు పెరిగింది. క్రమేపి దీన్ని అధిగమించే అవకాశాలు కూడా ఆంధ్రప్రదేశ్‌కు ఉన్నాయనడంలో ఏ విధమైన 10-20 a.m.

సందేహం లేదు. తరువాత, పర్ క్యాపిటా ప్లాన్ ఎక్స్పెండిచర్ స్టేట్స్‌కు సంబంధించి మనం తీసుకుంటే, ఆంధ్రప్రదేశ్ 1981లో 87 రూపాయలు పర్ క్యాపిటా ఎక్స్పెండిచర్ ఉండేది. తరువాత, 1981-82లో 98 రూపాయలు, 1982-83లో 105 రూపాయలు అయింది. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1983-84 అది రు. 143 లకు పెరిగింది. 1984-85లో రు. 211 పెరిగితే, 1985-86 రు. 176లకు తరిగింది. ఆ రకంగా 1980-81 సంవత్సరాన్ని దృష్టిలో తీసుకుంటే, 1985-86 వరకు పరిశీలించనట్లయితే, టక్కసాంగా రు. 102 శాతం పెరిగింది. దీన్ని బట్టి చూస్తే తప్పనిసరిగా మనకు అభివృద్ధి కనిపిస్తున్నది. స్టేట్ ప్లాన్‌కు సంబంధించి సెంట్రల్ ఎసిస్టెన్స్ చేస్తే, 1980-81లో ఎప్రూవ్డ్ ఔట్‌లే రు. 467 కోట్లు కాగా, సెంట్రల్ ఎసిస్టెన్స్ రు. 192 కోట్లు ఉండేది. అంటే, 35 శాతం ఉండేది. 1981-82లో కూడా చూస్తే రు 530 కోట్లు ఎప్రూవ్డ్ ఔట్‌లే ఉండగా, సెంట్రల్ ఎసిస్టెన్స్ రు. 173 కోట్లు, అప్పుడు కూడా 32 శాతం ఉండేది. అయితే, 1983-84 వచ్చిన తరువాత రు. 826 కోట్లు ఎప్రూవ్డ్ ఔట్‌లే అయితే, సెంట్రల్ ఎసిస్టెన్స్ రు. 214 కోట్లు మాత్రమే అయింది. అంటే, 24 శాతం దిగిపోవడం జరిగింది. 1986-87లో వెయ్యి కోట్లు ఎప్రూవ్డ్ ఔట్‌లే ఉంటే, సెంట్రల్ ఎసిస్టెన్స్ కేవలం రు. 266 కోట్లు మాత్రమే ఉంది. దీన్ని బట్టి చూస్తే, 26 శాతానికి సెంట్రల్ ఎసిస్టెన్స్ క్రిందికి దిగజారింది; పైకి మాత్రం కనీసం పెరగలేదు. 1980-81లో ఉన్న అంకెలను మెయిన్‌టెయిన్ చేయడం లేదు. ఆ రకంగా ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడం జరిగింది. అయినప్పటికి కూడా అనేక సోషల్ వెల్‌ఫేర్ ఏక్టివిటీస్‌కు చేపట్టడం జరిగింది. అభివృద్ధి కార్యక్రమాలను ఆ రకంగా అమలు పరుస్తూ, రెండవ ప్రక్క ప్రతి మానవుడికి కూడా తిండి, బట్ట, ఇల్లు ఇవ్వాలనేటటువంటి ఆశయంతో తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభం చేసింది. అభివృద్ధి ఒకవైపు ప్రయాణిస్తుంటే, రెండవ వైపు ఆకలి అనేది ప్రయాణం చేయడానికి వీలు లేదు. పథకాలు, ప్రాజెక్టులు ఇస్తున్నాము, వాటి ప్రయోజనాలు మీరు పొందండి ప్రజలారా, అంతవరకు వేచి ఉండండి, ఆకలి చావులతో మంమలమాడకూడదనే నినాదాలు కొనసాగకుండా వారు ఎప్పటికో ఆశించిన రిజల్ట్స్‌కు వేచి ఉండకుండా తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది. దాని ఫలితంగా రు. 2 కిలో బియ్యం పథకం ప్రారంభించింది. దాని ప్రకారం చూస్తే భారతదేశంలోని మొత్తం రాష్ట్రాలలోనే ప్రథమ స్థానాన్ని ఆక్రమించిందని చాలా సగర్వంగా చెప్పుకోవడం జరిగింది. ప్లాన్ ఔట్‌లె రు. 258 కోట్లు ఉండగా, మధ్యప్రదేశ్ రు. 128 కోట్లు, గుజరాత్-రు. 116 కోట్లు ఉత్తర ప్రదేశ్-రు. 114 కోట్లు తమిళనాడు-రు, 105 కోట్లు మాత్రమే. ఎన్యువల్ ప్లాన్ ఔట్‌లె కూడా తీసుకున్నట్లయితే, ఆంధ్రప్రదేశ్ 54. మధ్యప్రదేశ్ 24, ఉత్తరప్రదేశ్ 21 కోట్లు, గుజరాత్ 17, మహారాష్ట్ర 17, తమిళనాడు 14 కోట్లు మాత్రమే. వీటిలో, సోషల్ వెల్‌ఫేర్ ఏక్టివిటీస్‌లో ఆంధ్రప్రదేశ్ ఎంత అత్యధిక స్థానాన్ని ఆక్రమించిందో తెలుసుకోవలసిన అవసరం వేరుగా లేదని అనుకుంటాను.

ఎగ్రికల్చర్ అంట్ ఎలైడ్ సర్వీసెస్ మరియు రూరల్ డెవలప్‌మెంటు వీటన్నింటిని కూడా వేరువేరుగా మనం తీసుకుంటే, ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలతో పోల్చితే చాలా ఎక్కువగా ఖర్చు చేయడం జరిగింది. ఎగ్రికల్చర్ అండ్ ఎలైడ్ సర్వీసెస్‌లో 1980–81లో 34 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. 198 –83 లో 54 కోట్లు అయింది. 1983–84లో 69 కోట్లు, ఈనాడు 1986–87లో 168 కోట్లు అయింది. అలాగే, ఇండస్ట్రీస్ అండ్ మైనింగ్ చూస్తే, రు. 21 కోట్లు 198 –81లో ఉంటే, 1983–84లో 67 కోట్లు, 1986–87లో 54 కోట్లు అయింది. సోషల్ అండ్ కమ్యూనిటి సర్వీసెస్ చూస్తే, రు. 77 కోట్లు 1980–81లో ఉంటే, 1983లో రు. 260 కోట్లు వరకు పెరిగింది. ఈనాడు 1986–87లో రు 361 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదే కాకుండా, ఇతర డిపార్టుమెంట్సు తీసుకుంటే, ఎడ్యుకేషనుకు చాలా టాప్ ప్రయారిటి ఇవ్వవలసి ఉండగా చాలా తక్కువ కేటాయింపులు ఇంతవరకు జరిగేవి. వాటిలో రు. 231 కోట్లు 1980–81లో ఉంటే 1981–82లో రు. 379 కోట్లు, 1983–84లో ఒక్కసారిగా రు. 431 కోట్లు తెలుగు దేశం ప్రభుత్వం పెంచడం జరిగింది. దాన్ని గ్రాడ్యుయల్‌గా చూస్తే 19 5–86 వరకూ వరుసగా 478, 559,619 కోట్లకు పెరిగింది మెడికల్ సర్వీసెస్ చూస్తే, రు. 67 కోట్లు 1980–81లో ఉంటే, 1981–82లో రు. 66 కోట్లు,71,91,92 కోట్లు 108, ఈనాడు 124 కోట్లకు పెరిగింది. హెల్త్ రు. 62 కోట్ల నుంచి 71 కోట్లకు, రు. 85 కోట్లు రు. 125 కోట్లు, రు. 133 కోట్లు, రు 170 కోట్లు కాగా, ఈనాడు రు. 155 కోట్లకు పెరిగింది. ఇరిగేషన్ చూస్తే, 1980లో రు. 173 కోట్లు ఉండేది, క్రమేపి రు. 184,193,210,284 కోట్లు, చివరగా 372 కోట్ల రూపాయలకు ఈనాడు ఇరిగేషన్ చేరుకోవడం జరిగింది. ఆ రకంగా డెవలప్‌మెంటు ఎక్స్‌పెండిచర్ 1981–82లో రు. 1005 కోట్లు ఉండేది. 1982–83 లో రు. 1012 కోట్లు ఉండగా, తరువాత 1983–84లో ఒకేసారి రు. 400 కోట్లు పెరగడం జరిగింది. అనగా 1470 కోట్లకు పెరిగింది. 1984–85 లో రు. 1800 కోట్ల వరకు చేరుకుంది. 1985–86లో 2,000 కోట్లకు పెరగడం జరిగింది. 1986–87లో రు. 2,355 కోట్లకు చేరుకుంది. (డెవలప్‌మెంటు ఎక్స్‌పెండిచర్) అలాగే, నాన్‌డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ 1981–82లో రు. 356 కోట్లు ఉంటే, తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రు. 488 కోట్లు జరిగింది. అది ఈ నాడు డబుల్ డి స్ట్రైంత్‌కు వచ్చి 873 కోట్లు అయింది. ఈ రకంగా 73 శాతం డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ మనం ఖర్చు చేసింది ఈ ఫిగర్స్ ద్వారా తెలుసుకోగలుగుతున్నాము. మనం మామూలుగా ఉరికే చెప్పేది కాదు. 73 డెవలప్‌మెంటు శాతాన్ని మామూలుగా ఈ ఫిగర్స్ ప్రకారం ఖర్చు చేసిన విషయం స్పష్టంగా కనిపిస్తున్నది. నాన్ డెవలప్‌మెంటు ఎక్స్‌పెండిచర్ కేవలం 27 శాతం మాత్రమే మనం ఖర్చు చేయడం జరిగేది. సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కసారి ఏక తాటిపై నడిపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం భారత దేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఒక్కటేనని చెప్పడంలో ఏ విధమైన సందేహం లేదు. కిలో రెండు రూపాయల బియ్యం

పథకం ఒక కోటి 7 లక్షల కుటుంబాలకు వర్తింప చేయడానికి సుమారు రు. 230 కోట్లు ఖర్చు చేయడం జరుగుతున్నది. 1985-86లో 21 1/2 లక్షల టన్నుల బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది అంతేకాకుండా, 32 లక్షల కుటుంబాలకు చీర, ధోవతి పంచిపెట్టడం జరిగింది. తరువాత, తిండి, బట్ట, గూడు అనేటటు వంటి అవసరం కాబట్టి ఈ వాళ గూడు నిమిత్తం పక్కా గృహ నిర్మాణం నిమిత్తం 7 లక్షల 24 వేల గృహాలు చేపట్టడం జరిగింది. సుమారు 10 లక్షల ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. వ్యవసాయ కార్మికుల పెన్షన్ దృష్టిలో తీసుకుంటె, సుమారు 5 లక్షల మందికి, 60 ఏళ్లు పై బడిన వారికి నెలకు రు. 30 చొప్పున పెన్షన్ ఇవ్వడం జరిగింది. వితంతువు పెన్షన్ తీసుకుంటే, సుమారు 50 వేల మందికి నెలకు రు. 50 చొప్పున పెన్షన్ ఇవ్వడం జరిగింది.

10-30 a.m. నాలుగు లక్షలమంది గర్భిణిస్త్రీలు పెన్షన్ తీసుకోవడం జరుగుతోంది. పిల్లల సంక్షేమమును దృష్టిలోనికి తీసుకొని జంటనగరాలలోని మురికివాడలలోని 50 వేలమంది పేదవారికి సబ్సిడైజ్డ్ రేట్స్‌కు "తెలుగు చిరంజీవి సుఖీభవ" పథకం క్రింద పాలు ఇవ్వడం జరుగుతోంది. ఒకటినుండి ఐదు తరగతుల లోపువున్న విద్యార్థులకు 60 లక్షలమందికి ఆరోగ్య పథకం క్రింద హెల్త్ కార్డ్స్ ఇవ్వడం, మెడికల్ చెకప్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. 12 సంవత్సరాలలోపు విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది 27 లక్షల మంది ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, 18 లక్షల మంది విద్యార్థులకు ఉచిత యూనిఫారమ్స్ యివ్వడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. తెలుగు విజ్ఞాన పారితోషికం పథకం క్రింద మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ యివ్వడం, ప్రోత్సాహకరమైన పద్ధతిలో అవార్డ్స్ యివ్వడం ప్రవేశ పెట్టడం జరిగింది.

స్త్రీ సంక్షేమ విషయం తీసుకుంటే స్త్రీలకు కూడా మగవారితో సమానంగా ఆస్తి హక్కు, ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషన్స్, మొదలయినవి కల్పించడం జరిగింది. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయమును స్థాపించడం మాత్రమే కాకుండా, పట్టణాలలో వర్కింగ్ వుమెన్స్ హాస్టల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ప్రధాన కేంద్రాలలో ట్రైనింగ్ కం ప్రొడక్షన్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా న్యాయస్థానాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇవన్నీ మాత్రమే కాకుండా వివిధ కార్యక్రమాలను గురించి విదేశీ సహాయం తీసుకోవడం కూడా జరిగింది.

శ్రీ రాంసాగర్ మరియు శ్రీశైలం కుడి కాల్వ నిర్మాణం నిమిత్తం యు.ఎస్.ఎ.తో 271 మిలియన్స్ డాలర్ రూపాయల కోసం అగ్రిమెంట్ మీద సంతకాలు చేయడం జరిగింది. దాన్ని చేకప్ చేయడం జరుగుతోంది. మైనర్ యిరిగేషన్ నిమిత్తం యురోపియన్ ఎకనమిక్ ఎయిడ్ క్రింద 37 కోట్ల రూపాయలను ఖర్చు చేయడానికి ఏర్పాట్లు జరిగాయి. అలాగే మీడియం యిర్రిగేషన్ నిమిత్తం నెదర్‌ల్యాండ్స్ వారి సహాయం తీసుకోవడం జరిగింది, నేషనల్ వాటర్ మేనేజ్‌మెంట్ తరఫున రూ. 55 కోట్లు ప్రాజెక్టుల నిమిత్తం వరల్డ్ బ్యాంక్ సహాయం తీసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానివల్ల

కర్నూల్, కడప కెనాల్, మైలవరం, నిజాంసాగర్ లోలెవెల్ కెనాల్, తాండవ రిజర్వాయర్, ఆదిలాబాద్, తుంగభద్ర లోలెవెల్ కెనాల్, సత్నాల ఈ ఏడు ప్రాజెక్టులు ఫలితం పొంది రూపురేఖలు దిద్దుకునే అవకాశం వుంది.

పట్టణాల అభివృద్ధిని దృష్టిలోనికి తీసుకున్నట్లయితే హైదరాబాదు, విశాఖపట్నం, ఈ రెండు పట్టణాలకు, ఒక్కొక్క పట్టణానికి రూ. 15 కోట్ల చొప్పున బ్రిటిష్ సహాయంకోసం మనం కొన్ని మురికివాడల నిర్మూలన పథకం క్రింద ఒక ప్రాజెక్టును తయారుచేయడం జరిగింది. వాటికి అనుమతి రావడానికి సిద్ధంగా వుంది. అంతేకాకుండా జంటనగరాలలో మంచినీటి అవసరాల నిమిత్తం సింగూర్ డ్యాం నుండి 60 మిలియన్ గ్యాలన్ల నీటిని సరఫరా చేయడానికి రూ. 120 కోట్లతో మంజీరా నీటి సరఫరా పథకం మూడవ దశ అమలుకు ప్రపంచ బ్యాంకుకు సహాయం నిమిత్తం వ్రాయడం జరిగింది. అంతే కాకుండా 30 పట్టణాలకు మంచినీరు, పారిశుద్ధ్యం, రవాణా, వీటినిమిత్తం రూ. 900 కోట్ల ప్రాజెక్టు తయారుచేసి ప్రపంచ బ్యాంక్ సహాయం నిమిత్తం పంపడం జరిగింది. హైదరాబాద్ మురుగు పారుదల పథకం నిమిత్తం రూ. 25 కోట్లతో ఒక పథకాన్ని తయారుచేసి, సహాయం నిమిత్తం ప్రపంచ బ్యాంక్‌ను అప్రోచ్ కావడం జరిగింది. 121 గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా నిమిత్తం నెదర్‌ల్యాండ్స్ వారి సహాయంతో రూ. 15 కోట్లతో దానిని వృద్ధి చేయడమే కాకుండా, కర్నూలు, మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలలో 225 గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా నిమిత్తం రూ. 27 కోట్ల అంచనాతో ఒక ప్రాజెక్టును తయారుచేయడం జరిగింది. అంతేకాకుండా మంచినీటి పారిశుద్ధ్యం నిమిత్తం వరల్డ్ బ్యాంక్ వారి సహాయం అడిగినప్పటికీ, వారి క్లియరెన్స్‌కోసం చూడకుండా, దానిని అమలుజరపడం జరిగింది.

రైతుల సంక్షేమంకోసం సింగిల్ విండో పథకం ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం జరిగింది. లాంగ్ టెర్మ్ మరియు షార్టు టెర్మ్ లోన్స్‌ను, ఒకే బ్యాంక్ ద్వారా, ఒకే ఏజెంట్ ద్వారా రైతులకు లభించే ఏర్పాటు ఈ విధంగా ప్రభుత్వం కలుగజేస్తోంది. కోఆపరేటివ్ బ్యాంక్ ఋణాల మీద వడ్డీని ప్రభుత్వం ఈ సంవత్సరం మాఫీ చేయడం జరిగింది. ఆరు నెలల లోపల అసలును చెల్లించినట్లయితే వడ్డీని పూర్తిగా మాఫీ చేయడం జరుగుతుంది. అంతేకాకుండా వర్తమాన ఋణాల మీద 5.5 శాతం రిబేట్‌ను యివ్వడం జరిగింది. కాబట్టి దీనికి అదనంగా రూ. 90 కోట్లు కోరడం జరుగుతుంది. వీటి కన్నింటికీ, ప్రత్యేకంగా రైతుల సంక్షేమం చూడడంకోసం కర్షక పరిషత్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా వ్యవసాయదారులందరికీ పంప్‌సెట్స్, మరియు విద్యుత్ వాడకంలో శ్లాబ్ సిస్టం ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో రైతులు రూ. 400, 500 అలా నెలకు కట్టవలసి వుండేది. ఇప్పుడు శ్లాబ్ సిస్టం వచ్చినతరువాత కొన్ని వేల రూపాయల ఖర్చును ఆదా చేయడం జరుగుతోంది.

అంతేకాకుండా పరిపాలన విషయం తీసుకుంటే మండలులు ఏర్పాటై, మండల పరిపాలన ప్రజలకు సన్నిహితంగా రావడం జరిగింది. పరిపాలన ప్రజలకు అతి సన్నిహితంగా వుండేలా చేయడం జరిగింది. మండల కేంద్రాలలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్, అల్లోపతిక్ డిస్పెన్సరీల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలందరికీ అందుబాటులో వుండేలాగా వివిధ సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది. కేవలం 180 గ్రామాలకో, 200 గ్రామాలకో అందుబాటులో వుండే ఆఫీసులను, ఆసుపత్రులను 35 గ్రామాల చొప్పున దగ్గరగా వుండేలాగా తరలించుకు రావడం జరిగింది. ప్రభుత్వం ప్రజల ముందుకు వచ్చిందని చెప్పడం అతిశయోక్తి కాదు. అంతేకాకుండా, వచ్చే మునిసిపల్ ఎన్నికలలో ఫోటో ఐడెంటిటీ కార్డులను ప్రప్రథమంగా ప్రవేశపెట్టడం జరిగింది. సిక్కిం తరువాత భారతదేశంలో ఎన్నికల సందర్భంగా ఫోటోసిస్టం ప్రవేశపెట్టడం ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగింది. ఈ ఐడెంటిటీ కార్డులు ఎన్నికల నిమిత్తమే కాకుండా, ఇతర ప్రయోజనాల నిమిత్తం కూడా వాడుకోడానికి అవకాశం వుండేలాగా ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా గతంలో ఎన్నడూ తీసుకోనటువంటి నిర్ణయం, బి.సి. లకు, ఆడువారికి రాజకీయంగా సీట్లను రిజర్వు చేయడంకోసం కావలసిన నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నది. ఇంతవరకు ఏనాడూ కూడా లేనటువంటి, రిజర్వేషన్స్‌ను తెలుగుదేశం ప్రభుత్వం అమలులో పెట్టడం జరిగింది. కాబట్టి అడిషనల్‌గా చేయవలసిన లోన్స్, సబ్సిడీలు ప్రవేశ పెట్టడం, వడ్డీని మాఫీ చేయడం మొదలగు ఖర్చులను అన్‌ఎక్స్‌పెక్టెడ్‌గా మీట్ కావాలంటే నాన్‌ప్లాన్‌లో కొంత పొదుపుచేయాలి. అందుకొరకై తెలుగుదేశం ప్రభుత్వం అకస్మాత్తుగా వచ్చే ఖర్చులను మీట్ కావడానికి వీలుగా నాన్‌ప్లాన్‌లో అడ్జస్ట్‌మెంట్ చేయడం జరిగింది. నాన్‌ప్లాన్‌లో 5 శాతం కట్ చేయడం తెలుగుదేశం ప్రభుత్వం ఈ సంవత్సరంనుంచి ప్రారంభించింది.

ప్రకృతి వైపరీత్యాలు కూడా చాలా ఎక్కువగా వున్నాయి. ఎప్పుడూ మనకు వరదలో, తుఫానో, కరువు కాటకాలో వచ్చి పీడిస్తూవున్న సంగతి అందరికీ తెలుసు. దాని నిమిత్తం కూడా 1984–85 సంవత్సరంలో సైక్లోన్ వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం రూ. 4 కోట్ల 82 లక్షలకు సీలింగ్‌ను యివ్వడం జరిగింది. తరువాత నవంబర్, 1984లో వరదలు వచ్చినప్పుడు కేంద్రప్రభుత్వం రూ. 25 కోట్లకు సీలింగ్ యివ్వడం జరిగింది. కానీ టోటల్ ఎక్స్‌పెండిచర్ రూ. 47 కోట్లు కావడం జరిగింది. భారత ప్రభుత్వం రూ. 18 కోట్లను రిలీజ్ చేయడం జరిగింది. 1985–86వ సంవత్సరం ప్రకృతి వైపరీత్యం సంభవించి నప్పుడు కేంద్రం రూ. 12 కోట్ల సీలింగ్ పెట్టగా వ్యయం రూ. 18 కోట్లు అయింది. 1986 అగస్టులో వరదలు వచ్చి కొన్ని జిల్లాలు, అనేక మంది ప్రజలు
0-40 a.m. నాశనం కావడం జరిగింది. ప్రాణాపాయాలు కూడా జరిగాయి. 336 మంది మరణించడం జరిగింది. రు. 1636 కోట్ల ఆస్తి నాశనం కావడం జరిగింది. అటువంటప్పుడు రు. 132 కోట్లు కేంద్ర ప్రభుత్వం వారు సీలింగ్ విధించగా ఏక్చువల్ ఎక్స్‌పెండిచర్ రు. 127 కోట్లు ఇవ్వడం జరిగింది. తరువాత కలక్టర్స్ తమ పరిధుల మేరకు ఖర్చు పెట్టిన వాటిని దృష్టిలోకి తీసుకుంటే రు. 169 కోట్లు ఖర్చు

పెట్టడం అనేటటువంటిది జరిగింది. వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొన్నట్లయితే టోటల్ ఎక్స్‌పెండిచర్ రు. 144 కోట్లు దాటిపోయింది అనడములో ఎలాంటి సందేహం లేదు. కాని ఇంతవరకు అడ్వాన్స్ ఇచ్చినది కాకుండా కేంద్ర ప్రభుత్వం తన పరిధిని మార్చుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఇటువంటి వాటికి 75 శాతం కేంద్ర ప్రభుత్వం, 25 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించే పద్ధతి ఉంది. కాని దాని ప్రకారంగా రావలసిన 75 శాతం మటుకు ఇంతవరకు రావడం అనేటటువంటిది జరగలేదు. అంతేకాకుండా ఈ పద్ధతికి ఇకముందు స్వస్తి చెప్పి బాగా నష్టపోయిన ఆంధ్ర ప్రదేశ్ లాంటి రాష్ట్రాలు పూర్తిగా రాష్ట్రం మొత్తం మీద భారం వేసేటటువంటి పరిస్థితి లేకుండా పూర్తిగా అంతా గ్రాంటుగా ఇచ్చే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన అవసరం ఎంతయినా ఉంది. ఇది ఇలా ఉండగా డ్రౌట్‌ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటే 1986-87లో మనకు కరువుకాటకాలు రావడం జరిగింది. దానికి కూడా రు. 52 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. కాని దానికి కేంద్ర ప్రభుత్వం విధించిన సీలింగ్ కేవలం రు. 40 కోట్లు మాత్రమే. అయినప్పటికి కూడా దానికి మనము కేంద్ర ప్రభుత్వాన్ని కోరినటువంటి అసిస్టెన్స్ రు. 350 కోట్లు. 12 జిల్లాలలో కరువుకాటకాలు ఏర్పడి నష్టపోయిన విషయం అందరికి తెలిసినదే. కేంద్ర బృందాలు విజిట్ చేయడం జరిగింది. వారు కూడా రికమెండ్ చేసినప్పటికి ఒక్క రూపాయి సహాయం ఈ నాటివరకు మనము పొందక పోవడం చాలా విచారించవలసిన విషయం. అయితే డ్రౌట్ విషయములో కూడా సహాయం చేసేటటువంటి పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం వైఖరిలో మార్పులు రావలసిన అవసరం ఎంతయినా ఉంది. ఎందుచేతనంటే దానికి పూర్తియ సెంట్ పెర్ సెంట్ మనకు అడ్వాన్స్ చేసే పద్ధతి అంటూ అక్కడ ఉంది. అడ్వాన్స్ చేసే దానిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఐదేళ్ళలో తీర్చే పద్ధతికి కొంచెము వెలోదకాలు ఇప్పించవలసిన అవసరం ఉంది. డ్రౌట్ విషయములో పూర్తిగా గ్రాంటుగా ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతయినా ఉంది. వీటిని అన్నిటిని ప్రక్కన పెట్టాక కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన క్లియరెన్స్‌ల విషయములో చాలా ఎక్కువగా క్లియరెన్స్‌లు కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసి ఉన్నాయి. వారు వెంటనే ఈ క్లియరెన్స్‌లు పంపించినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం మన తరపున, మన తాలూకు నిధులను ప్రోగుచేసుకొని, లేదా ప్రజలు తామే నిధులు ప్రోగు చేసుకొని కొన్ని ప్రాజక్టులు టేకప్ చేయవలసిన అవసరం ఉంది. ఇటువంటి ప్రాజక్టులను కూడా వెంటనే కేంద్రం రిలీజ్ చేసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం టేకప్ చేయడానికి అవకాశాలు ఉన్నాయి. తెలుగు గంగ ప్రాజక్టు, పోలవరం ప్రాజక్టు, వంశధార ప్రాజక్టు స్టేజ్—2, శ్రీ రామసాగర్ ప్రాజక్టు స్టేజ్—2, శ్రీశైలం లెఫ్టు బేంక్ కెనాల్ ప్రాజక్టు, సింగూరు ప్రాజక్టు, జూరాల ప్రాజక్టు, పులిచింతల రిజర్వాయర్ ప్రాజక్టు, ఇంకా ఇతరమైన ప్రాజక్టులు కొన్ని క్లియరెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం దగ్గర

ఉన్నాయి. వాటి క్లియరెన్స్ త్వరగా వచ్చేటట్లుగా మిత్రులు, గౌరవసభ్యులు ప్రయత్నం చేసినట్లయితే వాటి తాలూకు ఫలితాలను రాష్ట్రం పొందడానికి అవకాశం ఉంటుంది.

అలాగే న్యూక్లియర్ పవర్ స్టేషన్ నాగార్జునసాగర్ వద్ద నెలకొల్పవలసిన అవసరం ఉంది. మణుగూరు సూపర్ థర్మల్ స్టేషన్‌ను ఎక్స్‌పాండ్ చేయవలసిన అవసరం ఉంది. కాకినాడ రేవును మేజర్ పోర్ట్‌గా చేయమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరడం జరిగింది. ట్విన్ సిటీస్‌లో సర్క్యులర్ రైలును ప్రవేశ పెట్టాలని కేంద్రాన్ని కోరడం జరిగింది. అంతేకాకుండా 1967 లో మొదలు పెట్టిన బీబీనగర్-నడికూడి రైల్వే ప్రాజక్టు వర్కు చాలా స్లోగా జరుగుతోంది. దానిని పూర్తి చేసినట్లయితే మాచెర్ల – గుంటూరు మార్గాన్ని బ్రాడ్ గేజ్‌గా మార్చడమే కాకుండా నల్లగొండ – గుంటూరు – నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాకు ట్రాన్స్‌పోర్టు సౌకర్యం ఏర్పాటు అవుతుంది. దీని వల్ల హైదరాబాదు-మద్రాసు దారిలో 100 మైళ్ళ డిస్టెన్స్ తగ్గడానికి అవకాశం ఉంది. ఈ ప్రాజక్టును త్వరితంగా పూర్తి చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. దీనికి కృషి చేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా హైదరాబాదు – కాజీపేట రైల్వే లైన్ ఎలక్ట్రిఫికేషన్ కూడా పెండింగ్‌లో ఉంది. న్యూఢిల్లీ-మద్రాసు రైల్వే లైన్ ఎలక్ట్రిఫికేషన్‌లో భాగంగా దీనిని కూడా ఎలక్ట్రిఫికేషన్ చేయవలసిన అవసరం ఉంది, కాని దీనికి ఏడవ ప్రణాళికలో కూడా ఏ విధమైన ప్లేసు కనిపించడం జరగలేదు. అది కూడా నెగ్లెక్ట్ చేయబడింది. ఆంధ్రప్రదేశ్ అన్ని విషయాలలో వలెనే నేషనల్ హైవేస్ విషయములో కూడా నెగ్లెక్ట్ చేయబడింది. ఇచ్ఛాపురం నుంచి తడ వరకు టేకోవర్ చేయమని కోరడం జరిగింది. దేశం మొత్తం మీద నేషనల్ హైవేస్ లెంగ్త్‌ను మనము దృష్టిలో పెట్టుకున్నట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి నేషనల్ హైవేస్ లెంగ్త్ చాలా తక్కువగా ఉంది దీనిని పెంచవలసిన అవసరం చాలా ఉంది. అందుచేత దీనిని కూడా దృష్టిలో పెట్టుకొని కేంద్రము మన రాష్ట్రాన్ని సవతి తల్లి ప్రేమతో చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందడానికి, రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలలో ముందంజ వేసే ఈ తరుణములో వారు కూడా తమ తాలూకు క్లియరెన్స్‌లను వెంటవెంటనే ఇచ్చే అవకాశం కల్పించాలి. ఈ రకంగా గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు చెపుతూ కేంద్ర ప్రభుత్వం వారు ఇవ్వవలసిన క్లియరెన్స్‌ల అన్నిటి విషయంలో మన గౌరవసభ్యులు అందరు కృషి చేయవలసిన అవసరం ఉందని మరొకసారి మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినటువంటి స్పీకర్ గారికి, పార్టీ నాయకులు నందమూరి తారక రామారావుగారికి కృతజ్ఞతలు తెలియపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— గౌరవ సభ్యులు ఎం. రాజయ్యగారు ప్రతిపాదనను బలపరుస్తారు.

శ్రీ ఎమ్. రాజయ్య (ఆందోల్):— అధ్యక్షా, ఇప్పుడు గౌరవనీయ మిత్రులు ప్రతిపాదించిన – గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనను నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ ఇప్పుడే మిత్రుడు తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి కార్యక్రమాలను, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను సమానముగా ఎలా నడుపుతున్నారు అనే విషయం వారు వివరంగా సభాముఖములో ఉంచారు. నిజముగా చెప్పాలంటే ఈ అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను సమానముగా నడిపించినటువంటి ఘనత గౌరవనీయులు నందమూరి తారక రామారావు గారికే దక్కుతుందని చెప్పి అనకతప్పదు. ఆల్ రౌండ్ డెవలప్ మెంట్స్ గురించి మిత్రుడు చాలా విషయాలు మాట్లాడారు. ముఖ్యముగా సంక్షేమ కార్యక్రమాలను మనము దృష్టిలోకి తీసుకున్నప్పుడు చాలా మంది పెద్దలు, మిత్రులు ఈ హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులకు ఈ ప్రభుత్వములో ఎలాంటి సహాయం దక్కడం లేదని ఆరోపించడం పట్ల చాలా విచారంగా ఉంది. నిజానికి చెప్పాలంటే ఈ ప్రభుత్వములో బలహీనవర్గాలకు మేలు జరిగిందని మనకు సంఖ్యాపరముగా విదితం అవుతోంది. ఈ సాంఘిక సంక్షేమ కార్యక్రమాల గురించి ఎస్. సి. లకు 1981-82 లో రు. 66.34 కోట్లు ఉండగా అది ఈనాడు అంటే 1986-87 లో రూ. 122.02 కోట్లకు పెరిగింది అంటే మరి ఇది వారి అభివృద్ధికి ఉపయోగించింది కాదా అని నేను ప్రశ్నిస్తున్నాను.

అంతే కాకుండా ఈ వెనుకబడిన వర్గాలకు కూడా 1981-82 లో 10-50 a.m. రూ. 18.75 కోట్లు ఉండగా, 1986-87 లో రూ. 47.26 కోట్లకు పెరిగింది అంటే ఇది అభివృద్ధి కార్యక్రమం కాదా అని ప్రశ్నిస్తున్నాను. ఈ రకంగా చూస్తే, ట్రయిబల్ వెల్ ఫేర్ కి కూడా 1981-82 లో 21.68 కోట్లు ఉండగా దానిని 1986-87 లో రూ. 54.08 కోట్లకు పెంచడం జరిగింది ఈ రకంగా అరణ్యాలలో నివసించే గిరిజనులకు మేలు చేసేందుకు ఉపక్రమించడం జరిగిందని చెప్పడంలో తప్పు లేదు. అదే రకంగా సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో, స్త్రీ, శిశు సంక్షేమం కూడా ఇమిడి ఉంది కనుక దీనికి కూడా 1981-82 లో రూ. 4.84 కోట్లు ఉండగా, ఈనాడు 1986-87 కి గాను రూ. 29.61 కోట్లకి పెరిగింది అంటే ఈ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రభుత్వంలో ఎట్లా జరుగుతున్నాయనేది అందరూ గమనించవలసిన విషయం. ప్రత్యేకంగా ఎక్కడో అట్టడుగున పడి ఉన్న వెనుకబడిన వారిని పైకి తేవడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నది. దానిని బట్టి చూస్తే ప్రతి గ్రామంలోనూ ఎన్నో స్కీములను తీసుకొని, హరిజన విద్యార్థులకు విద్య నేర్పడానికి, వారి ఆర్థిక స్థోమతను పెంచడానికి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి, ఈ ప్రభుత్వం ఎటువంటి విభేదం లేకుండా, అడ్డంకులు లేకుండా ఈ కార్యక్రమాలను చేపడుతున్నదని చెప్పడంలో ఎంత మాత్రం తప్పు లేదు. ఉదాహరణకు చెప్పాలంటే మినిమం నీడ్స్ క్రింద రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, విడో పెన్షన్ పథకం, ఓల్డ్ ఏజ్

పథకం మొదలైనవి ఈ ప్రభుత్వం ఎటువంటి అడ్డంకులు లేకుండా కొనసాగిస్తున్నది. ఈ సాంఘిక సంక్షేమం క్రింద ఏడవ పంచవర్ష ప్రణాళికలో రూ. 289.60 కోట్లు ఉండగా అది మన రాష్ట్రానికి ఈ సంవత్సరంలో రూ. 54.78 కోట్లకు పెరిగింది అంటే మన రాష్ట్రం ఈ సాంఘిక సంక్షేమ కార్యక్రమాల పట్ల కృషి చేయడంలో మొత్తం భారత దేశంలో కూడా మొదటిగా నిలచింది అనడంలో సందేహం లేదు. మన రాష్ట్రం తరువాత మధ్యప్రదేశ్ రూ. 24.58 కోట్లు, ఉత్తర ప్రదేశ్ రూ. 21.20 కోట్లు, గుజరాత్ రూ. 17.65 కోట్లు, మహారాష్ట్ర రూ. 17 కోట్లు, తమిళనాడు రూ. 14.12 కోట్లు ఖర్చు చేస్తున్నది. దీనిని బట్టి చూస్తే యావత్ భారత దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రం సాంఘిక సంక్షేమ కార్యక్రమాల కోసం, వెనుకబడిన తరగతుల వారి సంక్షేమం కోసం, షెడ్యూల్ కాస్ట్స వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నది ఎక్కువగా అని చెప్పవచ్చును. గృహనిర్మాణ పథకం దృష్టిలో పెట్టుకొని, పేదరికంతో బాధపడే వారికి, గుడిసెలలో నివసించే వారికి పక్కా గృహ నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నది. ఏవరేజ్‌గా 1983 లో ఒక సంవత్సరానికి 60 వేల 991 ఇళ్ళు కాగా, 1986 నాటికి ఆసంఖ్య 1 లక్షా, 25 వేల, 17 కు పెరిగింది అంటే అన్ని కార్యక్రమాలను చేపట్టడంలో చేపడుతూ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ, సహాయ కార్యక్రమాలను కూడా ఈ ప్రభుత్వం ఎంతో చురుకుగా చేస్తున్నది ఈ ప్రభుత్వం అనేది గ్రహించాలి. దీనిని బట్టి చూస్తే, ఈ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుగారు పేద ప్రజల కొరకు ఏ రకంగా అయితే శపథం చేశారో ఆ రకంగా పూర్తిగా జయం పొందడానికి అహోరాత్రులు ప్రయత్నం చేస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా గ్రామాలలో నివసించే వారికి, పేద వారికి, హరిజన బాలల కోసం, వారు ఇతర దేశాలలో చదువుకోడానికి లోన్ ఇవ్వడానికి కూడా ప్రొవిజన్ పెట్టారు. పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీని చేస్తూ, ఎన్నో పథకాలను చేపట్టడం జరిగింది. ఈ రకంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నా, నచ్చని వారు లేకపోతే ఏదో రకంగా ఈ ప్రభుత్వంపైన మాట్లాడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు హరిజనులకు, వెనుకబడిన వర్గాల వారికి అందడం లేదని ప్రచారం చేయడం విచారకరం. గవర్నర్ గారి ప్రసంగంలో ప్రతి విషయం చాలా విపులంగా చెబుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను సూచించడం, దానిని మిత్రుడు వీరభద్రరావుగారు ప్రతిపాదించిన దానిని మనస్ఫూర్తిగా బలపరుస్తూ, సభ్యులు దీనిని ఆమోదించాలని మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన పెద్దలు, పార్టీ నాయకులు ఎన్. టి. రామారావుగారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ. ముగిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—సభను గం. 11–15 ని. ల వరకూ వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి గం. 11–15 ని. లకు సమావేశం అగుటకు గాను గం. 10–55 ని.లకు వాయిదా వేయబడినది)

(సభ తిరిగి 11-15 గంటలకు సమావేశమయినది)

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎం. బాగారెడ్డి :—అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగంపైన మాట్లాడే 11-15 a.m. టప్పుడు నేను ఒక విషయం ప్రత్యేకమంగా మనవి చేయదలచిన విషయం మన కందరకూ తెలిసినదే. గవర్నరు గారు కానిస్టిట్యూషనల్ హెడ్ ఆఫ్ ది గవర్నమెంటు అయినా ఈ ప్రసంగం అంతా క్యాబినెట్ ద్వారా, గవర్నమెంటు ద్వారా వ్రాసి పంపిస్తే గవర్నరు గారు చదవడం జరుగుతుంది. అది సాంప్రదాయం. మనం బ్రిటిష్ సంప్రదాయం నుంచీ చాలా విషయాలు తీసుకొన్నాము కాబట్టి బ్రిటిష్ కాన్‌స్టిట్యూషన్ పైన అథారిటీ ఉన్నవాళ్ళు king can do no wrong. అని చెప్పారు. ఈ ప్రసంగం అంతా చదువుతుంటే నాకు నేను చదివిన పర్షియన్ భాషలో మహా కవి సాథి ఒక మాట చెప్పాడు.

من تیرا ولی شیگوئم    تو میرا ولی شیگوئم

తెలుగులో అర్థం నీకు నా వోలి నాకునీవోలి అని; అన్నట్లుగా ఈ ప్రసంగం అంతాకనిపిస్తున్నది. ముఖ్యంగా ఈ గవర్నమెంటు ఏదయితే, అది కంటిన్యూవస్ ప్రాసెసింగ్ యూనిట్. పార్టీలు మారవచ్చు. ముఖ్యమంత్రిలు, మంత్రిలు మారవచ్చు. కానీ ప్రభుత్వం అనేది కంటిన్యూవస్‌గా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు థాంక్ మోషన్ మూవ్ చేసిన మంత్రిలు చాలా చక్కగా ఫాక్ట్స్ అండ్ ఫిగర్స్ చెప్పారు. ఆ ఫాక్ట్స్ అండ్ ఫిగర్స్ మొత్తం ఈ గవర్నమెంటు క్రెడిట్‌లోకి రావాలనా ? రాకూడదు అనే విషయం వచ్చినప్పుడు నేను ఇప్పుడే చెప్పినట్లు ఇది కంటిన్యుయస్ ప్రాసెస్. ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్ట్సు, థర్మల్ పవర్ స్టేషన్, హైడ్రో ఎలక్ట్రికల్ స్టేషన్ స్కీమ్స్ ఇవన్నీ ప్రయత్నం చేస్తున్నాం. అవి సాధించడానికి 2, 3 సంవత్సరాలు పడుతుంది. వాటిని సాధించిన తరువాత వాటి ఫలితాలు రావడానికి ఇంకా 4, 5 సంవత్సరాలు పడుతుంది. ఎన్నో స్కీమ్స్ ఫలితాలు సాధించిన ఘనత ఇంత కంటే పూర్వం ఉన్న గవర్నమెంటుకు పోతుంది. ఫలితాలు ఈ రోజు దక్కవచ్చు. ఈ ప్రభుత్వానికి ఫలితాలు రావచ్చు. ఉదాహరణకు ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్ట్సు హైడ్రో ఎలక్ట్రిసిటీ థర్మల్ ప్రాజెక్ట్సు నెదర్‌ల్యాండ్ స్కీమ్స్ గురించి చెప్పాంటే మా ప్రభుత్వం ఉన్నప్పుడు నేను కూడా స్వయంగా ఇమానిసిపేషన్‌కు వెళ్ళి మాట్లాడి చాలా మటుకు ఫలితాలను ఫైనల్‌గా క్లియర్ అయ్యి కొన్ని గ్రామాలకు గ్రాంట్సు కూడా ఇచ్చి, నీళ్లు ఇచ్చే పరిస్థితులు ఈ రోజు కలుగుతోంది. అయితే ఆ ప్రభుత్వాలు ప్రయత్నం చేసాయి. ఈ ప్రభుత్వంలో ఫలితాలు వస్తున్నాయి. ఈ ప్రభుత్వం ఈ రోజు చేసిన ప్రయత్నాలవల్ల రాబోయే ప్రభుత్వాలకి కూడా దీనిని క్రెడిట్‌లోకి తీసుకోవలసిన అవసరం ఉంటుంది. కాబట్టి కేవలం ఈ పాక్ట్స్ అండ్ ఫిగర్స్ అన్నీ కూడా ఈ 4 సంవత్సరాల్లోనే మనం చేసినవి అనుకుంటే పొరపాటని నేను మనవి చేస్తున్నాను. రెండవ విషయం. ప్లానింగ్ కమీషన్ మనకు ఏదో అన్యాయం చేసింది అనే మాట గౌరవ సభ్యులు అన్నప్పుడు ప్లానింగు కమీషన్‌కు యార్డ్‌స్టిక్స్ ఉంటాయి. ప్రభుత్వం దృష్టిలో ఈ మాట మనవి చేయాలనుకుంటే రీసోర్సెస్ పెంచుకోవాలి. అదృష్టమో.

దురదృష్టమో కొన్ని రాష్ట్రాలకు రిసోర్సెస్ బాగా ఉన్నాయి. మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటే కేవలం బొంబాయి నుంచి రు. 1300 కోట్లు సేల్స్‌టాక్సుగా ఒక్క సిటీ నుంచి కలక్టు అవుతున్నది. గుజరాతు ప్రభుత్వం తీసుకొంటే బరోడాలో బన్మా పెట్రోలు కెమికల్ యూనిట్ రు. 300 కోట్లు ప్రభుత్వానికి చెల్లిస్తున్నది. మనకు అటువంటి ఇండస్ట్రీస్, రిసోర్సెస్ లేవు. మనం అటువంటి రిసోర్సెస్ పెంచుకోవలసిన అవసరం ఉంది మనం రిసోర్సెస్ పెంచుకొన్నప్పుడు, మన రిసోర్సెస్ చూపించినప్పుడు ప్లానింగు కమీషన్‌కు మన ప్లాన్ పెంచేందుకు ఏమీ ఇబ్బంది ఉండదు. మన ప్లాన్స్ పెరుగుతున్నాయి, డబ్బు పెరుగుతుంది అని సంతోషపడి క్రెడిట్ తీసుకొంటే అది సరయిన పద్ధతి కాదు. దీని గురించి రెండు కారణాలున్నాయి. మొదటిది, దేశం యొక్క ఫస్ట్ ఫైవ్ ఇయర్ ప్లాన్ తీసుకుంటే కొన్ని వందల కోట్లు ఈ రోజు వేల కోట్లు ఉంది. దేశం మొత్తం మీద ప్లాన్ పెరిగినప్పుడు మన రాష్ట్రం ప్లాన్ కూడా పెరుగుతుంది. రెండవ విషయం. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పర్ క్యాపిటా ఇన్‌కం ఎక్కువ అయింది లేక రిసోర్సెస్ పెరిగాయి అనుకుంటే, ఆ కరెన్సీ వేల్యూ లెక్కపెట్టుకొని చూస్తే పర్చేజింగ్ పవర్ ఆఫ్ ది కరెన్సీ దినదినానికి తగ్గిపోతోంది కాబట్టి మనం ఫిగర్స్‌లో చెప్పుకోవచ్చు మేము ఇన్ని రూపాయలు ఎక్కువ ఖర్చు పెడుతున్నామని అని కానీ వర్క్ పోర్షన్ ఏదయితే ఉన్నదో అది మాత్రం పెరగదు. అది లాభం లేని పని. మేము ఇన్ని రూపాయలు ఖర్చుపెడుతున్నామని చెప్పినప్పటికీ పనులు మాత్రం గతం కన్నా తక్కువ చేస్తూ పోవడం వల్ల ఆ కరెన్సీ అదీ చెప్పుకోవడానికే పనికి వస్తుంది కానీ ప్రాక్టికల్‌గా పనికి రాదు. గవర్నరు గారు వారి ప్రసంగంలో ఒక మాట చెప్పారు. "It is a matter or satisfaction that law and order situation has been maintained effectively." ఈ విషయంలో నేను పెద్దగా మాట్లాడదలుచుకోలేదు. బాగానే ఉంది. కానీ ఒక యాస్పెక్టు చూసినప్పుడు చాలా విచిత్రంగా, ఘోరంగా కనపడుతున్నది. ఇప్పుడు ఇంతకు ముందు హోం మంత్రిగారు చెబుతున్నారు. ఇక్కడి నుంచి పిల్లలను ఎత్తుకు పోయి బొంబాయిలో అమ్మేయడంలో పోలీసు వారు కూడా ఉన్నారంటే చాలా విచిత్రమయిన విషయం. అదీ కాకుండా ఇంకొక విషయం పోలీసు కస్టడీలో డెత్స్ జరిగాయి. ఇక్కడ హైదరబాదు సిటీలో కానీ నల్లగొండలో కానీ ఆ డీటేయిల్స్‌లోకి పోదలచుకోలేదు. దాని వల్ల లాభం లేదు. కాని ఎన్ని డెత్స్ అయ్యాయో అది ప్రభుత్వానికి ఒక చెడ్డపేరు తెచ్చిపెట్టడానికి కారణం. అంతే కాకుండా ఇన్ని డెత్స్ ఏ కాలంలో, ఏ రాష్ట్రంలో జరిగాయని వెదికినప్పుడు ఎక్కడా కనపడడం లేదు. పోలీసు కస్టడీలో డెత్స్ గురించి గిన్నిస్ బుక్‌లో చేర్పించే అర్హత ఈ ప్రభుత్వానికి కలుగుతుంది అని అనిపిస్తున్నది. సంజీవరెడ్డి నగర్ విషయం ఇప్పుడు మిత్రులు జనార్ధనరెడ్డి గారు చెబుతున్నారు. జుడీషియల్ ఎంక్వయిరీ వేసారు. నేను అభినందిస్తున్నాను. కానీ వేసిన తరువాత జడ్జిమెంటు వచ్చి రెండు నెలలు అయ్యింది అన్నారు. యాక్షన్ తీసుకోలేదు. కోర్టు ఆదేశించింది అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ కానీ, సర్కిల్ ఇన్స్పెక్టరు కానీ

వారెవరయినా కానీ వారి మీద యాక్షన్ తీసుకోకుండా ప్రభుత్వం డిలే చేయడం ఎంతమాత్రం సరయిన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ నాడు పత్రికలో ఇరిగేషన్ ఎలక్ట్రిసిటీకి చాలా ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. మన రాష్ట్రం ఈ రోజు కూడా బేసికల్‌గా అగ్రికల్చరల్ స్టేట్. 75 శాతం డైరెక్టుగా ఇన్‌డైరెక్టుగా రైతులు ఇరిగేషన్ మీద ఆధారపడేవాళ్లున్నారు. ప్రాధాన్యం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ గవర్నరు గారి ప్రసంగంలో నా స్తే, మేజర్, మీడియం ఇరిగేషన్స్‌కు ఎంతడబ్బు కేటాయించారు. ఎప్పుడు పూర్తి చేస్తారనే మాట లేకపోవడంవల్ల కొంత నిరాశ కలిగించిందని చెప్పదలచుకొన్నాను. ప్రభుత్వ దృష్టికి ఒక విషయము తేదలచుకున్నాను. మన రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధిచెందిన ప్రాంతాలు వున్నాయి. ఇరిగేషన్‌లో బాగా సౌకర్యాలున్న ప్రాంతాలున్నాయి. సౌకర్యాలు లేని ప్రాంతాలు కూడా వున్నాయి. ఇరిగేషన్ వర్కుంటేజ్ యావరేజ్ 42 6 శాతం వున్నది. కొన్ని జిల్లాలలో 90 శాతమే కాకుండా ఇంకా ఎక్కువ ఇరిగేషన్ ఫెసిలిటీస్ వున్నాయి. కృష్ణాడిస్ట్రిక్టులోగాని ఇంకా కొన్ని డిస్ట్రిక్టులలో ఇరిగేషన్ ఫెసిలిటీస్ వున్నాయి. ఇది చాలా సంతోషమైన విషయమే. మనం ఇంత ముందుకు పోతున్నామంటే మనకు మనమే అభినందించుకోవలసిన విషయము. అదే విధంగా ఇరిగేషన్ ఫెసిలిటీలో 16 శాతం కంటే తగ్గిన జిల్లాలు అనంతపురం, మహబూబ్‌నగర్ మెదక్, రంగారెడ్డి జిల్లా, అదిలాబాద్ వున్నాయి. ఒకవైపు 90 శాతము, యింకొకవైపు 16 శాతము కాకుండా తగ్గిన జిల్లాలు కూడా కొన్ని ఉన్నాయి. వీటికొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంటుందని మనవిచేస్తున్నాను.

మనకున్న ముఖ్య నదులు రెండు. అవి గోదావరి, కృష్ణా నదులు. మన జాగ్రఫికల్ సిచుయేషన్‌ను బట్టి ఇతర రాష్ట్రాలనుంచి మనకు ఈ రెండు నదులు పారుతున్నాయి. ముఖ్యంగా కర్నాటక నుంచి వస్తున్నాయి. తుంగ కానీ, భద్ర కానీ, భీమా కానీ, మంజీరా కానీ కర్నాటక నుంచి మన రాష్ట్రానికి వస్తున్నాయి. ఆ కమీషన్, ఈ కమీషన్ అని ఏర్పాటుచేసి వారికి ఇన్ని టి.ఎం.సి.ల నీరు, ఆంధ్రకు ఇన్ని టి.ఎం.సి.ల నీరని అలాట చేయడం జరిగింది. నేను పర్సనల్‌గా మంజీరాకు, కర్నాటకకు పోయి చూసిరావడం జరిగింది. ఈ టి.ఎం.సి.ల నీరు మేజర్ మరియు మీడియమ్ వర్కే అని లెక్క పెడుతున్నారు కానీ, వేలాది లిఫ్ట్ ఇరిగేషన్, వందలాది మైనర్ ఇరిగేషన్ స్కీములు ఎవరికి తెలియకుండా, గుర్తు లేకుండా ఆంధ్ర రాష్ట్రానికి రావలసిన నీరు మేజర్, మీడియమ్ అని లెక్కపెట్టి కర్నాటక రాష్ట్రానికి ఎక్సెడ్‌గా పోతున్నది. ఈ విధంగా లెక్కలోకి రాకుండాపోతే మనకు ఎంత నీరు కావాలనో అంత లేకుండా పోతుంది. హై లెవల్ కానీ కర్నూల్ కుడ్డాపా కెనాల్ కానీ, రాజోలిబండ కానీ మంజీరా కానీ ఏ రిసోర్సెకు కట్టుబడి వుందో ఆ రిసోర్సె రాకుండా పోతున్నది నేను ముఖ్యమంత్రిగారికి పర్సనల్‌గా మనవిచేస్తున్నారు. మనకు అన్యాయం

జరుగుతోంది. ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేయాలి. ఎంత నీరు వాడుకుంటున్నారు. మైనర్ ఇరిగేషన్‌కు, లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఎంత నీరు పోతున్నది, ప్రైవేట్‌గా. కో ఆపరేటివ్‌గా ఎన్ని ఇరిగేషన్‌లు పోతున్నాయి, అలాగే రాజోలిబండకు ఎంత నష్టం అవుతుంది. కర్నూల్, ఆదోని, అనంతపురం నష్టపోతున్నవి. మనం ఒక లెక్క చేయాలి. మైనర్ ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ కలుపుకొని మనం కర్నాటకకు అలాట్ చేసిన నీరు ఎంత? ఎంత ఎక్కువ నీరు వాడుకుంటున్నారనే విషయం తేల్చవలసిన బాధ్యత మనపైన ఉంది. ముఖ్యమంత్రిగారు దయతలచి కమిటీ వేయాలని ఆలోచిస్తున్నామని అన్నారు. ఏ కమిటీనయినా వేయండి. ఎక్స్‌పర్టు కమిటీని వేస్తే ఇంకా మేలు కలుగుతుంది. అంతేగాకుండా వాళ్లు టి.ఎం.సి పర్సంటేజ్, క్యూసెక్స్ చూసి ఇస్తే వాళ్ళు ఇచ్చిన రిపోర్టుకు అతెంటిసిటీ వుంటుంది. మనం శాసన సభ్యులతో కమిటీ వేస్తే పొలిటికల్ రిపోర్టు అంటారు. ముఖ్యమంత్రిగారి దృష్టికి తేదలచుకొన్నది ఏమిటంటే కర్నాటక ముఖ్యమంత్రి గారితో మన ముఖ్యమంత్రిగారికి మంచి స్నేహ, సంబంధాలున్నాయి. ఈ స్నేహ సంబంధాలను పురస్కరించుకొని మన రాష్ట్రానికి అన్యాయం జరగకుండా న్యాయం జరిగేటట్లు కృషి చేయవలసిందని కోరుతున్నాను. ఇక రెండవ విషయమేమిటంటే మనం ఎంతచెప్పినా. ఎన్నిరిపోర్టులు ఇచ్చినా, ఎంత ప్రొటెస్ట్‌చేసినా ఏమిచేసినా కర్నాటకవాళ్లు కృష్ణానదిలోని నీరు ఆపుతారో, ఆపరో. వాళ్ళకు
11-30 a.m. కావలసిన ఎన్ని టి.ఎం.సిల నీరు వున్నాయో ఆ టి.ఎం.సిల నీరు వాడుకొంటారనేది రోజు, రోజుకు తెలియడం లేదు. మన రాష్ట్రానికి ఒక సొల్యూషన్ ఉన్నది. ఆ సొల్యూషన్ ఏమిటంటే గోదావరినీటిని కృష్ణాకు తరలించాలి. కె.ఎల్. రావుగారు నిపుణుల్ని కానని, ఎక్స్‌పర్టుని కానని, టెక్నిషియన్‌ని కానని చెప్పారు. పోలవరంలో సైట్ బాగాలేదని, అక్కడ బ్యారేజ్ వుండజాలదన్నారు. ఇచ్చంపల్లి దగ్గరనుంచి తీసుకొంటే నాగార్జున సాగర్ లెఫ్ట్ కానాల్‌కు కలిపితే దీనివలన సర్కార్ డిస్ట్రిక్టులో ఎక్కువ నీరు వాడుకొనేదానికి అవకాశమున్నది. మరి గవర్నర్ స్పీచ్‌లో ఇచ్చంపల్లి విషయం కానీ, గోదావరి నీరు కృష్ణాకు తరలించడం కానీ ఏ మాట లేనందువల్ల నిరుత్సాహంగా వున్నది. మన ఫ్యూచర్ డెవలప్‌మెంట్ ఆఫ్ ది స్టేట్ కృష్ణాపైన ఆధారపడి లేదు. కృష్ణాలో నీరు ఎగ్జాస్టు అయిపోయింది. నాగార్జునసాగర్ క్రింద, శ్రీశైలం క్రింద కె.సి.పి. కెనాల్ క్రింద వున్న గౌరవసభ్యులందరికీ బాగా తెలుసు. మనం దిన దినం ఎక్కువ సఫర్ అవుతున్నాము. దీనికి సొల్యూషన్ చూడాలి. మిత్రులు రాఘవరెడ్డిగారు ముఖ్యమంత్రికి ఎన్నోసార్లు చెబుతున్నారు. మా అపోజిషన్ వారందరి కో-ఆపరేషన్ తీసుకొని మాట్లాడమని, ఏదన్నా ఇలాంటి విషయాలుంటే మాట్లాడమని చెప్పారు. ప్రభుత్వం ఒక పార్టీతో వుంటే వుండవచ్చు. కానీ డెవలప్‌మెంట్స్‌లో మేమందరం సహకరిస్తామని మావైపునుంచి చెబుతున్నాము. కానీ వేరే అపోజిషన్ వారందరు చెబుతున్నారు. మరి అలాంటి సమయంలో ఈ ఇష్యూకు కొంత టాప్ ప్రైయారిటీ ఇచ్చి చేయాలి. గోదావరి నీరు రాకపోతే ఎన్ని వాగ్దానాలు చేసినా, ఎన్ని ప్రమాణాలు చేసినా, లాభం లేదు. మాకు నీరు ఇప్పుడు ఇస్తాము, అప్పుడు ఇస్తామని వాగ్దానాలు చేసుకొంటూపోతే

లాభం లేదని మనవిచేస్తున్నాను. ఇరిగేషన్‌లో ఇంకోవిషయం ప్రభుత్వదృష్టికి తేదలచుకున్నాను. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ విషయం ఇంతవరకు ఆల్ పార్టీ కమిటీలో (ఒక సారి కాదు, రెండు సార్లు) టన్నల్ ద్వారా చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది మరి ప్రభుత్వం దాని కొరకు కట్టుబడి వుంటుందాఅని నేను మనవిచేస్తున్నాను. నల్గొండ జిల్లాకు వెళ్లి చూస్తే అక్కడక్కడ కెనాల్స్ త్రవ్వుతున్నారు. సంతోషమే. కానీ మినిమమ్ కెనాల్ టన్నల్ లేనిది ప్రజలకు ఆశ చూపించడంలో లాభం లేదు. ప్రభుత్వం ఈ విషయంలో ఖచ్చితమైన నిర్ణయం తీసుకొని ఆ టన్నల్ ద్వారా నీరు ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఇండస్ట్రీస్ విషయానికి వచ్చినప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చాలా లైసెన్స్‌లు ఇచ్చింది, బాగానే వుంది. మన రాష్ట్రంలో కొన్ని ఇండస్ట్రీస్ ఎక్కువ రావాలి. మనకు మినరల్ రిసోర్‌సెస్; మ్యాన్ పవర్, కోల్, నీరు వుంది. ఇవన్నీ రావాలి. కానీ వచ్చిన ఇండస్ట్రీస్ నడుపవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. గవర్నర్ ప్రసంగంలో సర్‌సిల్క్ ఓపన్ చేస్తారనే విషయంవుంటుందని నేను ఆశించాను. ఫస్ట్ మే అని ప్రభుత్వం వారు చెబుతున్నారు. మరి గౌరవ సభ్యులు ప్రతిపక్ష నాయకులు, లేబర్ మినిష్టర్‌గారు, మేమందరం సర్‌సిల్క్ ఫ్యాక్టరీ చూచాము. మంత్రిగారు మాతోపాటే వున్నారు. ప్రతి సెక్షన్ నుంచి అనగా తెలుగుదేశం వారు, సి.పి.ఐ; బి.జె.పి., కాంగ్రెస్ వారందరితో కలిసి మాట్లాడితే, మరి మేనేజ్‌మెంట్ వాళ్ళతో, స్టాఫ్‌తోను మాట్లాడితే వారు చెప్పినదేమంటే ఈ ఫ్యాక్టరీకి కావలసినంత డిమాండ్ వున్నది. మార్కెట్ వుంది. ఫ్యాక్టరీ సక్సెస్‌ఫుల్‌గా నడుస్తుంది. వారు అల్ కోల్ అలాట్ కావాలని కోరారు. 11-35 a.m
మరి గవర్నమెంట్ తీసుకొన్న తరువాత దానిని నడిపించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. ఆఫీసర్సుతో మాట్లాడినప్పుడు యీ ఫ్యాక్టరీ సక్సెస్‌ఫుల్‌గా నడుస్తుందని, నడిపించాలని ఉద్దేశం చెబితే, మేము ప్రభుత్వానికి ఒక రిపోర్టు కూడా యివ్వడం జరిగింది, ఆల్ పార్టీ లీడర్సు అందరం కలిసి. దానిపై, ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి రిప్లయిగాని, నిర్ణయంగాని రానట్లుగా వుంది. ముఖ్యమంత్రిగారు, బహుశా వారి రిప్లయ్‌లో దానిని ఓపెన్ చేస్తామని చెబుతారని నేను ఆశిస్తున్నాను.

తరువాత, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ చాల సిక్‌గా వున్నాయి. ఈమధ్య నేనొక సెమినార్‌లో పాల్గొనే అవకాశం కలిగింది. ఇన్ని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఎందుకని సిక్‌గా వున్నాయి? న్యాయంగా మీరు ఆర్.టి.సి. నిగాని, ఎలక్ట్రిసిటీ బోర్డు, ఇతర కార్పొరేషన్సును కంపెల్ చేయవలసి వుంది. ఈ రాష్ట్రంలో మాన్యుఫాక్చర్ అయిన పార్ట్సును మాత్రమే వీరు కొనాలి. ఇక్కడ దొరికే వస్తువులకొరకు బయటకు పోవడానికి వీల్లేదు-అని గవర్నమెంటు కార్పొరేషన్సు అన్నింటికి ఆర్డర్ యివ్వాలి. దానివలన, యీ ఇండస్ట్రీస్ డెవలప్ కావడమేగాక, సేల్సుటాక్సు, ఎంప్లాయిమెంటు అటువంటి పొటెన్షియాలిటీస్ మనకి ఉపయోగపడతాయి. అందువలన, మనం ఆ విధంగా

వారిని కోరడంలో న్యాయం ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. తరువాత, నిజామాబాదు, కరీంనగర్, అదిలాబాదు, వరంగల్లు మొదలయిన జిల్లాలలో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ బీడి మాన్యుఫాక్చరింగ్ వుంది అక్కడ అయిదులక్షలమంది బీడీ వర్కర్సు స్ట్రయిక్‌పై వున్నారు గతంలో బీడీ వర్కర్సు, మేనేజ్‌మెంటు యిద్దరూ కలిసి ఒక ఎగ్రిమెంటుకు వచ్చి, యింతే వేజెస యివ్వాలని ప్రభుత్వానికి జి.ఓ. యిష్యూ చెయ్యమని పంపిస్తె ప్రభుత్వం జి.ఓ. ఇష్యూ చెయ్యడానికి 18 నెలను తీసుకుంది. ముఖ్యమంత్రిగారు దానిని వెరిఫై చెయ్యవచ్చు. ఈ 18 నెలల్లో వారికి ఎంతో నష్టం జరిగింది. ప్రభుత్వం యిష్యూ చేసిన జి.ఓ.లో ఆదివారం కూడా వారికి వేజెస్ యివ్వాలని స్పెసిఫిక్‌గా మెన్షన్ చెయ్యడం జరిగింది. కాని అక్కడ వారు యివ్వడం లేదు. ఆ విధంగా చూస్తే బీడీ వర్కర్సుకు అక్కడ మేనేజమెంటు 80 కోట్ల రూ. లు యివ్వవలసి వుంది. గవర్నమెంటు జి.ఓ. యిష్యూ చెయ్యడం యింప్లిమెంటేషన్ కొరకేనని నేను అనుకుంటున్నాను. ఆ విధంగా ఇంప్లిమెంట్ చేసినప్పుడే జి.ఓ. కు గౌరవం వుంటుంది. 36 రోజుల నుంచి వారు స్ట్రయిక్ చేస్తుంటే—వారి కోర్కెలు ఏమిటి ? అనేది గమనించాలి ఇదే మానేజిమెంటుకు ప్రక్కన మహారాష్ట్రలో ఫ్యాక్టరీస్ వున్నాయి అక్కడ 11 రూ. యిస్తున్నారు. మనరాష్ట్రంలో 9రూ లు 9-50 రూ లు యిస్తున్నారు. పట్టణాలలో 9-50 రూ.లు గ్రామాలలో 9 రూ.లు చొప్పున యిస్తున్నారు. ఈ తేడా ఎందుకు వుండాలి ? ఒకటే మేనేజిమెంటు మహారాష్ట్రలో యిస్తున్న రేటు యిక్కడ కూడా యివ్వడానికి వారికి వున్న అడ్డంకి ఏమిటి ? ప్రభుత్వం బాధపడుతున్న యీ ఐదులక్షల కార్మికుల సమస్యను సాల్వ్ చెయ్యవలసిన అవసరం వుంది. కమిషనర్, డిస్ట్రిక్టు, గౌ. మంత్రిగారి లెవెల్స్‌లో మీటింగ్సు జరిపి, మహారాష్ట్రలో యిస్తున్న విధంగా యిక్కడ కూడ యివ్వాలని వారిని ఒప్పించకపోతే, ఇంతకంటే అసమర్థతకు మరొక తార్కాణం వుండదని నేను మనవిచేస్తున్నాను.

ఇంక, షుగర్ ఫ్యాక్టరీస్ విషయం. అప్పుడప్పుడు యీ విషయమై పత్రికలలో కొన్ని స్టేట్‌మెంట్స్ వెలువడ్డాయి ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు. మంత్రిగారు యీ మధ్య మహారాష్ట్ర, వేరే రాష్ట్రాలకుపోయి చూసి వచ్చారు. నేను శాసనసభ్యుణ్ణె కాదు, చెరకు పండించే రైతును కూడ. తరతరాలనుంచి మేము చెరకు పండిస్తున్నాము ఒకప్పుడు బెల్లం చేసేది, యిప్పుడు చక్కెర చేస్తున్నాం. ఈ ఇండస్ట్రీవలన రైతుకు రాష్ట్రానికి బెనిఫిట్ చేయాలని ఒక కమిటీ వేశారు. అందులో కృష్ణా జిల్లా ఎం. పి. శోభనాద్రీశ్వర రావు, ఎం. నారాయణరెడ్డి వున్నారు. చెరకు విషయం బాగా తెలిసిన వారు. ఈ పార్టీ, ఆ పార్టీ అని నేను వాదించడం లేదు. కమిషనర్ చైర్మన్‌గారు కమిటీ వేశారు. ఆ కమిటీ యు.పి; మహారాష్ట్ర, తమిళనాడు మొదలయిన రాష్ట్రాలు తిరిగివచ్చి ఒక నివేదిక సమర్పించింది ఆ నివేదికలో మహారాష్ట్ర సిస్టం యిక్కడ ఏడాప్టు చేస్తేనే మన రైతులు, ప్రభుత్వం లాభపడడం జరుగుతుందని చెప్పడం జరిగింది. మంత్రిగారు స్పీకర్ గారు చాలా ఇంటరెస్టు తీసుకున్నారు. మంత్రిగారు అయిదారు వందల

మంది రైతులను మహారాష్ట్రలో చూడడానికి పంపించారు. స్పీకర్ గారు కూడ,
వారి కర్తవ్యం, బాధ్యత లేకపోయినప్పటికి యీ రాష్ట్రం బాగుపడాలనే దృష్టితో
ఇక్కడ ఒక సెమినార్ ఏర్పాటు చేసి భారతదేశంలోనున్న ఎక్స్‌పర్ట్స్‌ను
పిలిపించారు. వారందరూ కలిసి మహారాష్ట్ర సిస్టం బావుందని చెప్పారు.
ప్రభుత్వానికి నివేదిక కూడా సమర్పించారు. మంత్రిగారు వారి స్టేట్ మెంట్‌లో—
మహారాష్ట్రలో వారు 300 రు.లు యివ్వగలుగుతున్నారు. ఎందుకంటే, అక్కడ
పర్సెంటేజ్ ఆఫ్ రికవరి ఎక్కువ, 12 పర్సెంట్ వుంది అందువలన వారు
యివ్వగలుగుతున్నారు, మన వద్ద రికవరి పర్సెంటేజ్ తక్కువ వుంది, అది
పెంచాలి, ఎఫిసియెన్సి పెంచాలి అంటున్నారు. మహారాష్ట్ర పద్ధతిని పంజాబువారు
కూడ ఎడాప్టు చేశారు. 8 పర్సెంటేజి వచ్చేది 11 పర్సెంట్ రికవరి వచ్చింది.
మంత్రిగారిని ఎవరో మిస్ గైడ్ చేశారు. మన బోర్డర్ నుండి 12 కి.మీ. దూరంలో,
కర్ణాటకలో షుగర్ ఫ్యాక్టరి వుంది. 270 రు.లు టన్నుకు యిచ్చి ట్రాన్స్‌పోర్టేషన్
వారే చేస్తున్నారు. మహారాష్ట్రవారు హార్వెస్ట్, ట్రాన్స్‌పోర్టేషన్ చూసి;
రూ. 270 యిస్తున్నారు. అది హైదరాబాద్ సిటీ నుంచి 160 కి.మీ. దూరంలో
వుంది. మంత్రిగారు ఒకసారి వెళ్ళి చూసి వస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.
వారి స్టేట్ మెంట్ చదివినప్పుడు నాకు బాధ కలిగింది. ఆయన చాలా
రెస్పాన్సిబుల్ మినిస్టర్. కాని, స్టేట్ మెంట్ మాత్రం హోలి ఇర్రెస్పాన్సిబుల్‌గా
వుంది. వారిని ఎవరో మిస్ గైడ్ చేశారు. మన రైతులకు, ఇండస్ట్రీ లాభపడాలంటే
ఏ పద్ధతి అవలంబించాలి? అనేది ఆలోచించాలి. రైతులకు పూరికే దానం చెయ్యడం
లేదు. ఒక ఎకరంలో చెరుకు పండించి, రైతు ఫ్యాక్టరీలకు సప్లయ్ చేస్తున్నాడు.
ప్రభుత్వానికి 50 వేల రూ.ల ఇన్‌కం, మొలాసిస్ ద్వారా ఇన్ డైరెక్టుగా
వస్తున్నది ఈరోజు మనకు ఆల్కహాల్ అవసరం చాలా వుంది సర్ సిల్క్‌కు,
ఐ. డి.పి. యల్ లకు అలాట్ చెయ్యడం లేదు. వారు యీ మధ్య బయట కొంటు
న్నామని చెబుతున్నారు. దానివలన, మందుల ధర పెంచుతున్నామని అంటున్నారు.
ఆల్కహాలు అవసరం చాలా వుంది. క్రషింగ్ ఎక్కువగా జరిగితే ఇది లాభ 11-45 a.m.
పడుతుంది. క్రషింగ్ ఎక్కువగా జరగాలంటే రెమ్యూనరేటివ్ ప్రైస్ యివ్వాలి.
రికవరీ ఎక్కువ రావాలంటే హార్వెస్టు, క్రషింగ్ పిరియడ్ తగ్గించి తొందరగా
క్రషింగ్‌కు ఏర్పాటు చేయాలి. ఒకప్పుడు మహారాష్ట్రలో ఈ పెర్సంటేజి ఆఫ్
రికవరీ లేదు. ఈ పద్ధతిని అడాప్టు చేసిన తరువాత రికవరీ పెరిగింది.
ముఖ్యమంత్రిగారికి యిష్టమున్నా, మంత్రిగారికి యిష్టమున్నా ప్రభుత్వోద్యోగులు
దీనిని కానివ్వరు. అడ్డంకులు పెడతారని నా అభిప్రాయం. ఈ బాధ్యత
అంతా మా కెందుకు, లారీలు మేనేజ్ చేయాలి. ఇంకోటి చేయాలి. 10 గంటల
నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్వీస్ చేయడానికి బదులు 24 గంటలు
సర్వీస్ చేయవలసి వుంటుంది అని ఉద్యోగులు కానివ్వరు. ఎక్కువ సర్వీస్
చేసినందుకు ఎక్కువ జీతాలు, బోనస్ యివ్వండని మనవి చేస్తున్నాను. ఎక్కువ
లాభము వస్తే ఈ విధంగా యిస్తామని చెప్పాలి. కాంపిటీటివ్ స్పిరిట్ లేకుండా

ఏ పరిశ్రమను నడపాలన్నా కష్టమైన విషయం. వ్యవసాయదారులకు యివ్వవలసినది దానధర్మాలు కాదు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలి. వ్యవసాయోత్పత్తులకు ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రిజర్వేషన్, ఎక్స్‌పోర్టు అన్నిటిని లింక్ చేస్తే తప్ప నిజమైన ధర రాదు. స్కాండినేవియన్ దేశాలనుంచి ఇటలీ వరకు మొత్తం సర్వే చేసి కనుక్కొంటే గులాబీలకు తప్ప వెజిటబుల్స్ ధర 50 రూపాయలకు తక్కువ లేదు. వెజిటబుల్స్ కాని, పూలు కాని విపరీతమైన ధర వుంది. యూరోపియన్ మార్కెట్‌లో గార్లిక్ రూ. 90 లు అమ్ముతోంది ఉల్లిగడ్డ రూ. 50 లు అమ్ముతోంది. ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టి, ప్యాకింగ్ సిస్టమ్ డెవలప్ చేయాలి. ఎ.పి.ఐ.డి.సి. కాని, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కాని ఈ మధ్య జాయింట్ వెంచర్స్ తగ్గించడం జరిగింది. యూనిట్స్ నంబరు పెంచుతున్నాం. ఆగ్రో బేస్డు ఇండస్ట్రీస్‌కి ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం వుంది. బేగంపేట నుంచి కార్గో ఫ్లయిట్ పోతున్నాయి. దీనిని సద్వినియోగం చేసుకొనడానికి ముఖ్యమంత్రిగారు పెర్సనల్ ఇంట్రెస్టు తీసుకొని చేయాలి. నేను పరిశ్రమల మంత్రిగా వున్నపుడు ఒక పని చేశాను. అప్పుడున్న చీఫ్ సెక్రటరీగారు, ఇండస్ట్రీస్ సెక్రటరీ ప్రతాపరెడ్డిగారు, పి. ఎల్. సంజీవరెడ్డి గారిని తీసుకొని ఢిల్లీ వెళ్ళాను. అరబ్ దేశాల అంబాసిడర్స్‌తో మాట్లాడాను. జహీర్ అహమ్మద్, అలీ అవార్ జంగ్ లను పిలిపించి ఈ అప్పు మీరు తెస్తే వాటిని వచ్చే ప్రభుత్వాలు తీరుస్తాయి అని చెప్పాను. మన ఎకనామిక్ పొజిషన్ బాగుపడుతుందనే అభిప్రాయంతో అరబ్ దేశాల అంబాసిడర్స్‌తో మాట్లాడితే 1000 కోట్లు కావాలన్నా యిస్తాను, ఏ బ్యాంక్‌లో డిపాజిట్ చేయుమంటే అక్కడ చేస్తాను, మీరు డబ్బు రూపములో తిరిగి యివ్వవలసిన అవసరం లేదు. ఫ్రెష్ వెజిటబుల్స్, సీజనల్ ఫ్రూట్స్ పంపండి, గ్రుడ్లు, కోళ్లు, షుగర్, సిమెంటు, మంచి రైస్ పంపించి బాకీ తీర్చవచ్చునని కువాయిట్ అంబాసిడర్ అన్నారు. కంపెనీలు వున్నాయి. బ్యాంకులున్నాయి. కార్పొరేషన్స్ వున్నాయి. వారికి ఏర్పాటు చేయండి. అని అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం రూ. 1000 కోట్లు తెచ్చుకున్నారు. గుజరాత్ వారు తెచ్చుకున్నారు. నేను బొంబాయి వెళ్ళి మహారాష్ట్ర ప్లానింగ్, ఫైనాన్స్ సెక్రటరీతో మాట్లాడి వారిని 3 రోజులు కలవు పెట్టి హైదరాబాదు రావాలంటే యిక్కడకు వచ్చారు. ఆయన హైదరాబాదీ. ఆయన తండ్రి చీఫ్ జస్టిస్‌గా వుండిరి. చీఫ్ సెక్రటరీ గారిని పిలిచి స్కీమును తయారుచేశాం. అరబిక్ లోకి ట్రాన్స్‌లేట్ చేయడం జరిగింది. అటువంటి స్కీములను ఉపయోగించుకోవాలి. ఎంప్లాయిమెంటు పొటెన్షియల్ పెరుగుతుంది. ఎక్కువ కాంట్రాక్ట్సు పెట్టుకోవాలి. ప్లాన్‌లోకి రాకుండా అక్కడున్న కార్పొరేషన్స్, ఇక్కడున్న కార్పొరేషన్స్ వారు కలిసి చేస్తే రైతులకు మేలు కలుగుతుంది. ఏదో రూ. 10 లు విడిచిపెడదామని దానధర్మాలు చేసే విషయం కాదు. ఇప్పుడు వచ్చే దానికి రెండింతలు లాభము వస్తుంది. రైతుల ఆర్థిక పరిస్థితి బాగు పడుతుంది. అప్పుడు వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతారు. ఎలక్ట్రిసిటీ విషయం. పేపరులో చదివాను. ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్ తాతారావుగారు చెప్పారు. కొన్ని సంవత్సరముల

నుంచి క్రొత్త స్కీములను తీసుకోవడం లేదు. ఈ రోజు మన రాష్ట్రం సర్‌ప్లస్, సంతృప్తికరంగా వున్నా కొద్ది రోజులలో డెఫిసిట్ అయ్యే అవకాశముందని వారు చెప్పారు. ఇప్పుడు సంతృప్తికరంగా వుందనే విషయం కాకుండా మన డిమాండ్ పెరుగుతోంది. చాలా గ్రామాలకు విద్యుత్ యిస్తున్నాం. గ్రామాలలో కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదు సబ్ స్టేషన్స్ అడ్వైజరీ కమిటీలను శాసన సభ్యులు ప్రిసైడ్ చేయాలన్నారు. 10 శాతం అవసరాలను కూడా మీట్ అయ్యే పరిస్థితి లేదని నా అనుభవము ఎన్నో దరఖాస్తులు వస్తాయి. మీటర్స్ తెచ్చుకొన్నాం, వైర్ వేసుకొన్నాము, కరెంటు ఇవ్వలేదు అంటారు. పోల్స్ వేసి 2 సంవత్సరాలైనా కరెంటు యివ్వలేదంటారు. బ్యాంక్‌కి ఇన్‌స్టాల్‌మెంట్స్ కడుతున్నామంటారు. కేంద్రమునుంచి వచ్చే ఫండ్స్ కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత ఖర్చు పెట్టాలి. 50 శాతము డిమాండ్‌ని అయినా మీట్ చేయాలని మనవి చేస్తున్నాను. అన్నిటికంటె 11-55 a.m.
ముఖ్యమైనది డ్రింకింగ్ వాటర్ సమస్య. మన దురదృష్టం అనుకోవాలి, మన రాష్ట్రంలో ఒక పార్టులో ఫ్లడ్స్‌లో నష్టపడితే, మరో పార్టులో వర్షాలు లేక నష్టపడడం జరుగుతున్నది. పంటల నష్టం అలా వుంచండి. ఈ రోజు త్రాగటానికి మంచినీటి కోసం రెండుమూడు కిలోమీటర్ల దూరం వెళ్ళవలసి వస్తున్నది మెదక్ జిల్లాలో నారాయణఖేడ్ తాలూకాలోని 20 గ్రామాలకు గత రెండు నెలలనుండి లారీలద్వారా సప్లయి చేయబడుతున్నది. అలా మహబూబ్ నగర్, అనంతపురం జిల్లాలలో ఎన్ని గ్రామాలకు సప్లయి చేయబడుతున్నదో చెప్పలేము. ఇప్పుడే పరిస్థితి ఇలా వుంటే ఇక ఏప్రిల్, మే నెలలలో పరిస్థితిని ఎలా ఎదుర్కొంటామో సుదీర్ఘంగా ఆలోచించవలసి వుంది. ఏ కార్యక్రమం అమలు చేయాలన్నా డబ్బు కావాలి. ప్రభుత్వ రిసోర్సెస్ లిమిటెడ్ అంటారు. లిమిటెడ్ సోర్సెస్‌తో అన్‌లిమిటెడ్ డిమాండ్స్ మీట్ కావాలంటే బయట నుండి ఎయిడ్ తెచ్చుకోవాలి. తమిళనాడు, యు. పి రాష్ట్రాలలో వరల్డు బ్యాంకు వారు వాటర్ బోర్డులు ఏర్పాటుచేశారు. నేను పర్సనల్‌గా వెళ్ళి చూడ లేదు కనుక అవి ఎలా నడుస్తున్నాయో చెప్పలేను కాని నేను వరల్డు బ్యాంకు వారితో మాట్లాడినప్పుడు మీరు వాటర్ బోర్డు నిర్మాణం చేస్తే మేము డబ్బు ఇస్తామని వారు చెప్పారు. రూరల్ ఏరియాలో అది ఎకనమిక్‌గా వుంటుందో లేదో నేను చెప్పలేను గాని టౌన్స్‌లో ఎకనమిక్‌గా వుంటుంది. కనుక ఈ ప్రభుత్వం వాటర్ బోర్డు కాన్‌స్టిట్యూట్ చేసి వరల్డు బ్యాంకు నుండి డబ్బు తీసుకుని ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం వుంది. నేను గత 40 సంవత్సరాల నుండి హైదరాబాదులో వుంటున్నాను. ఎప్పుడూ త్రాగునీటికి ఇంత ఇబ్బంది పడటం నేను చూడలేదు. ఇప్పుడే రోజు విడిచి రోజు నీరు ఇస్తున్నారు. ఇక ఏప్రిల్, మే నెలల్లో నాలుగు రోజులకు ఒకసారి ఇస్తారేమో తెలియదు. ఈ సమస్యను ఎలా ఎదుర్కోవాలో ఆలోచించాలి. నేను ఒకటిన్నర సంవత్సరాల నుండి చెబుతున్నాను, శ్రీనివాసరావు కమిటీ రిపోర్టు ఇంప్లిమెంట్ చేయండి అని. అటువంటి కమిటీయే లేదు, రిపోర్టు లేదు అని అప్పటి మంత్రి ఇదే శాసనసభలో చెప్పడం జరిగింది. నేను ఆ మరునాడే ఆ రిపోర్టు తెప్పించి

చూపడం జరిగింది. ఆ రిపోర్టులో సింగూరు నుండి నీరు హైదరాబాదుకు ఇస్తామని చెప్పడం జరిగింది. మన బోర్డర్ కు వచ్చేంతవరకూ నేను ప్రయాణం చేసి చూశాను. కర్నాటకవారు లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకున్నారు. కర్నాటక వారు, మహారాష్ట్రవారు అనేకచోట్ల ప్రాజెక్టులు కట్టుకున్నారు. పర్మిషన్ వుందో లేదో కాని డబ్బు వుంది కదా అని కట్టుకున్నారు. హైదరాబాదులో మంచి నీటి సమస్యకు సింగూరు పర్మనెంటు సొల్యూషన్ కాదు. హైదరాబాదుకు వాటర్ సప్లయికి సింగూరు మీద ఆధారపడితే రాబోయే కాలంలో ఇంతకంటే ఎక్కువ ఇబ్బంది పడతాము. ముఖ్యమంత్రిగారు ఇదివరలో నేను సోర్స్ ఎనౌన్స్ చేస్తాను అని చెప్పారు. ఇంతవరకూ వారు ఎనౌన్స్ చేయలేదు. శ్రీనివాసరావుగారు శ్రీశైలం నుండి అయితే ఎకనమిక్ గా వుంటుంది, పైప్ లైన్ వేస్తే 91 కోట్ల రూపాయలతో హైదరాబాద్ సిటీకి నీరు వస్తుంది అని చెప్పారు. గోదావరి నుండి భద్రాచలం నుండి అయితే 120 కోట్లు అవుతుంది. ఏదైనా తొందరగా వచ్చేట్లు చూడాలి గాని ఏవో కలలు కంటే ప్రయోజనం లేదు. కనుక హైదరాబాదులో మంచి నీటి సమస్యను తీర్చడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి.

ఇక, కోపరేటివ్ లోన్స్ విషయంలో ఇంటరెస్ట్ వేవ్ చేస్తామని గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు. దాని ఫలితాలు వస్తే తప్పక అభినందిస్తాను. ఒక ప్రక్క ఫ్లడ్స్, మరో ప్రక్క డ్రౌట్స్ తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. జూన్ లోపల కడితే అంటే ఏ జిల్లాలో రైతు కష్టే పరిస్థితిలో వున్నాడని అడుగుతున్నాను. గవర్నమెంటు 90 కోట్లు కేటాయించింది. షెడ్యూల్డు బ్యాంక్స్, నాన్ షెడ్యూల్డు బ్యాంక్స్ ఇచ్చిన అప్పులు వున్నాయి. ప్రభుత్వం కలుగజేస్తున్న సౌకర్యం ఆ అప్పులకు కూడా ఎక్స్ టెండ్ చేసే బాగుంటుంది, అలా చేయకపోతే కేవలం ఎనౌన్స్ మెంటుకు తప్ప మరే ఉపయోగం వుండదని మనవి చేస్తున్నాను.

12-00 noon ఇక, ఎడ్యుకేషన్ లో ఒక విషయం మనవి చేయాలి. మనం బాగానే కాలేజీలు పెడుతున్నాము. బ్యాక్ వర్డు ఏరియాలో డిగ్రీ కాలేజీ పెట్టాలంటే 5 లక్షలు కట్టాలి. ఆర్థికంగా వెనుకబడివుండి, 50 వేల జనాభా వున్నా 5 లక్షలు కట్టకపోతే కాలేజీ ఇవ్వరు. ఒకచోట కాలేజీ వున్నప్పటికీ వారు 5 లక్షలు కడితే అక్కడ మరొకటి ఇస్తారు. ఏదైనా ఒక యార్డుస్టిక్ ఏర్పాటు చేయవలసి వుంది. ఇక, టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయానికి వస్తే మహారాష్ట్రలో, కర్నాటకలో ప్రతి తాలూకాలో ఒక ఇంజనీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీ పెడుతున్నారు. మహారాష్ట్రలో అయిదు ఎగ్రికల్చరల్ యూనివర్శిటీలు వున్నాయి. మన దగ్గర బి.ఎ., బికాం. చదివిన వారు బేకార్ గా దిరి పనికిరాకుండా తిరుగుతున్నారు. నేను కర్నాటకలో కొన్ని ప్రాంతాలకు వెళ్ళాను. అక్కడ 60, 70 పర్సెంటు మంది ఆంధ్రులు వున్నారు. నన్ను చూడగానే నమస్కారం సార్ అన్నారు. మన డబ్బుతో అక్కడివారు కాలేజీలు అభివృద్ధి చేసుకుంటున్నారు. మన డబ్బుతో వారు బిల్డింగులు కట్టుకుంటున్నారు.

మన డబ్బుతో వారు స్టాఫ్ జీతాలు చెల్లిస్తున్నారు. మన జిల్లాల
నుండి ఆ ప్రాంతాలకు వెళ్ళి చదువుకుంటున్న వారు వున్నారు. ఇది మన
రాష్ట్రానికి నష్టం కాదా అని అడుగుతున్నాను. మెడికల్ కాలేజిలో
సీటుకు రెండు మూడు లక్షలు తీసుకుంటున్నారు. ఇంజనీరింగ్ కాలేజిలో
అయితే ముప్పయి నలభయి వేల రూపాయలు తీసుకుంటున్నారు. దీనిపై
ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.
కరువు గురించి, వరదల గురించి మాట్లాడిన ప్పుడల్లా కేంద్రాన్ని డబ్బు అడిగితే
ఇవ్వడం లేదని అంటున్నారు. మమ్మల్ని మీలో కలుపుకోండి, సంప్రదించండి
అని మేము అనేకసార్లు చెబుతున్నాము. ప్రధాన మంత్రి వచ్చినప్పుడు మీకు
ఇంత ఇస్తామని చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారు సంతోషం, థాంక్స్ అని 12-05 p.m.
చెప్పడం జరిగింది. అది చూచి మేము సరిపోతుందని చెప్పడం జరిగింది.
తరువాత తక్కువ యిచ్చారు మేము అడిగింది యింత అని స్టేట్ మెంటు వస్తే
మేము ఏమి చెప్పే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం కేవలం పోస్టాఫీసు కాకూడదు.
వారు డబ్బు యిస్తే చేస్తాము లేకపోతే లేదు అనే పద్ధతి గాకుండా బాధ్యతతో
నిర్వహించాలని మనవి చేస్తున్నాను. మనము ఆలోచనతోనో, ఆలోచన
లేకుండానో లేకపోతే కావాలనో ప్రతి స్కీముకు తెలుగు అనే పదము వాడుతు
న్నాము. గవర్నరు స్పీచ్‌లో చూస్తే తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రము
అని వుంది. దాని నుండి రాష్ట్రానికి లాభము జరిగితే సంతోషమే. కాని ప్రతి
దానికి తెలుగు అన్నంత మాత్రాన మన రాష్ట్రానికి లాభం జరుగుతుందనే
విశ్వాసం నాకు లేదు. నేను గవర్నరు స్పీచ్‌లో వున్న దానికి కోట్ చేస్తున్నాను.
ఈ విధంగా హాస్యాస్పదంగా ప్రజల ముందు గాని వేరే రాష్ట్రాల ముందు గాని
వుండకూడదు. మన రాష్ట్రములో తెలుగు వారే గాకుండా ఉర్దూ, కన్నడ,
తమిళ భాషలు మాట్లాడే వారు వున్నారు. అందరు వున్నారు. ఆంధ్ర
రాష్ట్రం అని పెట్టుకోవచ్చు. యింకేమైనా పెట్టుకోవచ్చు. దీని విషయములో
ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఒక మాట ప్రభుత్వ దృష్టికి
తెచ్చేదేమంటే, ముఖ్యంగా మన రాష్ట్ర రిసోర్సెస్‌ను పెంచుకోవాలి. తరువాత
కేంద్రము మీద ప్లానింగు కమీషను మీద నేరాలు పెట్టాలి. మన రిసోర్సెస్‌ను
పెంచుకోకుండా ప్లానింగు కమీషను అన్యాయం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం
అన్యాయం చేస్తున్నదని చెప్పకూడదు. కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసినప్పుడు
గత మూడు సంవత్సరాల నుండి యిక్కడ కూర్చున్న మా అపోజిషను లీడర్సును
కాన్ఫిడెన్సులోకి తీసుకుని మమ్మలను చెప్పమంటే చెప్పడం జరిగేది. ఏమైనా
రాష్ట్ర గవర్నరు స్పీచ్ చాలా అందంగా వున్నప్పటికీ ప్రాక్టికల్‌గా అది
రివర్స్‌లో వుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, గవర్నరు ప్రసంగంలో ప్రభుత్వం
ప్రజలకొరకు అనుసరిస్తున్న సంక్షేమచర్యల గురించి ఎక్కువగా చెప్పారు. ఇప్పటికి
యింకా చాలా అట్టడుగున వున్నటువంటి ప్రజల సమస్యల గురించి చెప్పినట్లుగా
కనబడదు. ఇంతకుముందు మాట్లాడిన మిత్రులు చెప్పినట్లుగాని ప్రభుత్వం
గవర్నరు ప్రసంగం ద్వారా చెప్పినట్లుగాని తీవ్రమైనటువంటి కరువు పరుపగా

నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్రాన్ని వెంటాడుతూ వుంది. అలాగే వరదలు వుంటున్నవి. ప్రకృతి వైపరీత్యాలు మన పైననే పడుతున్నాయని ప్రభుత్వ పక్షాన చెప్పడం జరిగింది, బాగారెడ్డిగారు కూడ చెప్పారు. అయితే మనకు వరదలు వచ్చాయని 1200 కోట్ల రూపాయలు కావాలని కేంద్రాన్ని అడిగితే 136 కోట్లు యిచ్చారు పిల్లికి బిచ్చం వేసినట్లుగా. రాష్ట్రం యిబ్బందులను దూరం చేసే పరిస్థితి లేనప్పుడు కరువు మీద మనం పంపించే నివేదికలు ఎట్లా వుంటున్నవో చూడండి. గత సంవత్సరము రబీలో నివేదికను ఆలస్యంగా పంపించాము. సెంట్రల్ టీమ్ జూలైలో వచ్చింది రబీ కార్యక్రమం చూడడానికి. ఈ సంవత్సరము ఖరీఫ్‌కు సంబంధించి కూడా నవంబరులో పంపించాము. న్యాయంగా ఆగస్టు వెళ్ళడముతోనే కరువు వుంటా కాలం అయింటా అనేది అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఆగస్టు నెల అయిపోగానే పరిస్థితులు సక్రమంగా లేవని సెప్టెంబరు చూసి రిపోర్టు పంపించవలసి వుంటుంది. అక్టోబరులో కేంద్ర టీం రావడం సహాయము చేయడము జరుగుతుంది. అప్పుడు ఖరీఫ్ కరువుకు వుపయోగపడుతుంది. మనము నవంబరులో రిపోర్టు పంపిస్తే డిశంబరులో సెంట్రల్ టీం వచ్చి యీ నాటికి రిపోర్టు పెట్ట లేదు. కరువు గురించి యిందాక తీర్మానం మూవ్ చేసిన మిత్రుడు ఒక మాట చెప్పారు. కరువును అంచనా వేసే పద్ధతిని, కేంద్రము అనుసరిస్తున్న విధానాన్ని మార్చాలి అన్నారు. వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం యీ కరువు, వరదలను చూడడం లేదు. కరువు వల్ల యింత నష్టం అయిందని ఒక విధానం పెట్టుకొని చూడడంలేదు. చట్టపరంగా లోపం వుంది. దానిని మార్పించడానికి ప్రయత్నం చేయాలి. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం కూడ దాని పద్ధతులను మార్చుకోవలసిన అవసరం వుంది. మండల స్థాయిలోనే గాకుండా గ్రామాల వారీగా ఎట్లా నష్టం జరిగిందనేది తెలుసుకోవాలి. ఇప్పటికీ వెనుకటి బ్రిటిష్‌వారు నిర్ణయించిన ఫామిన్ కోడ్ ఆధారంగా చేయడం ఏ మాత్రం బాగాలేదని మనవి చేస్తున్నాను. అసలు ఆకలి చావులు వస్తున్నప్పటికీ గుర్తించని పరిస్థితి అధికారులలో వుంది. వేలాది పశువులు కబేళాలకు పోతున్నా గుర్తించని పరిస్థితి వుంది. వరుసగా గత నాలుగు సంవత్సరాల నుండి కరువు పరిస్థితి వుండి రైతులు వేసుకున్న పంట పోయింది. ఈ సంవత్సరం కరువు వచ్చింది. 14, 16 జిల్లాల్లో కరువు వచ్చింది అంటున్నారు. రాయలసీమ, మహబూబ్‌నగర్, నల్గొండ, నెల్లూరు, కరీంనగరం, యిట్లా అన్ని జిల్లాల్లో కరువు పరిస్థితులు ఏర్పడినవి. అయితే ఆ కరువు పరిస్థితులను మదింపు చేయడానికి కొలబద్ద లేకుండా పోయింది. 150 అడుగులు పోయినా మంచి నీరు లేని ప్రాంతం ఒకటి వుంటే, మరొక ప్రాంతంలో 30 అడుగులు పోతేనే నీరు దొరికే పరిస్థితి వుంటే, దానిని దీనిని సమానముగా చూసే పరిస్థితి ప్రభుత్వానికి ఏ మాత్రము సవ్యంగా లేదని మనవి చేస్తున్నాను. కరువు, వరదల సందర్భములో ప్రభుత్వం తలపెట్టిన చర్యలు సక్రమంగా జరగడంలేదని చెబుతున్నాను. ప్రధానంగా వరదలు వచ్చిన భద్రాచలం ప్రాంతంలో జనాన్ని తరలించడానికి అధికారులు ప్రయత్నించలేదు. జనం వారంతట వారే ఏర్పాటు చేసుకున్నారు తప్ప అధికారులు

వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే కార్యక్రమం చేయలేదు. ఖమ్మం జిల్లా సంగతి ముఖ్యమంత్రిగారికి తెలుసు. వారు కూడ ప్లానింగు బోర్డు మీటింగుకి వచ్చినప్పుడు విన్నారు. అక్కడ 15 వేల ఎకరాలు ఇసుక మేట వేసింది. ఎకరానికి రెండు వేల రూపాయలు యిస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. అంటే ఆ 15 వేల ఎకరాలకు 3 కోట్ల రూపాయలు అవుతుంది. 50 పర్సెంటు సబ్సిడి యిస్తామని స్వయంగా వారు ఖమ్మం జిల్లాలో ప్రకటించారు. ఇంతవరకు 15 లక్షలు మాత్రమే యిచ్చారు. 50 పర్సెంటు అని ఒకటిన్నర కోట్లు మాత్రమే యిస్తే ఆ 15 వేల ఎకరాల ఇసుక మేటను తీయడం సాధ్యంకాదు. అందుకని యీ విషయములో తగినంత శ్రద్ధ తీసుకోకపోతే యీ ఇసుక మేట వేసిన రైతులు మొత్తంగా మునిగిపోయే పరిస్థితి వుంటుంది. రెండవ వైపున అప్పులు గురించి ప్రకటించారు. ఇప్పుడే శ్రీ జాగారెడ్డి గారు చెప్పారు. కరువు ప్రాంతాలకు, కరువు లేని ప్రాంతాలకు అప్పులమీద వడ్డీ రాయితీని ప్రకటించారు. ఇది హర్షించవలసిందే. దీనిలో ఎటువంటి అనుమానాలు లేవు. కాని పంట పండినవాడికి, పండని వాడికి ఒకటే రాయితీ అంటే ఎలాగ ? కరువు, వరదలలో పంటలు పోయిన రైతులకు ఈ సౌకర్యం కలుగజేస్తున్నామని మీరు ఏదైతే చెబుతున్నారో అది వారికి అందకుండా పోయే ప్రమాదం ఉంది. కనుక ఈ విషయం గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. కొంతమంది అప్పులను ఇంకొక సంవత్సరం పొడిగించమని అంటున్నారు. వరుసగా నాలుగు సంవత్సరాలు పంట పోయిన రైతుల పరిస్థితి ఏమిటి ? అందుచేత సర్వస్వం పోయిన రైతుల విషయం గురించి ఆలోచించండి. కరువు, వరద ప్రాంతాలలో చిన్నకారు రైతులు తీసుకున్న అప్పులు కట్టవలసిన అవసరం లేని విధంగా చూడండి. ఇది చాలా అవసరమని మనవి చేస్తున్నాను. ఈనాడు నిజాంసాగరు ప్రాజెక్టులో నీరు లేకుండా పోయింది. అక్కడ పైరులు ఎండిపోతున్నాయి. అందుచేత మన ప్రభుత్వం కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి వారికి నీరు ఇవ్వడానికి పూనుకోవాలని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాలో పెన్నా క్రింద లక్షన్నర ఎకరాలు ఎండిపోయే ప్రమాదం ఉంది. అందుచేత ఒక్క తడికి అయినా కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి వారికి నీరు ఇప్పించండి. 12-15p.m నెల్లూరులోని 50% ఎరువుల సబ్సిడీ అని ఇచ్చారు. అది రైతుల పాస్ బుక్కు చూసి ఇవ్వండని అన్నారు. చాలాచోట్ల పాస్ బుక్కు కరణాలు పంచలేదనే విషయం ప్రభుత్వం గుర్తించింది. సగం మందికి కూడా ఆ సబ్సిడీ అందలేదు. మిగిలినవారికి పాస్ బుక్కు లేవు కనుక సబ్సిడీ ఇవ్వము అని అంటున్నారు. ఈ కార్యక్రమం అమలు చేయడంలో అధికారులలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. అందుచేత ఈ పరిస్థితులన్నింటినీ సరిదిద్దవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

కరువు ప్రాంతాలలో విద్యార్థులకు ఫీజులు మాఫీ ఇచ్చారు. కాని అది అమలు జరగలేదు. వారు ఎన్నిసార్లు మొత్తుకున్నా లాభం లేకుండా పోయింది. నేను విద్యాశాఖామాత్యులకు చెప్పాను. ఆ ఫీజులు వసూలు చేయకుండా ఆపాలని చెప్పాను. మాకు ప్రభుత్వ డబ్బు లేదు, ప్రభుత్వం డబ్బు ఇవ్వకుండా

మేము ఫీజులు వసూలు చేయకుండా ఉండలేము అని వారు అంటున్నారు. అందుచేత ఈ విషయం గుర్తించాలని మనవిచేస్తున్నాను. కరువు ప్రాంతాలనుంచి – 20 వేల గ్రామాలనుంచి – ఒక్కొక్క గ్రామం నుంచి దాదాపుగా 100, 150 వ్యవసాయ కూలీల కుటుంబాలు వలస పోయాయి కొంతమంది బొంబాయి, కొంతమంది హైదరాబాద్, ఎక్కడికి అవకాశం ఉంటే అక్కడికి కొంతమంది పోయారు. ఆ విధంగా చాలామంది వలస పోవడం జరుగుతున్నది. మహబూబ్ నగర్ జిల్లాలో ముసలివారిని, పిల్లలను వదలిపెట్టి వలసపోతే వారు కూడు లేక చనిపోయే ప్రమాదం ఏర్పడింది. మీరు 30 రు. లు వారికి ఇవ్వాలని డబ్బు కేటాయించారు. ఎంతమందికి పంచారు? ఎన్ని గ్రామాలలో పంచారు అనే విషయం తెలుసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ముసలివారు ఎంతమంది ఉన్నారు అనే లెక్కలు చూసి డబ్బు పంచవలసిన అవసరం ఉంది. అసలు ఆ 30 రూపాయలు చాలదనే విషయం ఒకటి ఉంది. పోనీ ఆ ఇచ్చే 30 రు. లు అయినా ఎంతమందికి ఇస్తున్నారనే విషయం చూడవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈ సమయంలో ప్రభుత్వం కనీసం కొన్ని గంజి కేంద్రాలు అయినా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. మహబూబ్ నగర్ జిల్లాలో 13, 14 గంజి కేంద్రాలు పెట్టి రోజూ 4 వేల మందికి గత 2 మాసాల నుంచి మా పార్టీవారు చేస్తున్నారు. దీనివల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువమందికి సదుపాయం కలుగజేయవచ్చును. అందువల్ల ప్రభుత్వం ఆ పని చేస్తుందని ఆశిస్తున్నాను.

విద్యార్థుల సమస్యలు కొన్ని ఉన్నాయి. అందులో ఫీజు సమస్య ఒకటి. ఎస్.టి., ఎస్.సి.; బి.సి. విద్యార్థుల స్కాలర్ షిప్స్, స్టయిఫండ్సు ఎప్పుడో నిర్ణయించారు. అందుచేత వాటిని పెంచే విషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు కోటిమందికన్నా పైన ఉన్నారు. వారికి మినిమం వేజ్ నిర్ణయించండని అంటే అడ్వయిజరీ బోర్డు వేసారు. ఆ బోర్డు రిపోర్టు ఇచ్చింది. ఇప్పటికి 9 మాసాలు అయింది. దాని విషయంలో ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయం గురించి గవర్నరుగారి ప్రసంగంలో ఒక్కమాట కూడా లేదు. ఈ శాసన సభలో అనధికార తీర్మానం వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ దీని విషయంలో సమగ్రమైన చట్టం తీసుకొని వస్తామని చెప్పారు అలాగే దిక్కులేనివారు చనిపోయినప్పుడు వారికి కావలసిన సహాయం అందచేయాలని సెంట్రల్ గవర్నమెంటును కోరుతూ తీర్మానం చేసినపుడు అవసరమైతే మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. వ్యవసాయ కూలీల విషయం తీవ్రంగా తీసుకొని ఆలోచించవలసిన అవసరం ఉంది. వారు యాక్సిడెంట్సులో చనిపోతే వారికి దిక్కులేదు. వారు టి. బి. జబ్బులు వచ్చి చనిపోతున్నారు. టి. బి. పేషంట్సు హాస్పిటలుకు వెళ్లుటకు, తిరిగి వచ్చుటకే డబ్బులు ఉండవు. వాళ్ళకు హాస్పిటలులో కొన్ని మందులు ఇచ్చి ఇంటికి వెళ్ళి మంచి తిండి తినాలని, పనిచేయకుండా విశ్రాంతి తీసుకోవాలని చెబుతారు. ఆ

వ్యవసాయకూలీలు పనిచేసుకోకుండా ఏ విధంగా బ్రతుకుతారు? వాళ్ళు ఏవిధంగా
మంచి తిండి తినగలుగుతారు అనే విషయం ఆలోచించండి. ప్రసవించే ఆడవారికి
కనీస సదుపాయాలు లేవు. అందుచేత వారి విషయం గురించి కూడా ఆలో
చించాలని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రప్రగతికి భూ సంస్కరణలు చాలా
కీలకమైనవి. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మేము పదేపదే చెబుతున్నాము.
కాంగ్రెసు ప్రభుత్వం భూ సంస్కరణలను కాగితాల మీద చేసింది. దొంగ
పంపకాలతో పంచకుండా పోయింది. ఆ దొంగ పంపకాలను బైటకు తీయండి.
ఈవిషయంలో కలెక్టర్లకు అధికారాలు ఇవ్వండి, ఆవిధంగాచేస్తే కొన్నిలక్షలమంది
కుటుంబాలకు సహాయము చేసినవారం అవుతామని మేము లోగడ చెబితే త్వరలో
ఒక నిర్ణయం తీసుకొంటామని చెప్పారు. ఆ సమావేశమై చాలా రోజులు అయింది
తరువాత ఇప్పుడు ఇంకొక సమావేశం వచ్చింది. ఈ ప్రభుత్వము దానిని వదలి
వేసిందా లేక ఏమిచేసిందీ దయచేసి చెప్పాలని కోరుతున్నాను. ఈనాడు పట్టణ
ఆస్తులు ఎక్కువగా ఉన్నవారు చాలామంది ఉన్నారు. అందుచేత పట్టణ ఆస్తుల
పరిమితి గురించి కూడా ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను.
వ్యవసాయ కూలీలలో అర్హత కలిగినవారికి రేషను కార్డులు లేవని
3, 4 సార్లు ఈ సభలో నేను లేవనెత్తాను. ముఖ్యమంత్రి చెప్పారు మేము 1
ఆదేశాలు ఇచ్చాము అని. కార్డులు లేకపోతే వారు అర్హులు అయితే ఇస్తారని
చెప్పారు. కలెక్టరేమో ఇదివరకే ఇచ్చేశాము ఇంకేమీ లేదు అనిచెపుతున్నారు.
వారు చెప్పేదానికి మీరు చెప్పేదానికిని పొంతన లేకుండా ఉంది. మీరు
ఈ విషయం పరిశీలించండి. పేదవారికి కార్డులు లేకపోతే తప్పకుండా
ఇవ్వాలి. కార్డులు ఇవ్వకపోవడం చాలా సీరియస్ విషయం. లేనివారికి
తప్పనిసరిగా కార్డులు ఇచ్చేవిధంగా కలెక్టర్లను ఆదేశించవలసిన అవసరం వుంది.
నేను కమీషనర్ సర్క్యులర్ తీసుకువెళ్ళి చూపించినా ఏమీజరగడం లేదు. మండ
లాలలో 700 మందినో 800 మందినో డాక్టర్లను ఆనరోరియం వేతనం మీద నియా
మకం చేస్తున్నాం అన్నారు. ముందు వచ్చినవారికి ముందు ఇస్తాము అన్నారు.
హైదారాబాదులో ఉన్నవారు ముందు అప్లయి చేస్తారు- ముందువచ్చినవారికి
ముందు ఇస్తామంటే వారి తరువాత జిల్లాల నుంచి వచ్చేవారి విషయం ఏమీ
చేస్తారు? అలా కాకుండా ఒక వారం రోజుల టైము పెట్టి వచ్చిన అప్లికేషన్సు
వారిని అందర్నీ తీసుకుంటాము అని చెప్పి చెయ్యాలి. వీటిలో రిజర్వేషన్సు
కూడా అమలు చేస్తామని చెపుతున్నారు- ఏంచేస్తారో ఎలా చేస్తారో చూడాలి.
ముందు వచ్చింది, వెనకవచ్చింది అని చెప్పడం కాకుండా ఒక క్రమబద్ధంగా
నియామకాలు చెయ్యాలి. అసలు పి.హెచ్.సి.ల లోనే డాక్టర్సు లేరు- ఇక
మండలాలలో ఏమిచేస్తారు. సర్ సిల్కు కార్మికులు హైదరాబాదు వచ్చి తమ
బాధలు చెప్పుకుంటున్నారు. పరిశ్రమను తెరిపించండి అని అడుగుతున్నారు.
ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు తెరిపిస్తామని. మేము నష్టాలు రాకుండా
చూస్తాము అంటున్నారు. అన్ని పార్టీలవారు కూడా అదే విధంగా చెపుతు
న్నారు. ఈ రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు కొందరు అప్పులు తీసుకొని,
పరిశ్రమలు మూతవేసి వెళ్ళిపోవడం జరుగుతున్నది. దీని విషయములో చర్య

తీసుకోకుంటే బదనాము అయ్యే పరిస్థితి ఉంది. లాకప్ హత్యలు ప్రభుత్వానికి అపకీర్తి తెచ్చే విధంగా ఉన్నాయి. వీటిని కట్టుదిట్టంగా అరికట్టవలసి ఉంది. ఇకముందు అటువంటి ఘటనలు జరగకుండా చూస్తాము అని నిర్ణయము తీసుకోకపోతే వారు ఇలా చేస్తూనే ఉంటారు. మీరు నిర్దుష్టమైన ఆదేశాలు ఇచ్చి ఇకముందు ఒకటి కూడా జరగడానికి వీలులేదు అని నిర్ణయం తీసుకోవాలి. డౌరీ డెత్స్ చాలా ఎక్కువగా జరుగుతున్నాయి మీరు స్త్రీలకు హక్కులు కల్పిస్తున్నారు. ఒకవైపు ఈ హత్యలు జరుగుతున్నాయి. మీరు ఈ విషయం కూడా సీరియస్‌గా తీసుకోవాలి. అవినీతి నిరోధక సంఘం పెట్టి విచారణ జరిపిస్తున్నారు. కొన్ని సందర్భాలలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నది ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ విషయంలో ఇక్కడ సభలో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్ళి కూడా చెప్పాము. కోటి రూపాయల మేరకు కైంకర్యం జరిగిందని చెప్పాము. కమిటీ వెళ్ళి పరిశీలించి రిపోర్టు ఇచ్చింది- ఇంతవరకు చర్య ఏమీ లేదు. హోమ్ సైన్సు కాలేజీ విషయంలో కూడా ధనం దుర్వినియోగం జరిగిందని చెప్పాం. నాలుగు కమిటీలు వేశారు – అవి విచారణ జరిపాయి. దోషులు ఎవరో నిర్ణయించడానికి ఇంకో కమిటీ వేయాలని అంటున్నారు. మేము చెప్పాము, ఆడిటర్స్ చెప్పారు, కమిటీ వారు చెప్పారు – అయినా ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తోందో అర్థం కావడం లేదు. అటువంటి వాటిని ఖచ్చితంగా ఎదొర్కొనక పోతే ప్రభుత్వానికి మరకలు వస్తాయి. కఠినంగా చర్యలు తీసుకునే విధానం ఉండాలి. మంచినీటి సమస్య విషయంలో - 11237 గ్రామాలు మంచి నీటి సమస్య ఉన్న గ్రామాలుగా ఉన్నాయి, 8549 శివారు పల్లెలు కూడా మంచినీటి సమస్య కలిగి ఉండి ఇబ్బంది పడుతున్నాయి అన్నారు. మొత్తం 19786 గ్రామాలు మంచినీటి ఇబ్బందిలో ఉన్నాయని ప్రభుత్వమే గుర్తించింది. 19786 గ్రామాల్లో 2800 గ్రామాలకు మంచినీరు ఇచ్చాము అన్నారు. మిగతా గ్రామాల సంగతి ఏమిటి ? అన్నం, బట్ట, ఇల్లు పేదలకు సమకూర్చవలసిన అవసరం ఉందని చెప్పారు. ఈ మూడింటి కంటే మంచినీరు చాలా తీవ్రమైన సమస్య కనుక మంచినీరు సమస్య పరిష్కరించడానికి సత్వరం పూనుకోనువలసిన అవసరం ఉంది. ప్రజలు చాలా ఇబ్బందులలో ఉన్నారు. ఎక్కడికి వెళ్ళినా ప్రజలు మంచినీరు మంచినీరు అని అడుగుతున్నారు. దీనిని సత్వరం పరిష్కరించాలని కోరుతున్నాను. ఉద్యోగుల సమ్మె 50 రోజులకు పైన జరిగి ఏదోవిధంగా ముగిసింది. దానివల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఈ కాలంలో ప్రభుత్వం మామూలుగానే నడిచింది అని మంత్రులు చెప్పినా, ఫయిల్స్ వారికి వెళ్ళుతూనే ఉన్నవేమో గానీ ప్రజలకు చాలా ఇబ్బందులు జరిగాయి. చివరికి ఏదో విధంగా పరిష్కరించారు. ఆ పరిష్కరించిన విధం ఏమీ బాగా లేదు. ఆ సందర్భంలో ఏస్మా, నాసా చట్టాలు ఉపయోగించడం బాగా లేదు. మీరు కాంగ్రెసేతర ప్రభుత్వంగా కాంగ్రెసు చేసే పనులు చేయకూడదు. ఈ నిర్బంధ చట్టాలు ఎంత తక్కువ ఉపయోగిస్తే అంత మంచిది. అట్లా ఉపయోగించకుండా ఇతర ప్రభుత్వాలకు ఆదర్శంగా ఉండే విధంగా, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే విధంగా ఉండాలి. మనం చేసే పనులు ఎల్ల కాలం ఉంటాయి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే

విధంగా, ఉద్ధరించే విధంగా చేయాలి. కాంగ్రెసేతర రాష్ట్రాలు ఇలా చేస్తే బదనాము అవుతాయి. ఎస్మా నాసా చట్టాలు ఉపయోగించ కూడదు. వారితో సత్సంబంధాలు ఏర్పడడానికి ప్రయత్నించాలి. రాజ్యాంగం ఆర్టికల్ 311 (2 బి) ని వాడడం కూడా మంచిది కాదు. ఇలాంటి పనులు ప్రభుత్వానికి మచ్చ తెస్తాయి. అలాంటి పనులు చేయకుండా, ఒక మంచి నాన్ కాంగ్రెస్ ప్రభుత్వంగా దేశంలో ఆదర్శంగా ఉండాలని మా అభిప్రాయం.

12-35 p.m.

చక్కెర విషయం బాగా రెడ్డిగారు చెప్పినారు. ఈ చెరకు ధర విషయంలో రూ. 270 కు పెంచాలని ఢిల్లీ వారిని కోరితే బాగుంటుంది. ఈ చెరకు ధర రూ. 125 నిర్ణయించడం అన్యాయంగా ఉంది. మహారాష్ట్రలో, కేరళలో యీ చెరకు ధర యెక్కువ ఉన్న విషయం వారికి తెలియదా? అటువంటప్పుడు యిక్కడ చెరకు ధరను పెంచాలని అడగవలసిన బాధ్యత అందరి మీద ఉంది. ఈ చెరకు ధర విషయంలో, కరువు విషయంలో, వరదల విషయంలో అన్ని పార్టీల వారిని విశ్వాసంలోకి తీసుకొని ఢిల్లీకి వెళ్ళి ఆందోళన చేసి ప్రభుత్వం తగిన విధంగా సహాయం కోరి దానిని సాధించడానికి ప్రయత్నం చేయండి. అందరము కలిసి ప్రయత్నం చేస్తే అది జరుగుతుందని మనవి చేస్తు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య:— నిన్నటి గవర్నరుగారి ప్రసంగం పైన మిత్రులు చాలా విషయాలు చెప్పినారు. ప్రధానంగా అంకెలను చూపించడమే తప్ప అన్నిటిని అధిగమించినామని చెప్పేదానికి నేను అంగీకరించను. ఈనాడు ప్రతిపక్ష నాయకులు వివరించినారు. నేను ఆ వివరాల లోనికి వెళ్ళదలచుకోలేదు. ముఖ్యంగా గవర్నరుగారి ప్రసంగంలో రానివి కొన్నిటిని నా పార్టీ తరఫున ప్రభుత్వానికి విన్నవించుకుంటాను. ఈనాడు నిరుద్యోగులు 24 లక్షల దాకా చదువుకున్న వారు ఉన్నారు. దీనిని గురించి గవర్నరు ప్రసంగంలో వస్తుందని ఆశించినాము. దీని పరిష్కార మార్గం గురించి గవర్నరుగారి ప్రసంగంలో యెక్కడా కనపడలేదు వారికి నిరుద్యోగ భృతి కల్పించడం లేదు. ఫీజులు పేరుతో వీరి చేత వేలాది రూపాయలు ఖర్చు చేయిస్తున్నారు. వీరికి ఉద్యోగం కల్పించే విషయం గవర్నరు ప్రసంగంలో యెక్కడా లేదు. భూ సంస్కరణల విషయం, అట్టడుగున ప్రజానీకాన్ని బాగు చేయడానికి యే విషయం తీసుకోలేదు. గత ప్రభుత్వ హయములో సుప్రీ కోర్టు యిచ్చిన తీర్పును దృష్టిలో ఉంచుకొని, యీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి 3 సంవత్సరములయినా యీ భూ సంస్కరణల విషయం యీ గవర్నరు ప్రసంగంలో ఎత్తుకోక పోవడం దురదృష్టం. ఈనాడు రాష్ట్రంలో చాలామంది కూలి, నాలి, లేకుండా చాలా బాధపడుతున్నారు. ముఖ్యంగా నల్గొండ, మహబూబ్ నగర్ మున్నగు జిల్లా ప్రాంతాలలో చాలామంది కూలి నాలి లేక బాధపడుతున్నారు. ఎండా కాలంలో వీరికి పనులు ఉండవు. వీరికి నిరుద్యోగ భృతి. కనీస వసతులు కల్పిస్తామని ఆ విషయం గవర్నరుగారి ప్రసంగంలో

(Sri A. Ramanarayana Reddy in the Chair.)

యెక్కడా లేదు చేతి వృత్తులు వారికి వసతులు కల్పించాలని చెబుతూ ఒక విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. మనకు వచ్చిన వరదలు, కరువు గురించి

చాలామంది చెప్పినారు. వరదలలో మనము యెంత బాధపడినామనేది తెలిసిన విషయమే. ఈ వరదల బీభత్సం గురించి 386 మంది మరణించి 39 మంది గాయపడ 1686.74 కోట్లు నష్టం వాటిల్లినదని రిపోర్టు చేస్తే కేంద్రం యిచ్చిన మొత్తం 132.37 కోట్లు అని తెలిపినారు మన ప్రభుత్వం కోరింది రూ. 1226 కోట్లు. కేంద్రాన్ని ఒత్తిడి చేయడానికి కృషి యేమి చేయలేదు. కేంద్రం తగిన సహాయం చేయలేదని మన రాష్ట్ర ప్రజలను మనము అనుకున్న పరిస్థితి యేమిటి? ఈ వరదలలో పూర్తిగా యిల్లు కూలిపోయిన వారికి రూ. 500 చొప్పున యిచ్చి, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి రూ. 250 లు యిస్తామంటే యేవిధంగా సరిపోతుంది? వారు బాగుపడేది యెట్లా? ఈ వరదలు అనేక కాలాల నుంచి రావడం చూస్తునే ఉన్నాము. అట్లాగే కరువు రావడం కూడా చూసునే ఉన్నాము ఈ వరదలు, కరువు శాశ్వత నివారణ కార్యక్రమాల గురించి యీ గవర్నరు ప్రసంగంలో యెక్కడా పేర్కొన లేదు. ఈ నాడు 14 జిల్లాల్లో ఉన్న కరువు నివారణ శాశ్వత పరిష్కారం కోసం మన ప్రభుత్వం ఆలోచించాలి. దీనికి మన రాష్ట్ర ప్రభుత్వం రూ. 41.48 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. రైతుల గురించి మన ప్రభుత్వం రూ. 90 కోట్లు సహాయం చేస్తున్నామని అన్నారు. దానికి మా పార్టీ తరఫున అభినందిస్తున్నాను. కాని అన్ని సహకార వ్యవసాయ ఋణాల బకాయిలపై 30–6–1937 నాటికి మొత్తం బాకీ చెల్లిస్తే వడ్డీ రద్దు చేయగలమని చెప్పినారు. ఇది కేవలం పెట్టుబడిదారు, డబ్బు ఉన్న వారే చెల్లించగలరు. సన్నకారు రైతు యే విధంగా చెల్లించగల్గుతారు? వారికి ఉన్నది కాస్త అమ్ముకొని చెల్లించవలసి వస్తుంది. కనుక సన్నకారు, పేద రైతును ఋణ విముక్తిని చేయాలి. ప్రభుత్వానికి యీ విషయం తెలిసి ఉండి కూడా ఆ విధంగా ప్రభుత్వం చెప్పడం భావ్యం కాదు కర్షక పరిషత్ వని విధానం స్పష్టంగా లేదు. కర్షక పరిషత్‌ను పెట్టి దీనిని వదిలివేస్తే రైతులకు ప్రయోజనం ఉండదని మనవిచేస్తున్నాను. యిందులో ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ గురించి చెప్పారు. ప్రభుత్వ పంపిణీలో కిలో రెండు రూపాయలు బియ్యం సప్లయి చేస్తున్నారు. అందులో సంశయించవలసిన అవసరం లేదు. అందులో కొన్ని వైఫల్యాలు ఉన్నాయి. అని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నారు. ఒక్కొక్క కుటుంబానికి 10 కిలోల నుంచి 15 కిలోల బియ్యం యిస్తే అని నెలకు ఎట్లాగు సరిపోతాయి ? కాబట్టి 25 నుంచి 30 కిలోల బియ్యం యివ్వడం చాలా అవసరం. ఆదాయ పరిమితి పెట్టారు. ఆదాయ పరిమితి అనేది చాలా జుగుప్సాకరమైన విధానం. దీనిని పూర్తిగా రద్దు చేసి అందరికి యివ్వాలని కోరుతున్నాను. మా ప్రాంతవ లో పంపిణీ చేస్తున్న బియ్యం పంజాబు రాష్ట్రము నుంచి తీసుకని వచ్చి సరఫరా చేస్తున్నారు. ఆ బియ్యం కుక్కలు కూడా తినని విధంగా ఉన్నాయి. వారు బస్తాకు 5, 10 కిలోలు తక్కువ తూకంతో బియ్యం డీలర్సుకు సప్లయి చేస్తున్నారు. ఆ నష్టము వాళ్ళు భరించాలంటే రెండు రూపాయం కిలో బియ్యం ప్రజలు మరచిపోయే పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని నేను ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఈ వైఫల్యాలను సర్దుబాటు చేసేందుకు ప్రభుత్వము యోచన చేయాలని నేను మనవి చేస్తున్నాను. బి సి. విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల విషయంలో జూనియర్ కాలేజీలకు

సంబంధించి 36,630 విద్యార్థులకు స్కాలర్ షిప్స్ యివ్వవలసిన పరిస్థితులు ఉన్నాయి. కాని 20,800 విద్యార్థులకు మాత్రమే స్కాలర్ షిప్స్ యిచ్చారు. యింకా 15,800 మంది విద్యార్థులకు యివ్వవలసిన అవసరం ఉందని ఆ విధంగా యివ్వలేకపోతున్నారని స్పష్టముగా చెబుతున్నాను. కరీంనగరు జిల్లాలో 3,000 విద్యార్థులు అప్లికేషన్స్ పెట్టారు 1100 మందికే యిచ్చారు. 700 మందికి పాత వారికి, 400 మంది క్రొత్త వారికే యిచ్చారు. అందరికీ స్కాలర్ షిప్స్ యిచ్చే విధానం పాటించకపోతే వారేవిధంగా తమ కార్యక్రమాలు నిర్వర్తించగలరో ఆలోచించాలి. వారందరికి స్కాలర్ షిప్స్ అందే విధంగా చూడాలని కోరుతున్నాను. లెక్కలు ఈ విధంగా ఉన్నాయో ఆలోచించకపోతే గమనించకపోతే చాలా కష్టతరమైన విషయమని మనవి చేస్తున్నాను. దోభీఘాట్ల నిర్మాణ విషయంలో కొన్ని చోట్ల దోబీఘాట్లు నిర్మించారు. కొన్ని చోట్ల నిర్మాణం చేపట్టబోతున్నారు. కాని దోభీఘాట్స్‌కు కరెంటు ఇవ్వడం లేదు. మా జిల్లాలో నేను ఎన్నో సార్లు కలెక్టరుకు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశాను. ఎలక్ట్రిసిటీ బోర్డు వారు పరిశ్రమలకు యిచ్చే మాదిరి యిస్తామంటున్నారు. అంత ఖర్చు భరించాలంటే చాలా కష్టము. వేల రూపాయలు కావలసి ఉంటుంది. దోభీఘాట్స్‌కు తప్పకుండా కరెంటు వచ్చేటట్లు చూడాలి. లేకపోతే కరెంటు లేని కారణంగా దోభీఘాట్ నిర్మించి కూడా చాకలివారికి ఉపయోగకరంగా లేకుండా ఉంటున్నవి. పరిశ్రమలకు యిచ్చే పద్ధతిగా కాకుండా వ్యవసాయ పద్ధతి మీద వారికి కరెంటు యివ్వాలని నేను ప్లానింగు బోర్డులో తీర్మానాలు ప్రతిపాదించాను. ఎన్నో సార్లు కలెక్టరుకు ఈ విషయంలో లెటరు వ్రాసాను. కట్టినటువంటి దోబీఘాట్స్ చాకలి వారికి ఉపయోగపడేటట్లు చూడవలసిన అవసరాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇండ్ల నిర్మాణ విషయంలో పక్కా యిండ్లు నిర్మించాలి. 400 రూపాయలు తీసుకుని కట్టి యిచ్చినటువంటి గుడిసెలు కూలిపోయినవి, వరదలలో కొట్టుకుని పోయినవి. చాలామంది ఇండ్లు కూలిపోయి ఇండు లేక బలహీనవర్గాలు ఉంటే వారికి ఒకసారి కట్టియిచ్చాము, మరొకసారి కట్టి యిచ్చేదిలేదు అని అంటున్నారు. మరల 400 రూపాయలు కట్టాలంటే చాలా కష్టము. 400 కాదుకదా 100 రూపాయలు కూడా మాపరియాలో కట్టలేనిపరిస్థితులలో వారు ఉన్నారు. 400, 1000 రూపాయలు కడితే వారికి నిర్మాణము చేపట్టే అవస్థ కలుగుతూందే తప్ప పూర్తిగా గుడిసే పోతే వారికి కూడా యిండ్లు నిర్మాణము చేపట్టాలని కోరుతున్నాను. వీరికి కూడా యిండ్లు నిర్మించాలనే యోచన చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. శిశు సంరక్షణ గురించి చెప్పదలచుకున్నాను. నేటి బాలురు రేపటి పౌరులు. వారికి పౌష్టిక ఆహారము అనే పేరుతో రెండు కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెబుతున్నారు. పౌష్టికాహారము విషయంలో మన రాష్ట్రములో కాక వేరే రాష్ట్రములో వారికి టెండర్సు యిచ్చి వారి ద్వారా సరఫరా చేయించుతున్నారు. ఆ ఫుడ్ చాలా దారుణంగా ఉంది. తవ్వడు, మాన్ తీసి వేసిన పల్లి పిప్పి మంచి పనికిరాని పదార్థాన్ని తయారు చేసి ఆ పిప్పి పదార్థాన్ని పౌష్టికాహారంగా

సరఫరా చేస్తున్నారు. ఆ విప్పి వలన ఏమి ఉపయోగము ఉంటుందో ఆలోచించాలని కోరుతున్నాను. దీనిని అందరికి సక్రమమైన పద్ధతిలో సరియైన పౌష్టిక ఆహారాన్ని పంపిణీ చేయవలసిన ఆవశ్యకతను ప్రభుత్వము గుర్తించాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి విషయంలో చెప్పదలచుకుంటే చాలా అవకతవకలు ఉన్నాయి. విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో కొన్ని అంశలు ఉన్నాయి. ఆ అంశలు కరువు వాతపడిన ప్రాంతాలకు కూడా వర్తింపచేస్తున్నారు. కరెంటు కావలసిన వారు మెటీరియల్ కాస్ట్ కూడా పెట్టుకోవాలని నిబంధన ఉంది. కాని కరువు ప్రాంతాలైన మా ఏరియాలో ఆ మెటీరియల్‌కు డబ్బు కట్టే పరిస్థితులలో పేద రైతాంగం లేదు. వారి అందరికి కరెంటు అందుబాటులో ఉండేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని నేను మనవి చేస్తున్నాను పేద రైతాంగం గురించి ఆలోచించడం లేదు. ఈ పేద రైతాంగము ఆ డబ్బు కట్టే పరిస్థితులలో లేదు. కాబట్టి వారికి కరెంటు అంశలు లేకుండా సప్లయి చేయాలని కోరుతున్నాను. నీటిపారుదల విషయంలో-చాలా విషయాలు చెబుతూ దీనిని దాట వేశారు. మా ప్రాంతములో చాలా సార్లు ముఖ్యమంత్రిగారు సందర్శించారు. మా ప్రాంతము గురించి ముఖ్యమంత్రిగారికి తెలుసు. మా ప్రాంతానికి నీటిపారుదల సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. మా ప్రాంతం మెట్ట ప్రాంతము. వరద ప్రాంతాలలో ఆనకట్టలు కట్టి ఆ నీటిని నిలువచేసి మా ప్రాంతాలకు నీటిని తరలించినట్లయితే అవి సశ్య శ్యామలం అయితే ఫలానా వారి హయాములో మా ప్రాంతము అభివృద్ధి చెందింది అనే మాట ఉండిపోతుంది....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—(బెల్) శ్రీ నరసింహారెడ్డి గారు....

శ్రీ యం. బి. చౌహాన్ :—అధ్యక్షా, ఒక పక్షానికి 25 నిముషాలు, ఒక పక్షానికి 15 నిముషాలు, మా పక్షానికి 10 నిముషాలు యివ్వడం న్యాయం కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :—మీ పక్షానికి 15 నిముషాలు యిచ్చాను.

శ్రీ యం. బి. చౌహాన్ :— కావలసిన వారిని ముందు కూర్చోబెట్టారు. మమ్ముల్ని వెనుక కూర్చోబెట్టారు. దానికి మాకేమి అభ్యంతరం లేదు. మాట్లాడడానికి మా పక్షానికి యింకొక పది నిముషాలు యివ్వండి.

శ్రీ యన్. టి. రామారావు :—సభ్యులు చాలా వివరాలు చెబుతున్నారు. వారికి యింకొక పది నిముషాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య : -- పాలనాపరమైన విషయం తీసుకుంటే శాంతి భద్రతలు దేశంలో చాలా లోపించినవి. వాస్తవ పరిస్థితులు ఆలోచిస్తే లాకప్ డెత్స్ ఎక్కువ అయినాయి. మా ప్రాంతములో ఫలానా ప్రాంతములో శాంతి భద్రతలు చెడిపోయాయని అధికారులకు మేము శాసనసభ్యులము పోయి ఫిర్యాదులు చేస్తూ ఉంటే తిరిగి మా మీదకే దారి తీసే పరిస్థితులు కల్పిస్తూ ఉన్నారు. ఇట్లాగు జరుగుతూ ఉంటే యిది సక్రమమైన పరిపాలనా విధానమా ? అని అడుగు

తున్నాను. ఇదొక పార్టీ పరమైనది కాదు. శాసన సభ్యుడిగా నేను చేసిన రెప్రజెంటేషన్‌కు అక్కడ మా మండలి స్థాయిలో ప్రాముఖ్యత లేకుండా పోయింది. మా ప్రాంతములో రైతాంగము చాలా కష్టాలకు గురవుతున్నారని నేనొక రెప్రజెంటేషన్ చేస్తే, దానికి అక్కడున్న తెలుగు దేశం నాయకుడు దాన్ని చూడకూడదని అక్కడి అధికారులకు చెప్పడం అనేది, అక్కడ వ్యవహారాలు పార్టీ వ్యవస్థలుగా మారిపోయాయి. ఏ పార్టీ ప్రభుత్వము పరిపాలించినా కూడా, విచక్షణా రహితంగా సమస్యలను పరిష్కారము చేయాలి. అది ప్రజా ప్రభుత్వము యొక్క బాధ్యత. లేకపోయినట్లయితే అక్కడి రైతాంగము యొక్క అస్తవ్యవస్థ పరిస్థితులపైన తప్పనిసరిగా న్యాయవిచారణ జరిపించండి లేకపోతే చాలా ఇబ్బందులు కలిగే పరిస్థితి వుంది. 12-55 p.m.

మంచి నీటి సమస్యను గురించి చెప్పారు. మంచినీటి సమస్యను పరిష్కారము చేయటానికి చాలా తక్కువ డబ్బు కేటాయించినందువల్ల ప స్థితి మెరుగయ్యే అవకాశము లేదు. బోరులు వేస్తే చెడిపోయాయి. నీటి మట్టము లోతుకుపోయింది. నీరు లేదు. మెట్ట ప్రాంతాలలో పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా వుంది. లోతు చేయవలసి వుంది. అటువంటి కార్యక్రమం లేకపోతే లాభము లేదు. శ్రీరాంసాగర్, లోయర్ మానేరు డాం వంటి పనులు త్వరలో పూర్తి కావాలి. అన్నింటి కంటే ముఖ్యంగా నీటి సమస్యను దృష్టిలో వుంచుకొని గట్టిగా చర్యలో అతి త్వరలో గైకొనాలని కోరుతున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ నాయని నరశింహా రెడ్డి :—అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగము ఎన్నికల ప్రణాళికగా వుంది. నిజంగా గవర్నరుగారి ప్రసంగములో కొన్ని ముఖ్యమైన విషయాల గురించి అందులో విపులంగా చెప్పలేదు. అంచనాలు మాత్రము డబ్బు రూపంగా బాగా పెరిగాయి. ఖర్చులు బాగా పెరిగిపోతున్నాయి వనరులు తగ్గిపోతున్నాయి ఇది అంకెల గారడీలాగా వుంది. పనిలో మాత్రం చాలా వరకు డబ్బు ప్రాబల్యము ఎదురవుతున్నది. శాంతి భద్రతల గురించి గవర్నరు గారి ఉపన్యాసములో చాలా మంచిగా వుందని అన్నారు. గ్రామాలలో ప్రజలు ముఖ్యంగా కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాదు, వరంగల్ జిల్లాలలో గాని వారి పరిస్థితి చూస్తే, రాత్రి తెల్ల దొరలు వస్తున్నారు. ఉదయం కాకి దొరలు వస్తున్నారు. వారిద్దరి మధ్య సామాన్య జనము నలిగి పోతున్నారు. అనేక యిబ్బందులకు గురవుతున్నారు. నక్సలైట్ల ఎన్‌కౌంటర్ల పేర అమాయకులు, యువకులు బలి అవుతున్నారు. వారికి రక్షణ లేదు. రాత్రిళ్లు పని చేసే వారు ఇండ్లకు రాలేకపోతున్నారు. పని లేదు. రాత్రి భయపడుతున్నారు. ఐడెంటిటీ కార్డు చూపినా కూడా వాళ్లను పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్లి దెబ్బలు కొడుతున్నారు. వారి నాయకుడు వచ్చి గుర్తు పడితేతప్ప, పోలీసులు వదలడం లేదు. ఎన్‌కౌంటర్ పేర పోలీసు ఆఫీసర్లు కూడా బలి అవడం జరిగింది. ఎవరు వీరిని చంపినా ఎవరు వీని సమర్థించరు. ముఖ్యమంత్రి గారు నక్సలైట్ల దోపిడీలను అరికట్టాలని అన్నారు.

ఈ అరికట్టే విషయంలో దాని ఆచరణలో గ్రామీణులు పోలీసుల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎక్స్‌ట్రీమిస్టు పరిస్థితికి ఎందుకు పోయారో అర్థము కావడం లేదు. ఎక్కడయితే గ్రామాలలో పెట్టుబడిదారీ వ్యవస్థ జరుగుచున్నదో దాని రూపు మాపాలి. అపుడే ఇట్టడుగునవున్న గ్రామీణుల పరిస్థితి పరిష్కారము అవుతుంది. కరీంనగర్ జిల్లాలో ఇండ్లు నేలమట్టం చేశారు. బుచ్చిరెడ్డి, డి.ఎస్.పి ని హత్య చేసిన తరువాత పోలీసులు ఇండ్లలోకి వచ్చి అమాయకులను చితుకబాదుతున్నారు. హోం మినిస్టరు గారు ఈ విషయంలో మా మొరను ఆలకించి, సామాన్య అమాయక ప్రజలను రక్షించాలని కోరుతున్నాను.

లాకప్ మరణాలు చాలా జరుగుచున్నాయి. పోలీసు స్టేషన్‌కు తీసుకొని
·00 p m. పోయి, మర్యాద లేకుండా అమాయకులను కొడుతున్నారు. బూతులు తిడుతున్నారు. రక్షించే వారే భక్షిస్తున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవలెను. పోలీసు అధికారులకు తాకీదులు యివ్వాలి.

ఇర్రిగేషన్‌కు వస్తే రాయల సీమ, తెలంగాణాలలో ప్రతి సంవత్సరము కరువు వస్తున్నది. తెలుగు గంగ డీప్‌ఫ్రీజ్‌లో పడిపోయింది. అది ఎప్పుడు పూర్తి అవుతుందో? జూరాల, ఇచ్చంపల్లి ప్రాజెక్టులకు అధిక కేటాయింపులు చేశామని అన్నారు. అవి ఎప్పుడు పూర్తి అవుతాయో ఇందులో చెప్పలేదు. అవి పూర్తి కాకపోతే, అక్కడ జూరాల ప్రాజెక్టు, తెలుగు గంగ ప్రాజెక్టు, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులు క్రింద భూములు ఎడారులుగా మారి, కరువు ప్రాంతాలుగా తయారవుతాయి. టైము ప్రకారంగా కార్యక్రమాలు చేపట్టి చేస్తే పరిస్థితులు చక్కబడుతాయి. రైతులను ఆదుకోగలరు.

శ్రీశైలం నుండి నీరు టనల్ ద్వారా నీరు యివ్వాలని అందరూ ఒప్పుకున్నారు. లిఫ్ట్ ద్వారా అయితే మెట్ట ప్రాంతాల వారికి న్యాయం జరుగదు. టన్నెల్ ద్వారా అయితే తెలోదేవర్‌పల్లి వద్ద రిజర్వాయర్ కట్టి గండి ద్వారా దేవరకొండ తాలూకా, నల్గొండలోని మెట్ట ప్రాంతాలను ఆదుకోడానికి వీలు ఏర్పడుతుంది.

పరిశ్రమలు చాలా మూతపడి పోయాయి. సర్ సిల్కు, కానిల్లీల్ గంగప్ప కెబుల్స్ ఫ్యాక్టరీ మూతపడి చాలా కాలమైంది. చాలా వరకు ఆకలితో కార్మికులు చనిపోయారు. చాలా మంది ఇపుడు అనేక యిబ్బందులకు గురయ్యారు. ప్రభుత్వము ఉదాసీన వైఖరి అవలంభిస్తే కార్మికులందరు నిరుద్యోగులై చనిపోయే పరిస్థితి వస్తుంది. కంపెనీని వెంటనే పై కంపెనీలు వెంటనే తెరిపించి పని కల్పించే కార్యక్రమం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

బీడి కార్మికులు 86 రోజులుగా సమ్మె చేస్తున్నారు. వారికి న్యాయం జరుగలేదు. ఎన్.జి.ఓస్. సమ్మె విషయంలో ముఖ్య మంత్రి గారు ఏ అస్త్రిముపయోగించారో అదే అస్త్రిము వీరి విషయంలో కూడా ప్రవేట్ యజమానులు ఉపయోగిస్తున్నారు. వారిని స్ట్రయిక్ మాని డ్యూటీలో చేరమనండి, తరువాత సమస్యను పరిశీలిస్తామని అంటువున్నారు. ఇక్కడ కూడా 'నో వర్కు నో పే'

అని అంటున్నారు. ఈ విధంగా ప్రభుత్వము వ్యవహరిస్తే, ప్రయివేటు యాజమాన్యాలు అడెమెంట్‌గా వ్యవహరించి, సామాన్య జనానికి కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. మూతబడిన కంపెనీలన్నింటిని ప్రభుత్వము వెంటనే ఆదుకొని ఆ పని చేయుటకు వెంటనే చర్యలు గైకొనాలని మనవి చేస్తున్నాను. ఇక మంచి నీళ్ల సమస్య. హైదరాబాదుకి దాదాపు రెండు సంవత్సరాల నుంచి 1-05 p. m. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటినుంచి కూడా ఈ సమస్య ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏవో పొరబాట్లు చేశారు. కాబట్టి వారు ఇంటికి పోయారు. కాని ఇప్పుడు మీరు కూడా అదే పొరబాట్లు చేస్తున్నారు. మీరు అధికారంలోనికి వచ్చాక ఇప్పటికి కూడా హైదరాబాదు నగరానికి మంచి నీళ్ల విషయంలో పర్మనెంటు పరిష్కారం చేయకపోవడం చాల విచారకరమైన విషయం. హైదరాబాదు సిటీ రోజు రోజుకి ఎక్స్‌పాన్షన్ అవుతూ ఉంది. మంచి నీళ్ల సమస్య చాల తీవ్రమైన సమస్యగా తయారయింది. హైదరాబాదుకి శ్రీశైలం నుంచి మంచి నీళ్ళ తీసుకువస్తే తక్కువ డబ్బుతో తక్కువ వ్యవధిలో అయ్యే అవకాశం ఉంది. మహారాష్ట్ర వారు ఒప్పుకోరు. సింగూరు ప్రాజెక్టు ఈనాడు మనకు వచ్చే అవకాశం లేదు. ఆ ప్రాజెక్టు మనకు ఏమీ ఉపయోగ పడదు. కాబట్టి వెంటనే శ్రీశైలం నుంచి తక్కువ ఖర్చుతో తక్కువ కాలంలో అంటే రెండు సంవత్సరాలలో నీరు సప్లయి చేయవచ్చు. అటువంటి కార్యక్రమం ఈ సమావేశంలోనే ఎనౌన్సు చేస్తే బాగుంటుంది. గ్రామాలలో మైళ్ళకొద్ది దూరము పోయి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి వచ్చింది. కరువులు, వరదలు ఇబ్బందులు అన్నీ మనకే వస్తున్నాయి. ఎక్కడ ఎవరు ఏమి తప్పుడు పనులు చేశారో పాపం చేశారో అర్థం కావడంలేదు. కరువు వచ్చింది. కాబట్టి మంచినీటి సమస్యను యుద్ధ ప్రాతిపదిక పైన తీసుకుని కనీసం త్రాగడానికి మంచి నీళ్ళు ఏర్పాటు చేసే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టాలి.

కోపరేటివ్ అప్పులు గురించి వడ్డీ మాఫీ గురించి చెప్పారు. చాల సంతోషం. ఇది ప్రభుత్వం చేసిన చాల మంచి నిర్ణయం. కాని దీనిని వరదలకు గురి అయినవారికి పూర్తిగా మాఫీ చేయాలి. వారు చాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. వాళ్లకు పూర్తిగా వడ్డీ మాఫీ చేయాలి. రైతే రాజు అని చెప్పుకుంటున్నాము. అన్న దాత సుఖీభవ అని అంటూ ఉంటాము. కాని ఈనాడు రైతులు ఎక్కువగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇక్కడ అందరూ రైతులే. ముఖ్యమంత్రిగారు రైతే. మంత్రిగారు రైతే కాని రైతులను ఆదుకునే పరిస్థితి లేదు. అన్నగారి ప్రభుత్వం రైతులకు అంకితం అయిందని అంటున్నారు. కాబట్టి వారు రైతులను ఆదుకునే కార్యక్రమం తీసుకుని వారికి న్యాయం చేయాలి.

ఇకపోతే ఎన్.జి.ఓ.ల సమ్మె గురించి. ౫౨ రోజులు సమ్మె జరిగింది. ఈ సమ్మెలో ప్రభుత్వము ప్రభుత్వ యంత్రాంగంతో తగాదాపడి అనేక కష్ట నష్టాలకు గురి చేయడం జరిగింది. అందులో ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం లైను ఏ విధంగా తీసుకున్నారోగాని ఎన్.జి.ఓ.లు ఈనాడు చాల ఆందోళన చెందుతూ ఉన్నారు నో వర్కు నో పే అన్నారు. ఈ ౫౨ రోజుల పని ఎవరు చేయాలి? ఆ పెండింగు

లో ఉన్న ఫైల్సు ఎవరు వ్రాయాలి? ఇన్ని రోజుల పని అంతా ఎవరు చేయాలి? ఇండస్ట్రీస్‌లా కాదు. అక్కడ ప్రొడక్షన్ ఉండదు అప్పుడు. ఏమీ ప్రొడక్షన్ రాదు. కాని ఆఫీసులలో అట్లా కాదు. ఆ ఫైల్సు అన్ని పెండింగు ఉంటాయి. అవి ఎవరు చేయాలి? ఎంప్లాయీస్ మీద కక్ష కట్టే పద్ధతి మంచిది కాదు. వారి ద్వారానే మీ ప్రభుత్వ పాలసీలు ఇంప్లిమెంటు కావాలి. కాబట్టి వారికి న్యాయం చేయవలసిన బాధ్యత అందరిపైన ఉన్నది. తెలుగుదేశం ప్రభుత్వం నాన్ కాంగ్రెస్ ప్రభుత్వం నాసా, యస్మాలను ఉద్యోగుల మీద ఉపయోగించడం సమ్మె చేయించిన నాయకులను డిస్మిస్ చేయడం బాగాలేదు. సమ్మెచేయించిన నాయకులను డిస్మిస్ చేయడంవల్ల తెలుగుదేశం ప్రభుత్వం అన్‌పాపులర్ అయింది. రామారావుగారికి దేశంలో ఒక మంచి పేరు ఉండేది. కాని ఈ ఎన్.జి.ఓ.ల సమ్మెవిషయంలో వారు చూపిన వైఖరి వల్ల దేశంలో ఇంటలెక్చువల్సులో వారి పేరు చాల దెబ్బ తిన్నది. ఆర్టికల్ 311 పార్లమెంటులో బాయ్‌కాట్ చేసి వ్యతిరేకించిన వారు ఇక్కడ దానిని అమలు చేశారు. యస్మా నాసాలతో ప్రభుత్వాన్ని నడపలేరు. ఉద్యోగులతో సఖ్యత ఉంటేనే పరిపాలన సామర్థ్యతతో చేస్తేనే ప్రభుత్వం సక్రమంగా నడుస్తుంది. లేకుంటే సమస్యలు పరిష్కారం కావు.

ఇక కొత్త రేషన్ కార్డుల విషయం. కొత్త రేషన్ కార్డులు ఇచ్చేది లేనిది గవర్నర్ ప్రసంగంలో లేదు. గ్రామాలనుంచి వచ్చి ఇక్కడ గుడిసెలలో ఉంటున్న వారికి ఇక్కడ కార్డులులేని వారికి న్యాయంగా కార్డులు రావలసిన వారికి కార్డులు ఇచ్చే ప్రయత్నం చేయాలి. చాల పెద్ద ఎత్తున బ్రతుకు తెరువు కొరకు గ్రామాలనుంచి వచ్చి ఇక్కడ ఉన్నవారు కార్డులు లేని వారు ఉన్నారు. అటువంటి వారిని ఏ గ్రామంనుంచి వచ్చారో ఆ సర్పంచినుంచి వ్రాయించుకు రండి అది తెండి ఇది తెండి అని ఆఫీసుల చుట్టు తిప్పుతున్నారు. అటువంటి వారికి రేషను కార్డులు దొరకడం లేదు. కొత్త వారికి రేషను కార్డు ఇచ్చే పద్ధతిని అవలంబించి గ్రామాల నుంచి వచ్చిన అటువంటి వారికి కూడా రేషను కార్డులు ఇప్పించాలి.

ఇక విద్యారంగం చూస్తే మన ముద్దు కృష్ణమ నాయుడుగారు తెచ్చిన కమిషనరేట్ విషయం కోర్టుకు పోయింది. మన ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకున్న ప్రతి నిర్ణయం కోర్టులో ఛాలెంజి చేయబడుతున్నది. ప్రతిసారి మనం ఓడిపోతున్నాము. మరి మిస్టేక్ ఎక్కడ ఉన్నదో అర్థం కావడంలేదు. మన నిర్ణయాలు అన్ని కోర్టులలో కొట్టివేయబడడం చాల అవమానకరంగా ఉంది. కోర్టులలో నిలబడి వాటి పరిశీలనకు అనుగుణంగా ఉండే చట్టాలు తీసుకు వచ్చే దానికి ప్రయత్నం చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెల్పుకుంటూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట్) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం అనేక ముఖ్యమైన విషయాలను చూడకుండా వదిలిపెట్టడం జరిగింది. కొన్ని విషయాలను కావాలని దాటవేయడం కూడా జరిగింది. అందులో మొదట

సమస్యగా వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషనుల కోటా గురించి. వారి రిజర్వేషనులను వారి జనాభా నిష్పత్తి ప్రకారం పెంచే దాని మీద ఒక్క మాట కూడా మాట్లాడలేదు, మురళీధరరావు రిపోర్టును ఆమోదిస్తూ ముఖ్యమంత్రి గారు చాల ఉద్రేకపూరితమైన ఉపన్యాసం యిచ్చారు. పాలకపక్షం సభ్యులు కూడా అనేకమంది సమర్థిస్తూ ఉపన్యాసాలు చేశారు. ప్రతిపక్షంలో ఉన్న మేము కూడా వారిని బలపరిచాము. కాని అగ్రవర్ణాలు దానికి వ్యతిరేకంగా లేవదీసి సాగించిన ఆందోళనతో ఈ ప్రభుత్వం కింద మీద అయింది. ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న అగ్రవర్ణాల వారు అందరు ఆందోళన చేయడం చివరకు వారు హైకోర్టులో విజయం పొందడం జరిగింది. హైకోర్టు తీర్పు రావడం ముఖ్యమంత్రిగారికి కాగల కార్యం గంధర్వులే తీర్చారు అన్నట్లు అయింది. వారు సుప్రీముకోర్టుకి అప్పీలుచేసి ఉండవలసింది. ఆ అప్పీలులో ఏదో తేలేదాకా హైకోర్టు ఆదేశం ప్రకారం 37 శాతానికే వారు చెప్పిన లెక్కల ఆధారంగానే తాత్కాలికంగా రిజర్వేషన్ కోటాను పెంచి ఉండవలసింది. హైకోర్టు తీర్పును ముఖ్యమంత్రిగారు సుప్రీముకోర్టులో చాలంజిచేసి ఉండవలసింది. 50 శాతానికి మించి రిజర్వేషనులు ఉండకూడదు అంటే ఇక రేపు ఎన్నికలలో వారు రిజర్వేషనులు యిచ్చినా ఉపయోగం వుండదు. ఇప్పటికే 24 శాతానికి పైగా రిజర్వేషను ఉంది. ఇపుడు యీ బి.సి.ల రిజర్వేషన్స్ మహా అయితే 2, 3 శాతం ఎక్కువ 1-15 p.m. పెంచడానికి గాను ముఖ్యమంత్రిగారు అంత తంటాలు పడవలసిన అవసరం లేదు. ఆయన దీనిమీద మరొక కమీషన్ వేస్తామన్నారు. ఆ కమీషను ఎందుకు? మరల కాలయాపన జరపడానికా? ఆ విధంగా మరల ఒక సంవత్సరమో 6 నెలలో కాలయాపన జరగడం తప్పితే యీ బి.సి.లకు ఏమి న్యాయం జరగదని మనవిచేస్తున్నాను. ఇపుడు మురళీధరరావు కమీషన్‌లో సూచించినదానికంటే యీ బి.సి లకు ఉన్న జనాభా నిష్పత్తికంటే కూడా పరిమితి మించిపోయిందని హైకోర్టువారు అన్నారు. నేను జుడీషియరీ కూడా స్వాతంత్రంతో పనిచేయాలనే భావంతో ఉన్నవాడినే. కాని యీ బి.సి.ల విషయంలో మాత్రం హైకోర్టు వారు కూడా తమ పరిమితిని మించి ద్రోహం చేసారని చెప్పక తప్పదు. ఇపుడు హైకోర్టు యిచ్చిన తీర్పుమీద ప్రయివేటు పార్టీవారు సుప్రీమ్ కోర్టుకు వెళ్ళారు. కాబట్టి గవర్నమెంటు వారు కూడా అదే కేసులో పార్టీగా కలిసి యీ బి.సి.లకు న్యాయం చేయడానికి వాదించాలి. 50 శాతంకన్నా ఎక్కువ రిజర్వేషన్స్ ఉండకూడదని హైకోర్టు వారు చేసిన వ్యాఖ్యానం మీద న్యాయమూర్తులు ఫతూలాఖాన్, చిన్నపరెడ్డి గారలు కూడా జనాభా ప్రకారం నిష్పత్తులు తీసుకోవాలనడం ఆర్బిట్రరీగా ఉందని అన్నారు. కాబట్టి యిపుడు బి.సి.లకు హైకోర్టు కాలదన్నిన దానిని కూడా చాలంజీ చేసి వారికి 35, లేదా 37 శాతం వరకూ రిజర్వేషన్స్ పెంచండి. తరువాత బి.సి.లకు మురళీధరరావు కమీషన్ వారు చెప్పిన ఆర్థిక స్కీములు, గృహవసతి మొదలైనవి అమలు జరపండి. అవి చేయకుండా బి.సి.ల యొక్క సర్వతోముఖాభివృద్ధి జరగదు. అంతేకాకుండా సంవత్సరంలోగా యీ వెనకబడిన తరగతులవారి జనాభా లెక్కలు తీయించండి.

ఇపుడు ఎట్లాగూ మండల పరిషత్ ఎన్నికలకొరకు జనాభా లెక్కలు సేకరిస్తున్నారు. కాబట్టి వాటితోపాటు యీ బి.సి. జనాభా లెక్కలు కూడా సేకరించాలనుకుంటే ప్రభుత్వం సేకరించగలరు. కాబట్టి బి. సి. జనాభా లెక్కల విషయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి బి సి. లకు న్యాయం చేయాలని కోరుతున్నాను. రెండవది ట్రయిబల్స్ వెల్ ఫేర్ విషయంలో మన రాష్ట్రంలో ట్రయిబల్ ఏరియాస్ లో ఉండే ట్రయిబల్స్ 35 లక్షల మంది వరకూ ఉన్నారని గవర్నర్ గారి ప్రసంగంలో కూడా చెప్పారు. వారికొరకు అనేక స్కీములు కూడా చెప్పారు. కాని యీ ట్రయిబల్స్ యిప్పటికే భద్రాచలంను రాజధానిగా చేసి మాకు ప్రాంతీయ స్వయం పరిపాలన కావాలని అంటున్నారు. అది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలోనే ఉంటుందని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ కు లోబడే ఆ స్వయం పరిపాలనా అధికారం వారికి కావాలని అంటున్నారు. వారు కొన్ని ప్రత్యేకమైన అధికారాలు సాధించుకోవడానికిగాను యీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వముల సహాయ సహకారాలు కావాలని అడుగుతున్నారు. కాని యీ ప్రభుత్వం యీ సమస్య మీద దాటవేయవచ్చును. కాని కొంతకాలానికయినా యీ ట్రయిబల్స్ ఎదురు తిరుగుతారు. వారిని యీ ప్రభుత్వం అణచి వేయాలనుకుంటే ఆ తరువాత యీ ప్రభుత్వం పశ్చాత్తాపపడవలసిన అవసరం వస్తుంది. కాబట్టి ఆ ట్రయిబల్స్ కోరికను మన్నించి వారికి ప్రాంతీయ స్వయం పరిపాలనా అధికారం యివ్వాలని కోరుతున్నాను. కరువు, వరదలు విషయంలో మన రాష్ట్రములో ప్రాంతాలను కరువు, వరద పీడిత ప్రాంతాలుగా ప్రకటించారు. ఈ విషయంలో నా నియోజక వర్గంలో ఉన్న కరువు, వరద ప్రాంతాలుగా ప్రకటించడానికి రాజకీయాలు అడ్డం వచ్చాయి. ఇపుడు యీ కరువు వరదల విషయంలో మన రాష్ట్రంలో 1500 కోట్లు నుంచి మూడు వేల కోట్ల వరకూ జాతిసంపద నాశనం అవుతోంది. అంతా జరిగిన తరువాత ఏదో 50, 40 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం వారు సహాయము చేస్తున్నారు. వాటిని యీ ప్రభుత్వంవారు పుట్నాలు, బెల్లం పంచినట్లు ఏవో నాలుగు తట్టలు, విత్తనాలు సబ్సిడీలు అంటూ చిల్లరగా పనులు చేస్తున్నారు. కాని యీ వరదలు కరువు విషయంలో శాశ్వత పరిష్కారానికి మా పార్టీవారు ఇదివరకే కొన్ని సూచనలు చేయడము జరిగింది. అదేమంటే 5 లక్షలు రూపాయలు ఆదాయము పైబడినవారి వద్దనుంచి ప్రకృతి వైపరీత్యాల పన్నులు వేయవలసిందిగా సూచించాము. లేకపోతే జనరల్ బడ్జెటులో ఈ వైపరీత్యాలకు డబ్బు కేటాయించలేము. ఇపుడు మేజర్, మైనర్ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి యీ పనులకుగాను ఒక ఫండ్ ను క్రియేట్ చేయాలని. భారీ, మధ్యతరహా మరియు జాతీయ ప్రాజెక్టుకు, ఇతర స్కీములకుగాను యిప్పుడు పెరిగిన ధరల ప్రకారం చూస్తే యీ ప్రభుత్వానికి 20 వేల కోట్ల రూపాయలు కావాలి. ఆ డబ్బును కేంద్రప్రభుత్వంకాని, ప్రపంచబ్యాంకువారుగాని, లేక ఏ సౌదీ అరేబియానుంచిగాని రాదు. మన సెంట్రలు గవర్నమెంటువారు చేసే ప్లాన్ ఎలోకేషన్ లో కూడా ఆ డబ్బు రాదు. అయినా యిది ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలలో అయ్యేపని కాదు. కాబట్టి యీ వరద, కరువు భీభత్సం

వచ్చినపుడు ఆ పనుల కొరకు ఫండ్‌ను ఏర్పాటు చేయడానికిగాను 5 లక్షల ఆదాయము, ఆస్తులు పైబడినవారిమీద పన్నులు వసూలుచేసి దీనికి ఒక శాశ్వత పరిష్కారం చేయాలని కోరుతున్నాను. ఇంకొక బాధకరమైన విషయం ఏమిటంటే వరదల భీభత్సం వచ్చినపుడు నా నియోజకవర్గంలో ఏ రాజకీయాలు అడ్డుపడినాయో తెలియదు కాని కొత్తగూడెం మండలం విషయములో అది కరువు ప్రాంతంగా ప్రకటించబడలేదు. దానిమీద చాలా గొడవ జరిగిన తరువాత మంత్రిగారితో చెప్పిన తరువాత కొత్తగూడెం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించారు. అట్లాగే కానాపురం మండలం విషయంలో కూడా పాకాల చెరువు క్రింద అది ఉంది. కాబట్టి దానిని కరువు ప్రాంతంగా ప్రకటించారు. కాని నర్సంపేట్, చెన్నారావుపేట, నరసంపేట మొదలయిన మండలాలు అదే విధమైన కరువు పరిస్థితిలో ఉన్నాయి కాబట్టి వాటినికూడా కరువుప్రాంతాలుగా ప్రకటించమని అధికారులకు చెప్పాను. ప్లానింగ్ బోర్డు మీటింగు నుంచి మా జిల్లాలో నేను వాకౌట్ కూడా చేశాను. అయినా అధికారులు ఏమీ పట్టించుకోలేదు. నా నియోజకవర్గంలో కానాపురం మండలం తప్పితే మిగతా మండలాల ప్రకటనల విషయంలో చాలా అన్యాయం జరిగింది మిగిలిన 6 మండలాలను కూడా కరువు, వరద పీడిత ప్రాంతాలుగా ప్రకటించాలని కోరుతున్నాను. ఇక శాంతిభద్రతల విషయంలో మన రాష్ట్రంలో యీ శాంతిభద్రతల పరిస్థితులు దినదినం క్షీణించి పోతున్నాయి. దీని అనేక కారణాలు ఉన్నాయి. మా జిల్లాలో ఎపుడు ఎవరు చచ్చిపోతారో తెలియడంలేదు, నక్సలైట్లు మా పార్టీ కార్యకర్తలను చంపడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మూడు రోజుల క్రితము మా కార్యకర్తలు యీ నక్సలైట్ల దాడిలో 7 గురు చనిపోయి ఉండేవారు. ఈ నక్సలైట్లు హైదరాబాదు విజయవాడవంటి రైల్వేస్టేషన్స్‌లో ఉంటూ వారి కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇదివరకు అయితే ఈ నక్సలైటతో కొన్ని కాంగ్రెలు వారితో కలిపి పనిచేసేవి. కాని యిపుడు తెలుగు దేశం, కాంగ్రెసు వారికి సంబంధించినవారు కూడా యీ నక్సలైట్లతో కలిసి మామీద దాడిచేస్తున్నారు. కాని క్రిందికి వచ్చేసరికి రెండురకాలుగా ఉన్నాయి క్రింది స్థాయిలో నక్సలైట్లతో లింక్సు పెట్టుకొని వారివద్ద కమీషన్లు తీసుకొని హాయిగా 1-25 p. m
ఉన్నారు. ఆ రకంగా డబ్బులు తీసుకొని లాలూచీ పడడంవల్లనే నా నియోజకవర్గంలో అశోక్ కుమార్ అనే సి.ఐ. వెంకటరెడ్డి అనే కానిస్టేబుల్ నక్సలైట్లకు బలైపోయారు. లేకపోతే అది జరిగేదే కాదు, పోలీసు అధికారులు డబ్బులు తీసుకొని ఇచ్చిన తప్పుడు రిపోర్టువల్ల, తప్పుడు సమాచారంవల్ల ఇది జరిగింది. ఇది కాంగ్రెస్ వారి కుటుంబం, ఆ కుటుంబమే తెలుగుదేశం వారు సెతిన పెట్టుకొన్న కుటుంబంకూడా. ఈ రోజుకైనా కనువిప్పు కలుగలేదు. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే నక్సలైట్లను అణచివేస్తున్నామనే పేరుతో అసలైనవారిని వదలిపెట్టి సామాన్య ప్రజలపై డబ్బుకోసం దౌర్జన్యం చేయడం మొదలుపెడుతున్నారు. ఇది చాలా ప్రమాదకరమైన ఫలితాలకు దారితీస్తుంది. రాజకీయ మనుగడకే ముప్పు తెస్తుంది. అంతే కాకుండా సాధారణంగా పోలీసు స్టేషనుకు వరకు వెళ్ళినా గౌరవంగా బయటకు వస్తారనే నమ్మకంలేదు. ఏ రాజకీయ పార్టీ

కార్యకర్త కూడా పోలీసుస్టేషనులోకి పోలేదు. డబ్బులు తీసుకోవడం, తన్నడం, విపరీతమైన బూతులు మాట్లాడడం తప్ప మరొకటిలేదు. సర్వాధికారాలు కలిగిన వారిలా పోలీసులు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారికి కూడా అలాంటి అధికారాలు లేవు, పోలీసులు అరకంగా వ్యవహరిస్తున్నారు. ఈ దుర్మార్గమైన పరిస్థితిని అరికట్టవలసిన అవసరం ఉంది.

